ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
11-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 193 పేజీలు: 12 వెల: 8.00

కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తాం: సిఇసి

హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు

5లో


# తెలంగాణలోను అధికారంలోకి

## హైదరాబాద్ సమావేశంలో సిఎం చంద్రబాబు ధీమా

## 15 రోజుల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియ ఆరంభం

## ప్రతి రెండో శనివారం, ఆదివారం తెలంగాణలో ఉంటా..


## టిడిపి నేతల సమావేశంలో సిఎం చంద్రబాబు



శనివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు10:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆయన టిడిపి ముఖ్యనాయకులతో సమావేశం అయ్యారు. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తు తెలంగాణలో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే,తెలంగాణలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తుందని అన్నారు. ఇక నుంచి ప్రతి నెల రెండో శనివారం, ఆదివారం తెలంగాణ రానున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. అలాగే పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి పెట్టామని... త్వరలో గ్రామస్థాయి నుంచి పార్టీని నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. దీంతో పాటుగా 15 రోజుల్లో తెలంగాణలో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు.

తెలంగాణలో టిడిపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా చేసుకుని పార్టీలో యువకులకు,బిసిలకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాద్‌లో పుట్టిందన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు జాతీ కోసమే ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాన్ని చాలా అభివృద్ధి చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక పరిస్థితుల్లో తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని నియమించలేదన్నారు. అలాగే తెలంగాణలో జరిగిన అసెంబ్లీ,ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయలేదని చెప్పారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ తర్వాత >>2





## వినేశ్ ఫొగట్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

### ముగింపురోజు వెల్లడిస్తామని క్రీడాకోర్టు వెల్లడి

**పారిస్, ఆగస్టు 10:** విశ్వక్రీడల్లో భారత రెజ్లర్ వినేశ్‌ఫొగట్‌కు వెండిపతకంపై నెలకొన్న ఉత్కంఠకు ముగింపురాలేదు. శనివారం వినేశ్ అనర్హతపై విచారణ చేపట్టిన స్పోర్ట్స్ ఆర్బిట్రేషన్ కోర్టు (సిఎఎస్) తీర్పును తొలుత 13కు వాయిదా వేసింది. తర్వాత ఒక ప్రకటనలో ఒలింపిక్స్ ముగింపు వేడుకలరోజుసాయంత్రం ఏదో ఒకటి తేల్చేస్తామని చెప్పింది. సిఎఎస్ ఆడ్‌హాక్ కమిటీ ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు తీర్పు వెలువరిస్తుంది. వినేశ్ ఫొగట్ వర్సెస్ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కేసులో ఆర్బిట్రేటర్ డాక్టర్ అన్నబెల్లే బెన్నెట్ నిర్ణయం తీసుకోనున్నారని కాస్‌వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌ముందు తనను అనర్హురాలిగాప్రకటించడాన్ని సవాల్‌చేస్తూ వినేశ్‌ఫొగట్ ఈనెల 7 బుధవారం ఆర్బిట్రేషన్ కోర్టుకు అప్పీలుచేసింది. గురువారం ఆ కోర్టు భారత రెజ్లర్ వినతిని స్వీకరించింది. వినేశ్ తరపున వాదనలు వినిపించేందుకు భారత మాజీ సొలిసిటర్ జనరల్ హరీష్ సాల్వే సైతం సిద్ధం అయ్యారు. కానీ ఆర్బిట్రేషన్ కోర్టు తీర్పును మంగళవారానికి >>2

## ఎంబిబిఎస్ సీట్ల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి వెల్లడించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఎంబిబిఎస్, బిడిఎస్ సీట్ల భర్తీ చేస్తామని తెలిపారు. ఈ నెల 16 లోగా ఆన్ లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబరు 1 నాటికి వైద్య కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామని రాధికా రెడ్డి తెలిపారు.

అన్ని వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రం మొత్తమ్మీద 35 మెడికల్ కాలేజీల్లో 6,210 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అందులో ఎంబిబిఎస్ ఏ కేటగిరీ కింద 2,856 సీట్లు కేటాయించామని వివరించారు. సీట్ల భర్తీ కోసం మూడు విడత్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు. అటు, రాష్ట్రవ్యాప్తంగా 1540 బిడిఎస్ సీట్లు భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. వైద్య విద్యా కోర్సుల్లో సీట్ల కోసం ఎవరూ దళారులను ఆశ్రయించవద్దని స్పష్టం చేశారు. ఎవ్వరైనా నీట్‌కు అర్హత సాధించితేనే నిర్దిష్ట నిబంధనలు,ర్యాంకులు ఆధారంగా కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తామన్నారు.





వయనాడ్‌లో వరదల ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాలను శనివారం పరిశీలించిన ప్రధాని మోడీ

## నివేదిక అందగానే పూర్తి సాయం

### వయనాడు దుస్థితి పరిశీలన అనంతరం ప్రధాని మోడీ హామీ

### ఇది అంతులేని ప్రకృతి బీభత్సం

### బాధితులకు అండగా ఉంటాం: పిఎం

**వయనాడ్, ఆగస్టు 10:** కేరళలో ప్రకృతి ఆగ్రహానికి బలైన వయనాడ్ విలయప్రాంతంలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారందరినీ ప్రధానిమోడీ పరామర్శించారు. కేరళ సీఎం పినరై విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్, కేంద్ర మంత్రి సురేష్‌గోపి ఇతర వయనాడ్ ఉన్నతాధికారులతో ప్రధాని సమీక్ష నిర్వహించారు. అనంతరం మోడీ మాట్లాడుతూ వయనాడ్‌లో కొండచరియలు విరిగి పడినప్పటినుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈదుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు >>2



## బంగ్లా సుప్రీంకోర్టు సిజె రాజీనామా

### బ్యాంక్ గవర్నర్ రాజీనామా పెండింగ్

### ఇంకా చల్లారని ఆందోళనలు

**ఢాకా, ఆగస్టు 10:** దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధానన్యాయమూర్తి ఒబైదుల్ హసన్ తాను రాజీనామాచేసి దిగిపోయేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. బంగ్లాదేశ్ నిరసనకారులు శనివారం సుప్రీంకోర్టు ఆవరణను చుట్టుముట్టి చీఫ్‌జస్టిస్, ఇతర న్యాయమూర్తులు మొత్తం రాజీనామాచేసి దిగిపోవాలని పట్టుబట్టడంతో సుప్రీం చీఫ్‌జస్టిస్ రాజీనామాకు అంగీకరించారు. 65 ఏళ్ల న్యాయమూర్తి తన రాజీనామాను ప్రస్తుత అద్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌కు సాయంత్రం అందచేసారు. సుప్రీంకోర్టులోని రెండు డివిజన్లకు చెందిన మొత్తం న్యాయమూర్తులందరితోనూ సమావేశాన్ని ఏర్పాటుచేయడంతో నిరసనకారులు ఇదే తరుణంగా భావించి ఆందోళనకు దిగారు. ఇదిన్యాయపరమైన తిరుగుబాటు అని భావించిన విద్యార్థులు హైకోర్టు ఆవరణను మొత్తం తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. విద్యార్థుల నిరసన తీవ్రతరం కావడంతో చీఫ్‌జస్టిస్ హసన్ తనసమావేశాన్ని వాయిదా వేసారు. ఆతర్వాత తాను వైదొలుగుతున్నటు ప్రకటించారు. గత ఏడాదే చీఫ్‌జస్టిస్‌గా నియమితులయిన హసన్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అత్యంత విధేయుడిగా పేరుపొందారు.

అలాగే బంగ్లాదేశ్ బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రవూఫ్ తాలూక్‌దర్‌కూడా రాజీనామా చేసారు. ఆయన ఉన్న హోదా దృష్ట్యా ఆయన రాజీనామానూమోదించలేదని ఆర్థికశాఖ సలహాదారు సలేహుద్దీన్ అహ్మద్ తెలిపారు. కొన్నిరోజులముందే నలుగురు డిప్యూటి గవర్నర్లు రాజీనామాలుచేసారు. వీరిని రాజీనామాచేయాలని కోరుతూ 300 నుంచి 400మంది బ్యాంకు అధికారులు ఒత్తిడి తెచ్చారు. వీరివల్ల అవినీతి పెరిగిపోయిందని సిబ్బంది ఆరోపించారు. >>2



## కపిలతీర్థం జలసోయగం

తిరుపతి జిల్లాలోవరుసగా రెండురోజులు కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతిలోని కపిలతీర్థం జలాశయానికి సోయగం సంతరించుకుంది. తిరుమలకొండల్లోంచి ప్రవహిస్తున్న ఔషధగుణాలతో కలసిన పవిత్రమైన నీటిలో స్నానమాచరించేందుకు భక్తులు ఆసక్తిచూపుతున్నారు. కొండల్లోంచి దుముకుతున్న జలప్రవాహం యాత్రికులను ఆకట్టుకుంటోంది.

## తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని ఎయిర్‌పోర్ట్‌లు

### పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్, ఆగస్టు 10 ప్రభాతవార్త:** త్వరలోనే తెలుగు రాష్ట్రాలలో మరిన్ని విమానాశ్రయాలను ఏర్పాటు చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నదని పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం జరిగిన సెకండ్ ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ 10కే రన్‌ను ఎయిర్‌పోర్టు సిఇఒ పల్నిట్కర్ తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో పౌరవిమానయాన సంస్థ ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నప్పుడే శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విమానాశ్రయం ద్వారా వేలాదిమందికి ఉపాధి లభించడంతోపాటు ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు తల్లిపేరు మీద ఒక్క మొక్క నాటే కార్యక్రమాన్ని రూపొందించాలని త్వరలోనే 80 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.



శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మాట్లాడుతున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

## ఇక గ్రామ సంక్షేమ కార్యాలయాలు!

### మారుతున్న సచివాలయాల పేర్లు

**విజయవాడ, ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామ సచివాలయాల పేర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చనున్నది.ఆ దిశలో సిఎం చంద్రబాబు నాయుడ, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల ఆదేశాలను అనుసరిచి వాటి గ్రామ సంక్షేమ కార్యాలయాలుగా పేర్లు మార్చనున్నది. ఈ గ్రామ సంక్షేమ కార్యాలయంలో డిడిఒగా సంక్షేమ శాఖలకు చెందిన సంక్షేమసహాయకులను నియమించాలనే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ కార్యాలయాల ద్వారానే సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారుల గుర్తింపుకు జాబితాలు తయారు చేయాలని నిర్ణయించింది.ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేకుండా చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. గ్రామ పంచాయితీ కార్యాలయం. గ్రామ సంక్షేమ కార్యాలయం ప్రతి గ్రామంలో విడివిడిగా ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ఈ ప్రక్రియ మొత్తం సెప్టెంబర్30 లోపు చేసి అక్టోబర్2 నుంచి గ్రామ సంక్షేమ కార్యాలయం నుండి ఇప్పుడు చేస్తున్న ఐదు మంది ఉద్యోగులు విధులను నిర్వర్తించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఇందు సంబంధించిన విధి విధానాలు వారం నుంచి 10 రోజుల్లో వెలువడే అవకాశం ఉంది.

# లోన్ యాప్‌ల మాయలో పడొద్దు

## ప్రాణాలపైకి తెచ్చుకోవద్దు: రాష్ట్ర హోంమంత్రి అనిత



**విజయవాడ.ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** అవసరాల కోసం అనాలోచితంగా లోన్‌యాప్‌లు, హనీ ట్రాప్‌లో పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని హోం మంత్రి అనిత తెలిపారు.సైబర్ నేరగాళ్ల బారిన తెలిసో,తెలియకో పడిన సందర్భంలో ఎటువంటి భయానికి గురికాకుండా, మానసికంగా క్షోభకు గురికాకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం విజయవాడలో వాకథాన్ నిర్వహించారు. 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన ఫిర్యాదుల కోసం రూపొందించిన యాప్‌ను ప్రారంభించారు.

4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730కోట్ల విలువైన సైబర్ నేరాలు జరిగాయని ఈ సందర్భంగా హోం మంత్రి అనిత తెలిపారు. నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయన్నారు. అనేక సామాజిక మాద్యమాల, యాప్‌లకు పౌరులు అందిస్తున్న వ్యక్తిగత సమాచారమే ఈ మోసాలకు కారణమవుతోందన్నారు.ఈ నేరగాళ్ళకు సెల్ వినియోగదారుల, సామాజిక మాధ్యమాల ఖాతాదారుల సమాచారం అందించే సంస్థలపై నిఘా పెట్టామన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని పేర్కొన్నారు. లోన్ యాప్‌లు, హనీట్రాప్, ఇతర యాప్‌ల ఊబిలో పడి పలువురు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ నేరాల నియంత్రణకు రాష్ట్రస్థాయిలో సైబర్ సమన్వయబృందం ఏర్పాటు >>2

## ఇరిగేషన్ ప్రాజెక్టులకు పాత పేర్లు పునరుద్ధరణ

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అసలు పేర్లను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతతంలో జగన్ ప్రభుత్వం వైఎస్ఆర్ సహా వైఎస్సార్సీ నేతల పేర్లను సాగునీటి ప్రాజెక్టులకుపెట్టింది. ఈనేపథ్యంలో వాటి పేర్లను మారుస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ఆర్ పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టు పేరును మార్చారు.

దీన్ని గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుగా నిర్ధారిస్తూ ఉత్తర్వులిచ్చారు. వైఎస్ఆర్ వేదాద్రి ఎత్తిపోతలను మక్త్యాల రాజా ఎత్తిపోతల పథకంగా మారుస్తూ ఆదేశాలిచ్చారు. పులిచింతలతో సహా మొత్తం 12 ప్రాజెక్టులకు వాటి అసలు పేర్లు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు .గతంలో ఈ పేర్లు ఆ ప్రాజెక్టుల కోసం కృషి చేసిన వారి పేరిట ఏర్పాటు చేసారు.అయితే గత అయిదేళ్ల కాలంలో ఈ పేర్లును మార్పు చేసారు. >>2

11-8pg2exHMNWJQE.qxd:11-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1





వయనాడ్‌లోని వరద బాధిత ప్రాంతాలను కేరళ సిఎం పినరై విజయన్‌తో కలిసి ఏరియల్ సర్వే చేస్తున్న ప్రధానిమోడీ



శనివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

# దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వారం రోజులపాటు వర్షాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** దేశంలో నైరుతి రుతుపవనాలు తగ్గుముఖం పడుతున్నట్లు కనిపిస్తోంది. వచ్చే వారం రోజుల్లో ఈ ప్రభావం కేరళ తీరంపై ఎక్కువ ఉంటుందని అంచనా. ఇప్పటివరకూ జూన్ ఒకటవ తేదీనుంచి చూస్తే 24శాతం మిగులు వర్షపాతం నమోదయింది. అదేవిధంగా మధ్యభారతంలో 18శాతం సాధారణసగటుకంటే ఎక్కువ నమోదయింది. తూర్పు, ఈశాన్యం, వాయవ్య ప్రాంతాల్లో కొంత తగ్గుదల నమోదయింది. వరుసగా 11శాతం, ఐదుశాతం చొప్పున వర్షపాతం తగ్గిందని వాతావరణశాఖ వెల్లడించింది. మొత్తంగాచూస్తే దేశం ఏడుశాతం అధిక వర్షపాతం నమోదుచేసుకున్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు వెల్లడించారు. వచ్చే ఏడురోజుల్లో కొంత వర్షాలుపడే అవకాశం ఉందని వెల్లడి చేసింది. ఎక్కువగా ద్వీపకల్ప ప్రాంతంలోనే ఈ భారీ వర్షాలుంటాయి. తక్కువనుంచి ఒకమోస్తరు వర్షం తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, మాహే, లక్షద్వీప్, కర్ణాటక రాష్ట్రాల్లోని తీరప్రాంతాల్లో ఉంటుందని వెల్లడించింది. అలాగే చెదురుమదురు వర్షాలు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానామ్, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో కూడా వచ్చేవారం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఢిల్లీలో అయితే ఎప్పటికప్పుడు మార్పులు వచ్చాయి. జనవరి ఒకటవ తేదీనుంచి ఆగస్టు 8వ తేదీవరకూ స్వచ్ఛమైన వాయునాణ్యత ఉన్నట్లు వెల్లడి అయింది. కేంద్ర వాయు నాణ్యతా నిర్వహణ సంస్థ ఈమేరకు వివరాలను వెల్లడించింది. ఢిల్లీలో ఎయిర్‌క్వాలిటీ 53గా ఉంది. ఇక రుతుపవనాల ప్రభావాన్ని చూస్తే వాయవ్య భారత్‌లో ఢిల్లీతో సహా ఒకమోస్తరు వర్షం కురుస్తుందని అంచనా.

హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; తూర్పురాజస్థాన్‌లలో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలుంటాయి. ఇక జమ్ముకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీఘర్, ఢిల్లీ, పశ్చిమరాజస్థాన్‌లలో కూడా వచ్చే ఏడురోజుల్లో వర్షాలు ఒకమోస్తరు నుంచిభారీగా కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఈశాన్య రాజస్థాన్ పరిసర ప్రాంతాలు, ఆగ్నేయ ఉత్తరప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో కూడా రెండు తుపాన్లు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈనైరుతి రుతుపవనాల సమయంలోనే కేరళలోని వాయనాడుప్రాంతం తీవ్రస్థాయి ప్రకృతి వైపరీత్యాలకు లోనయిన సంగతి తెలిసిందే.

# పూర్తి సాయం

>> చెప్పినట్లు తెలిపారు. ఆదివారం తాను సహాయ శిబిరంలో బాధితులను స్వయంగా కలిసానని గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించినట్లు చెప్పారు. వారు చాలా కష్టపరిస్థితుల్లోను, దయనీయ స్థితిలోను ఉన్నారని, వయనాడ్ విలయంలో చిక్కుకున్నవారికి అండగా నిలవాలని అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు ఆ అండగా ఉండగలమని ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అన్నీ కలిసి సమిష్టిగా పనిచేయాలని, అప్తులనుకోల్పోయినవారికి అండగా నిలుద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వంప్రకృతి నష్టాలఅంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తామని మోడీచెప్పారు. సంఘటన జరిగిన రోజు ఉదయం తాను ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో మాట్లాడానన్నారు. మేం సాయం చేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికిచేరుకునేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, సైన్యం, పోలీసులు వైద్యులుప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సాయం చేయడానికి ప్రయత్నించారన్నారు. మృతులకుటుంబీకులు ఒంటరివారు కాదని వారికిమేమంతా అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్రప్రభుత్వం కూడా వారికి సాయం చేస్తోందని అన్నారు.

**బాధితులకు పరామర్శలు**

అంతకుముందు ప్రధానిమోడీ కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలు బాధితులుగురించి అధికారులను అడిగి వివరాలు ఆరాతీసారు. కన్నూరు విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న ఆయన వాయుసేన ప్రత్యేక హెలికాప్టర్‌లో వయనాడ్ వెళ్లి ఏరియల్‌సర్వేద్వారా పరిస్థితిని సమీక్షించారు. కొండచరియలు విరిగిపడి తీవ్రంగా దెబ్బతిన్న ముండక్కై, చురాల్‌మల ఇతర ప్రాంతాల్లో ప్రధాని విహంగ వీక్షణచేసారు. కేంద్రమంత్రి సురేష్‌గోపితోపాటు గవర్నర్‌ఆరిఫ్ మహ్మద్‌ఖాన్;సిఎం పినరయి విజయన్‌లు కూడా ప్రధాని వెంట ఉన్నారు. అనంతరం రోడ్డు మార్గంలో కొండచరియలు విరిగిపడినప్రాంతాలకు మోడీచేరుకుని మొత్తం ఆ ప్రాంతం కలియ తిరిగారు. సహాయ కార్యక్రమాలు, బాధితుల తరలింపు వంటివిఅధికారులు ప్రధానికి నివేదిక ఇచ్చారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలోనే సుమారు 300 మందికిపైగా చనిపోయినట్లు అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# గూగుల్ హెడ్ ఆఫీస్‌కు వెళ్లిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్, ఆగస్టు10:** అమెరికాలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సిఎం సందర్శించారు. ఈ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్ల సిఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. సిఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు,ఐటి పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

**ప్రముఖ బిజినెస్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ రాంచరణ్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ**

కాలిఫోర్నియా టూర్‌లో బిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రముఖ బిజినెస్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ రాంచరణ్‌ను కలిశారు. ప్రపంచంలోని టాప్ కంపెనీల సీఈవోలు, బోర్డులతో పనిచేసిన 40 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కలిగిన రాంచరణ్ సలహాలు,సూచనలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అవసరం అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

అమెరికాలో కీలక వ్యాపార ఇన్‌ఫ్లూయెన్సర్ అయిన రాంచరణ్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వ్యాపారం,ధోరణలు అమలు చేయడానికి అనేక ఆసక్తికరమైన ఆలోచనలు అందించారని అన్నారు. త్వరలోనే హైదరాబాద్ వచ్చి, రాష్ట్ర అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరామని, అందుకు ఆయన సుముఖత వ్యక్త చేసినట్లు సిఎం తెలిపారు.

# పునరుద్ధరణ

>> ఆయా సందర్భాల్లో స్థానికులనుంచి తీవ్ర వ్యతిరేక వ్యక్తమైంది. కొన్నింటిపై ఏపీ హైకోర్టు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇటీవల అధికారంలోకి వచ్చి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆయా సాగునీటి ప్రాజెక్టులకు పాత పేర్లను కొనసాగించాలని నిర్ణయించింది. ఈ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది.

# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

**బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం**

**ప్రభుత్వంతో భాగస్వామ్యం... శాటిలైట్ సెంటర్‌పై ఆసక్తి**

**సిఎం రేవంత్‌కు లేఖను అందించిన యూనివర్సిటీ బృందం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు10:** తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలోఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్‌ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది.

ఈ సందర్భంగా హెల్త్‌కేర్‌లో కొత్త ఆవిష్కరణలు, విద్య,నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చలు జరిగాయి. తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,న్యూలైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి.

తెలంగాణలో స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ ఆధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్,హెల్త్‌కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు.

తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని,దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య,కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.... స్టాన్‌ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుందన్నారు.

హెల్త్‌కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్‌ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు,కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవలప్‌మెంట్‌లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా... యావత్ ప్రపంచానికి హెల్త్‌కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. స్టాన్‌ఫోర్డ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ,లైఫ్ సైన్‌సెస్ యూనివర్సిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్‌సెస్,హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందన్నారు.

# మాయలో పడొద్దు

>> చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు. మద్యం.గంజాయి.మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉందన్నారు.రోజుకు 5 నుంచి 6 సైబర్ ఫిర్యాదులు అందుతున్నాయని విజయవాడ సిపి రాజశేఖర్ బాబు తెలిపారు. విద్యార్థులు, వైద్యులు ఐఎఎస్‌లు, ఇలా చాలా మంది మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు. జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్ పోర్టల్ మోసగాళ్ల ఆర్థిక లావాదేవీలను నిలిపివేస్తుందని చెప్పారు. 1930 పోర్టల్‌కు 98 బ్యాంకులతో అనుసందానం ఉందని వివరించారు. సైబర్ మోసాల అవగాహన మాహాయజ్ఞాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని సిపి కోరారు. నేరనియంత్రణ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసారు.

# తీర్పు వాయిదా

>> వాయిదావేసింది. ఒలింపిక్స్ 50 కిలోల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్‌కు బుధవారం ఊహించనిషాక్ తగిలింది. 100 గ్రాముల అదనపు బరువు కారణంగా నిర్వాహకులు ఆమెను అనర్హురాలిగాప్రకటించారు. దాంతోభారమైన హృదయంతో ఆమె రెజ్లింగ్‌కే వీడ్కోలు చెప్పింది. తర్వాత ఆడ్‌హాక్ ప్యానెల్ క్రీడాకోర్టులో తనకు న్యాయంచేయాలని గురువారం జరిగే ఫైనల్‌లో తనను అనుమతించాలని అప్పీలుచేసింది. కానీ కోర్టు ఆలస్యంగా స్పందించింది. సిఎసి అనేది ఒక అంతర్జాతీయ సంస్థ క్రీడలకు సంబంధించిన వివాదాలను మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరిస్తుంది.

THE GOVERNMENT OF BODOLAND

Results of 10/08/2024

M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 178126
2nd Prize Rs.7000/- 55583
3rd Prize Rs.3500/-
03172 12388 13355 28684 28967
32788 33136 51520 67455 85942
4th Prize Rs.200/-
0020 0301 1690 1817 3422
5953 6504 7157 9545 9890
5th Prize Rs.100/-
1364 1792 2553 2845 3169
4503 5304 5560 7840 9653
6th Prize Rs.50/-
0006 1802 3625 5355 6807 8468
0333 1866 3651 5638 6977 8621
0440 2085 3863 5686 7004 8668
0499 2397 4041 5740 7068 8717
0515 2414 4142 5791 7073 8887
0544 2608 4147 5833 7104 8904
0598 3006 4175 5869 7188 8926
0938 3081 4366 5873 7328 9159
0982 3088 4367 5899 7467 9270
1005 3133 4722 5935 7601 9288
1102 3171 4787 5958 7662 9617
1237 3339 4942 5986 7709 9717
1383 3377 5018 6100 7775 9724
1391 3511 5134 6338 7863 9826
1422 3515 5179 6665 8013 9891
1428 3589 5211 6687 8236
1707 3600 5336 6804 8436

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 620769
2nd Prize Rs.7000/- 84918
3rd Prize Rs.3500/-
01412 02969 20395 27113 55239
65910 68603 78820 79420 83511
4th Prize Rs.200/-
1890 2267 2620 5583 5958
6178 6495 8410 8628 9887
5th Prize Rs.100/-
0265 0691 2795 2958 3183
3777 5554 5618 8127 9004
6th Prize Rs.50/-
0057 1917 3480 5066 6559 8743
0270 2174 3481 5139 6585 8817
0300 2209 3541 5166 6612 8921
0350 2238 3543 5461 6826 8937
0680 2285 3545 5469 6918 9142
0720 2417 3827 5476 6949 9256
0753 2446 3879 5481 7012 9292
0961 2465 3881 5584 7223 9310
1081 2471 3958 5600 7348 9328
1205 2515 4010 5632 7490 9387
1235 2525 4100 5652 7562 9425
1247 2825 4125 5898 7677 9597
1371 2847 4165 6140 7877 9646
1398 3230 4530 6185 7955 9769
1460 3375 4542 6186 8063 9888
1558 3410 4846 6491 8068
1641 3461 4933 6514 8509

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 479125
2nd Prize Rs.7000/- 27452
3rd Prize Rs.3500/-
13907 18895 35752 38305 43195
48619 66774 68972 85647 99138
4th Prize Rs.200/-
0635 1406 1546 2245 2786
3553 3731 3798 7100 9025
5th Prize Rs.100/-
1964 2043 3272 3759 4543
4815 6603 6654 7461 8104
6th Prize Rs.50/-
0120 2041 3893 4909 7050 8443
0338 2077 3927 4996 7085 8500
0383 2308 3947 5104 7172 8612
0472 2323 4004 5177 7294 8648
0577 2485 4150 5377 7525 8786
0592 2580 4182 5506 7715 8861
0648 2678 4209 5618 7759 9009
0739 2730 4214 5669 7764 9169
0839 2868 4239 5676 7925 9190
0928 3060 4242 5719 7997 9403
0938 3273 4362 5738 8020 9409
0947 3332 4446 6239 8122 9658
1319 3406 4509 6425 8199 9694
1465 3417 4577 6539 8226 9775
1638 3429 4674 6541 8282 9848
1736 3501 4684 6732 8289
1894 3733 4834 6996 8401

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 721817
2nd Prize Rs.7000/- 18352
3rd Prize Rs.3500/-
04096 04378 15426 31497 34856
55372 61436 70203 89878 92076
4th Prize Rs.200/-
0358 1843 2228 2612 2756
2780 3536 6350 6400 6572
5th Prize Rs.100/-
0442 1154 1665 4308 6567
6784 7881 7898 8880 9855
6th Prize Rs.50/-
0048 2246 4661 5636 7673 8896
0055 2388 4679 5847 7676 8912
0380 2512 4804 6273 7834 8950
0389 2578 4814 6276 7897 9154
0400 2730 4893 6368 7947 9217
0923 2959 4944 6383 7968 9254
1060 3560 5031 6595 7988 9261
1102 3630 5097 6865 8145 9319
1126 3776 5204 7026 8220 9529
1423 4086 5281 7036 8254 9588
1498 4185 5285 7134 8454 9594
1545 4207 5419 7213 8524 9734
1551 4271 5468 7254 8597 9758
1646 4332 5494 7295 8681 9826
1756 4474 5577 7352 8725 9892
2123 4482 5622 7384 8734
2160 4565 5635 7599 8882

THE GOVERNMENT OF BODOLAND

Results of 10/08/2024

M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 661936
2nd Prize Rs.7000/- 27431
3rd Prize Rs.3500/-
10486 20167 32524 47268 48981
52663 57948 77897 86786 91799
4th Prize Rs.200/-
0168 1185 2530 6310 6386
6637 7684 7895 8602 9196
5th Prize Rs.100/-
1738 1795 3641 4641 4677
4721 5919 5933 9382 9975
6th Prize Rs.50/-
0055 1606 3537 5199 6732 8370
0207 1841 3574 5275 6781 8429
0245 2171 3677 5287 6946 8447
0347 2209 3877 5330 6980 8485
0461 2330 4055 5341 7066 8505
0463 2478 4123 5529 7083 8576
0543 2517 4332 5608 7103 9229
0669 2675 4354 5648 7226 9393
0674 2732 4464 5740 7413 9420
1021 2733 4771 5765 7427 9449
1238 2787 4825 5788 7505 9482
1333 2949 4891 6188 7539 9543
1337 3144 4903 6211 8009 9771
1369 3187 4931 6222 8023 9955
1404 3273 4993 6282 8029 9982
1521 3300 5089 6358 8081
1570 3448 5197 6542 8083

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 194348
2nd Prize Rs.7000/- 19551
3rd Prize Rs.3500/-
01413 01835 22207 25842 28517
28722 42805 48686 67488 96777
4th Prize Rs.200/-
0285 4034 4321 5849 6056
6263 6482 7074 9847 9914
5th Prize Rs.100/-
0157 3104 4053 5860 5910
7196 7770 8319 8612 9510
6th Prize Rs.50/-
0011 1636 3539 5683 6878 8733
0251 1779 3566 5727 7100 8947
0317 1883 4060 5790 7144 8978
0429 1982 4253 5795 7181 9000
0601 2104 4280 5915 7705 9118
0605 2277 4467 6203 7741 9246
0660 2294 4473 6216 7896 9262
0767 2314 4528 6316 7940 9386
0783 2452 4579 6335 8004 9465
0797 2957 4606 6367 8041 9672
1060 3046 4718 6371 8052 9712
1300 3073 4765 6520 8081 9867
1340 3097 4778 6638 8144 9875
1428 3317 5046 6685 8269 9926
1446 3388 5323 6765 8551 9980
1510 3418 5364 6768 8559
1539 3468 5397 6847 8615

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 129404
2nd Prize Rs.7000/- 43545
3rd Prize Rs.3500/-
12658 15838 28400 46328 55732
70916 74726 86305 88854 94142
4th Prize Rs.200/-
0565 0675 1338 4892 5074
6918 7022 7803 8279 8825
5th Prize Rs.100/-
0343 0810 1420 1548 1898
2442 2561 5764 7431 8084
6th Prize Rs.50/-
0112 1877 3455 5158 6944 8871
0159 1908 3622 5235 6966 8883
0259 2015 3833 5326 7002 8965
0260 2071 3871 5484 7171 9084
0419 2124 3924 5502 7198 9093
0573 2245 4144 5687 7385 9139
0583 2278 4166 5763 7510 9264
0591 2588 4346 5815 7712 9265
0678 2606 4460 6092 7973 9276
0740 2616 4484 6135 8115 9575
0849 2629 4503 6183 8124 9756
1191 2833 4623 6260 8127 9799
1274 2853 4718 6290 8195 9890
1276 2987 4778 6332 8277 9939
1510 3116 4837 6433 8521 9985
1644 3234 4886 6637 8602
1844 3439 5042 6802 8632

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 168760
2nd Prize Rs.7000/- 20307
3rd Prize Rs.3500/-
02594 06234 17951 25796 40629
52014 64565 84640 93857 99333
4th Prize Rs.200/-
3806 4281 4862 5203 7247
7552 7972 8992 9645 9815
5th Prize Rs.100/-
2832 3875 3999 5834 6159
6375 6718 7174 7231 7427
6th Prize Rs.50/-
0072 1679 3726 5300 6538 8401
0120 1748 3727 5317 6593 8418
0171 1791 3807 5572 6614 8535
0215 1799 3870 5670 6625 8770
0362 1841 3877 5686 6812 8816
0429 2036 3880 5783 6856 8859
0631 2434 3965 5955 6862 8967
0650 2629 4074 6008 6942 8976
0797 2733 4145 6033 7008 9068
0805 2797 4284 6148 7196 9113
0822 2896 4295 6205 7304 9173
0908 3488 4347 6206 7477 9639
1058 3518 4457 6281 7516 9701
1108 3526 4591 6318 7842 9721
1211 3530 4997 6392 8049 9955
1454 3662 5123 6401 8153
1554 3663 5159 6477 8190

THE GOVERNMENT OF BODOLAND

Results of 10/08/2024

M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 454603
2nd Prize Rs.7000/- 32847
3rd Prize Rs.3500/-
19701 21747 32539 43476 54836
65205 65593 76393 87958 98900
4th Prize Rs.200/-
1967 2247 3460 5269 7637
7814 7846 8383 8488 9830
5th Prize Rs.100/-
0261 1237 1998 3099 4094
4575 5493 8221 8509 9568
6th Prize Rs.50/-
0081 1546 3444 5072 7044 8591
0167 1716 3452 5160 7225 8660
0221 1719 3600 5264 7318 8678
0297 1991 3673 5298 7343 8770
0428 2167 4000 5769 7365 8852
0550 2239 4050 5772 7438 8860
0632 2250 4144 5863 7611 9176
0661 2276 4153 5935 7617 9298
0680 2495 4225 5942 7642 9598
0870 2611 4500 6194 7842 9746
0883 2894 4613 6342 7849 9787
1032 2933 4615 6347 7924 9797
1143 3038 4630 6394 8139 9836
1310 3069 4658 6524 8210 9856
1360 3130 4970 6675 8227 9903
1475 3326 5045 6742 8413
1511 3333 5065 7007 8491

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 153308
2nd Prize Rs.7000/- 75128
3rd Prize Rs.3500/-
18989 29293 31285 31679 42733
53607 64331 75665 86154 97375
4th Prize Rs.200/-
1092 2302 2365 5380 5638
6370 7992 8945 9158 9162
5th Prize Rs.100/-
0413 1401 4827 6831 6909
7707 7955 8329 8418 8441
6th Prize Rs.50/-
0087 2778 4632 6214 7630 8765
0212 2784 4646 6261 7631 8865
0271 3066 5034 6297 7683 8988
0275 3190 5040 6463 7782 9005
0457 3340 5167 6607 7890 9044
0520 3473 5400 6717 7901 9072
0828 3564 5634 6806 7988 9198
0985 3641 5704 6815 8025 9280
1279 3659 5743 6825 8121 9356
1508 3856 5815 6915 8137 9399
1533 3865 5971 7190 8161 9446
1710 4057 5989 7275 8284 9644
2248 4086 6026 7346 8286 9790
2388 4219 6052 7475 8487 9895
2400 4238 6075 7542 8547 9942
2647 4440 6173 7584 8571
2770 4446 6205 7626 8720

# తెలంగాణలోను అధికారంలోకి

>>తెలంగాణ టిడిపి అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని సిఎం చంద్రబాబు ముఖ్యనేతల సమావేశం సమయంలో చెప్పినట్లు తెలుస్తుంది. తెలంగాణలో పార్టీ బలోపేతంపై త్వరలో యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తామన్నారు. కార్యకర్తల మనోభావాల ప్రకారమే పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టిడిపి కార్యకలపాలను ముమ్మరం చేస్తామని,తెలంగాణ తెలుగుదేశానికి పూర్వవైభవం పునరుద్ధరణ కావడం ఖాయమని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తెలిపారు. ఏపీలో మనం సంఘటితంగా కష్టనష్టాలకు ఓర్చి, రాక్షసపాలనను గద్దెదించామన్నారు. తెలంగాణలోను మన పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. పార్టీ వ్యూహాత్మకంగా తెలంగాణాలో ఆస్థిత్వాన్ని చాటుకుంటుందన్నారు.పరిపాలనా పరంగా ఏపీలో కేవలం రెండు నెలల వ్యవధిలో మనదైన ముద్ర వేయగలిగామన్నారు.గత ప్రభుత్వ అయిదేళ్ళ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందన్నారు.ఆ పరిస్థితులను అధిగమిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల సాంకేతిక పరంగా ప్రపంచంలోనే అగ్రభాగన నిలుస్తాయన్నారు. తెలంగాణాలో పార్టీ బలీయంగా ఉన్నా, కార్యనిర్వాహణ విషయంలో మన వ్యూహాత్మక అడుగుల విషయంలో రాష్ట్రీయ నాయకులు తొందరపాటు చర్యలు దిగి వారి భవిష్యత్తును దెబ్బ తీసుకున్నారన్నారు.తెలంగాణాలో టిడిపికి పూర్వవైభవం వచ్చేలా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్టీని ఎలా బలపర్చాలన్నదే తన ఆలోచన అన్నారు.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇక్కడ పార్టీ అధ్యక్షున్ని పెట్టలేదు.ఇక్కడ గత రెండు ఎన్నికలకు దూరంగా ఉన్నామన్నారు.దీనిపై అనేక ఉహాజనిత ప్రశ్నలకు అప్పుడే సమాధానం చెప్పాను.రాజకీయంగా మన ఎత్తుగడలు మనకుంటాయన్నారు.ఏపీలో పాలన వ్యవస్థ బాగా పాడైన దశలో మనం చక్కదిద్దాం. ఇప్పుడు ఏపీలో ఆలయాలపై దాడులు జరగడం లేదన్నారు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.తెలంగాణలో తెలుగు జాతి ఎదగాలి.విజన్ 2047 కోసం పని చేస్తామన్నారు.2047 వరకు ప్రపంచంలో ఉన్న తెలుగువారు ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు.

# డిపాజిట్లు పెంపుకోసం వినూత్న ఉత్పత్తులు ప్రవేశపెట్టాలి

**రుణాలు డిపాజిట్లమధ్య సమతూకం అవసరం: ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుతున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులకు కీలక సూచనచేసారు. ప్రజలనుంచి డిపాజిట్లను ఆకర్షించేందుకు కొత్తకొత్త ఉత్పత్తులను తీసుకురావాలని సూచించారు. భారతీయ రిజర్వుబ్యాంకు బోర్డు సమావేశం తర్వాత ఆమె మీడియాతో మాటాడారు. రుణాలకు, డిపాజిట్లకు బ్యాంకులు సమతూకం పాటించాలన్నారు. డిపాజిట్లసేకరణ విషయమై బ్యాంకులు దృష్టిసారించాలని నిర్మలా సీతారామన్ అన్నారు. తద్వారా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా సమకూర్చాలన్నారు. అప్పుడే డిపాజిట్లకు, రుణాలకుమధ్య ఉన్న అంతరం తగ్గుతుందన్నారు. ఇందులో భాగంగా వినూత్న ఆకర్షణీయ డిపాజిట్ పథకాలు తీసుకురావాలన్నారు.

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ సైతం మాట్లాడుతూ వడ్డీరేట్లను క్రమద్ధీకరణనుంచి మినహాయించామని, బ్యాంకులు సొంతంగా డిపాజిట్లు పెంచుకోడానికి రేట్లను పెంచుకునే వెసులుబాటు ఉందన్నారు.

ఈ అంశంలో బ్యాంకులకు పూర్తి స్వేచ్ఛ ఉన్నదన్నారు. ఇటీవలే ఆర్బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను వెల్లడించిన సందర్భంగా కూడా డిపాజిట్ల అంశాన్ని ప్రస్తావించామని ఆర్బీఐ గవర్నర్ చెప్పారు.

# బంగ్లా సుప్రీంకోర్టు సిజె రాజీనామా

>> హసీనా రాజీనామాచేసిన తర్వాత కూడా ఆందోళనలు ఎక్కడా తగ్గలేదు. మొత్తంగా ఇప్పటివరకూ 450 మంది చనిపోయారు. వారిలో కొంతమంది పోలీస్ అధికారులు కూడా ఉన్నారు. హసీనాపై హత్యఆరోపణలు పెరిగాయి. బలవంతంగా అదృశ్యంచేయడం, మనీలాండరింగ్, అవినీతి అభియోగాలునమోదుచేసారు. అందువల్ల ఇపుడు ఖచ్చితంగా విచారణ ఎదుర్కొనాల్సి ఉంటుందని ప్రతిపక్ష బంగ్లాదేశ్‌నేషనలిస్టుపార్టీ సీనియర్ సభ్యుడు అమిర్ ఖోస్రూమహ్మద్‌చౌదరి స్పష్టంచేసారు. ఇదిలా ఉంటే పోలీసులు కూడా సమ్మెచేయనున్నట్లు ప్రకటించారు. తమ భద్రతకు హామీ ఇస్తే తప్ప తాము విధుల్లో చేరేదిలేదని వారు పేర్కొన్నారు. మాజీ ప్రధాని హసీనా న్యూఢిల్లీలో ఆశ్రయం పొందుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటారని, దేశానికి తిరిగి వెళతారని ఆమె తనయుడు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌లోని అనేకమంది హిందూ మతస్తుల ఇళ్లు, వ్యాపారసంస్థలనున దగ్ధంచేసారు. కొన్నింటినిధ్వంసంచేసారు.

దీనితో వాయవ్య బంగ్లాదేశ్‌లో ఉన్న అనేకమంది పొరుగుననే ఉన్న భారత్‌కు తరలిపోతున్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక చీఫ్ మహ్మద్‌యూనస్ మతపరమైన పెద్దలందరికీ విజ్ఞప్తిచేస్తూ శాంతియుతంగా వ్యవహరించాలని అభ్యర్థించారు. పోలీసు కాల్పుల్లో తనముందే చనిపోయిన ఒక తల్లి ఏడుపు చూసి తాను కదలలేకపోయానని ఆయన ఈసందర్భంగా అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
సప్తమి పూర్తి
స్వాతి పూర్తి
వర్జ్యం మ.12.02-1.49,
దు.సా.4.58-5.49,
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.40-7.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కర్కాటకం :** దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:** కీలక విషయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆరోగ్యంపట్ల చాలా జాగ్రత్త అవసరం.

**కన్య :** సన్నిహితులతో తగాదాలు ఏర్పడవచ్చు. భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**తుల :** వాహనాలు కొనుగోలుచేస్తారు. కాంట్రాక్టర్లు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభం.

**వృశ్చికం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**ధనుస్సు:** బంధువులతో అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. మెలుకువ చాలా అవసరం.

**మకరం:** సోదరులనుండి కీలక సమాచారం అందుతుంది. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కుటుంబసభ్యుల సాయంతో ముందుకు సాగుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులుపెడతాయి. వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-8Pg3exHMNWJQE.qxd:11-8Pg3exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1



# మొదటిఘాట్ మార్గంలో భక్తుల భద్రతపై ఆలోచన రాదా!?

## పుట్‌ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదనలు కాగితాల్లోనే?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 'ఏడుకొండలవాడా గోవిందా..ఆపదమొక్కులవాడా గోవిందా..గోవింద' అంటూ భక్తితో అలిపిరి మార్గంలో కాలి నడకన వస్తున్న భక్తులు మొదటిఘాట్‌లో ఒకటిన్నరకిలోమీటరు దూరం వరకు అభద్రతతో రోడ్డుమార్గంలో నడవడం జరుగుతుంది. ఇక్కడ భక్తులకోసం పుట్‌ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేయాలని దశాబ్దకాలం క్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు, జెఇఒ శ్రీనివాసరాజు భక్తుల ఇబ్బందులుపై స్వయంగా పరిశీలించి ప్రతిపాదనలు చేశారు. ఇందుకు టిటిడి ఇంజనీర్లు కూడా అవసరమైన కార్యాచరణ సిద్దం చేసినా చివరకు భక్తుల భద్రతపై దృష్టి సారించలేదు. పైగా కిలోన్నరమీటరు దూరం ఉన్న మోకాలిపర్వతం వరకు భక్తులు గుంపులుగుంపులుగా ఘాట్‌రోడ్డుపై అటూ ఇటూ నడుస్తుంటారు. ఇక్కడ ఏదేని అజాగ్రత్తగా వ్యవహరించినా వాహనాలు ఢీ కొనడం, గాయాలవడం జరుగుతుంది. గతంలో ఈ ఘాట్‌లో మోకాలి పర్వతం సమీపంలో కర్ణాటక భక్తులపైకి లారీ దూసుకెళ్ళి ఇద్దరు ఘటనాస్థలంలోనే తీవ్ర క్షతగాత్రులై రెండు కాళ్ళుకోల్పోయారు. అప్పట్లోనే ఇక్కడ నడచివచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. అయినా ఆచరణకు మాత్రం నోచుకోలేదు. ఆ తరువాత అడపాదడపా ఘాట్‌లో వాహనాలు ఢీకొని భక్తులు గాయాలకు గురవుతున్నారు. మొదటిఘాట్‌లో 7వ మైలు వద్ద అభయ ఆంజనేయస్వామి విగ్రహం నుండి అవ్వాచారి కోన అక్కగార్లగుడి వరకు భక్తులు కాలినడకన రోడ్డుపై నడవడం జరుగుతుంది. ఈ మార్గంలో అప్పట్లో భక్తుల భద్రత దృష్ట్యా కొంతమేరకు పుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. ఇదీ కూడా ఉపయోగంలో లేదు. శాశ్వతంగా భక్తుల భద్రతకు చర్యలు తీసుకోవడంలో టిటిడి అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. గత ఐదేళ్ళలో మొదటిఘాట్‌లో ఈ రోడ్డుమార్గంలో భక్తుల భద్రతకు పుట్‌ఓవర్‌బ్రిడ్జి నిర్మాణంగానీ, రోడ్డుపక్కనే ప్రత్యామ్నాయ సురక్షిత మార్గం ఏర్పాటుపై చర్చించిన పాపానలేదు. ప్రతిరోజూ అలిపిరి నడకమార్గంలో 20వేలమంది వరకు భక్తులు కాలినడకన తిరుమలకు వస్తున్నారు. వీరిలో చిన్నపిల్లలు, వృద్ధులు కూడా ఉన్నారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే వాహనాలన్నీ ఈ రోడ్డుపై ప్రయాణిస్తుంటాయి. ఇక్కడ తిరుమలకు చేరుకునే కాలినడక భక్తులు రోడ్డును దాటే సమయంలో అడపాదడపా ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది భక్తులకు రక్షణగా నిలుస్తున్నా ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నాం 2గంటలవరకు వీళ్ళు కూడా కనిపించరు. మరీ రాత్రి వేళల్లో మొదటిఘాట్‌లో కాలినడకన వచ్చే భక్తులకు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్దనుండి మోకాలిపర్వతం వరకు రోడ్డుమార్గంలో భద్రత కరువైంది. ఇప్పటికైనా టిటిడి అధికారులు ఈ మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపం నుండి మోకాలిపర్వతం వరకు కాలినడకన వచ్చే భక్తుల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెడతారని భక్తులు ఆశిస్తున్నారు. తిరుపతి అలిపిరి నుండి కాలిన డకన తిరుమలకు వచ్చే భక్తులేగాక ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుగు ప్రయాణమయ్యే కొందరు కాలినడక భక్తులు కూడా ఇదే రోడ్డుపై వెళ్లాలి.

# సీమ మీదుగా వేళాంగణి ఉత్సవాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 10 ప్రభాతవార్త:** తమిళ నాడులోని నాగపట్నంలో వెలసిన వేళాంగణి మాత వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ముంబై వేళాంగణి- ముంబైల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై ఎల్‌టిటి నుంచి వేళాంగిణి వెళ్లే నెంబర్ 01161 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 26న సోమవారం ముంబై నుంచి మధ్యాహ్నాం 1:00 గంటలకు బయల్దేరి, మంగళవారం రాత్రి 11:50 గంటలకు వేళాంగణి చేరుకుం టుంది. తిరుగుప్రయాణంలో వేళాంగిని నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 01162 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28న మధ్యాహ్నాం తెల్లవారుజామున 3:00 గంటలకు వేళాంగణి నుంచి బయల్దేరి, గురువారం సాయంత్రం 4:20 గంటలకు ముంబై ఎల్‌టిటి చేరుకుంటుంది. అలాగే ముంబై బాంద్రా టెర్మినస్ నుంచి వేళాంగణిన వెళ్లే నెంబర్ 09093 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27, సెప్టెంబర్ 6 తేదీల్లో మంగళ, శుక్రవారాల్లో రాత్రి 9:20 గంటలకు ముంబై బాంద్రా టెర్మినల్ నుంచి బయల్దేరి బుధ, శనివారాల్లో ఉదయం 8:30 గంటలకు వేళాం గణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగణి నుంచి ముంబై బాంద్రా టెర్మినస్‌కు బయల్దేరే నెంబర్ 09094 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29, సెప్టెంబర్ 8 తేదీల్లో గురు, ఆదివారాల్లో రాత్రి 10:00 గంటలకు వేళాంగణి నుంచి బయల్దేరి శుక్ర, మంగళవారాల్లో మధ్యా హ్నాం 3:00 గంటలకు ముంబై బాంద్రా టెర్మి నస్‌కు చేరుకుంటుంది. ముంబై ఎల్‌టిటి నుంచి వేళాంగణి వెళ్లే నెంబర్ 01163 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 7న, వనివారం మధ్యాహ్నాం ముంబై ఎల్‌టిటి నుంచి బయల్దేరి ఆదివారం రాత్రి 11:50 గంటలకు వేళాంగణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగణి నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 01164 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 09న సోమవారం తెల్లవారుజామున 3:00 గంటలకు బయల్దేరి, మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు ముంబై ఎల్‌టిటి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో రాయలసీమజిల్లాల్లోని మంత్రాల యం, గుంతకల్లు, తాడిపత్రి, కడప, రేణిగుంట స్టేషన్‌లతోపాటు అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి.

# విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసం చేసే గ్యాంగ్‌లు ఎపి లోనే ఎక్కువ

**విజయవాడ,ఆగస్టు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విదేశాల్లో ఉద్యోగాల ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసి వేలాది రూపాయలను కాజేస్తున్న ఏజంట్ల ముఠాలు అధికంగానే ఉన్నాయి. కీలకంగా కండోడియా, థాయ్ లాండ్,మలేసియా, అమెరికా, కెనడా దేశాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఏర వేసి,దోపిడి సాగిస్తున్నాయి, ముఖ్యంగా ఈ రకమైన నేరాలకు విజయవాడ, విశాఖ, ఉభయగోదావరి జిల్లాల్లోని మూడు కీలక నగరాల్లో ఈ నేరాలు జరుగుతున్నాయి.ఈ ముఠాలకు పరోక్షంగా అన్ని రాజకీయ పార్టీల నేతల మద్దతు ఉందనే ఆరోపణలు ఎక్కువగానే ఉన్నాయి. ఈ క్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోను ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించే మాఫియాలు ఉన్నారని కేంద్రం ప్రకటించింది. ఏపీలోనే ఇటువంటి వాళ్ల ఎక్కువగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాం కాలు చెబుతున్నాయి. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం చేసే ఏజెంట్లు సంస్థల జాబితాలో ఏపీ అగ్రస్థానంలో ఉంది.

ఈ రకం మోసాలపై లోక్‌సభలో టీడీపీ సభ్యులు హరీష్ బాలయోగి, బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నలకు ఇటీవల లోక్‌సభలో విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఏపీలో భారీగా మోసాలు జరుగు తున్నాయని, గత నాలుగేళ్లుగా ఇవి ఎక్కువగా నమోదు అయినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ తరహా ఫిర్యా దులను ఏపీ పోలీస్ యంత్రాంగం సీరియస్‌గా తీసుకోలేదని వివరించింది. విదేశాలలో ఉద్యో గాల పేరుతో ఏజెంట్లు కూడా ఈ నాలుగేళ్ల లోనే ఎక్కువగా పెరిగారని తెలిపింది.ఈ ప్రకటనకు సంబంధించి రాజకీయ పక్షాల నాయ కుల్లో ప్రకంపనలు పుట్టాయన్నారు. ఇటువంటి ముఠాలు కేవలం ఒకరాజకీయ పార్టీకి పరిమి తమయ్యారనుకోవడానికి వీలులేదని,అన్ని పార్టీలో వీరున్నారని పోలీసువర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి.

# సిఎం చంద్రబాబు ఢిల్లీలో బాహుబలి అయ్యారు

## పోలవరం ప్రాజెక్టు లెక్కలు చెప్పాలి..

## జగన్‌లో రెండు నెలలకే ఓపిక పోయింది

## కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్



శనివారం కుప్పంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

**కుప్పం, ఆగస్టు 10 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీలో బాహుబలి అయ్యారని కేంద్రమాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. శనివారం కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబుకు ఇంత అదృష్టం పడుతుందని తాను యాభై ఏళ్ల క్రితం ఊహించలేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అటకెక్కాయని మాజీ సిఎం జగన్ గగ్గోలు పెట్టడం తగదన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు అంత అమాయకుడు కాదని పరిపాలనలో జాగ్రత్తపరుడని పేర్కొన్నారు. రెండు నెలలకే జగన్‌లో ఓపిక పోయిందని పేర్కొన్నారు. నెల్లూరు, నంద్యాల మధ్య తరచూ జగన్ తిరుగుతున్నారని విమర్శించారు. తాను ఇటీవలే అమరావతికి వెళ్లివచ్చానని మంత్రులు, అధికారులు, పోలీసులు పనిచేస్తున్నారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాక తిరుపతి నగరం, కుప్పాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం సంతోషకరమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు మరో నలభై వేల కోట్లు ఖర్చు అవుతుందని పేర్కొంటున్నారని అసలు ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. గతంలో సిఎంలుగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్ జగన్, ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడులు తమ పాలనల్లో పోలవరానికి చేసిన ఖర్చుల లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో సిఎంగా జగన్ అప్పులు తెచ్చిన లక్షల కోట్లలో ఏయే జిల్లాలకు ఏమేర నిధులు ఇచ్చారో బయటపెట్టాలన్నారు. ఒబిసిలకు దేశంలో చట్ట సవరణ చేసి 27శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సోనియా గాంధీదేన్నారు. దేశ జనాభాలో ఒబిసిలు 45శాతం మంది ఉన్నారని అలాంటి ఒబిసిలకు సుప్రీం కోర్టు కొలీజియంలో తగు స్థానాలు లేవన్నారు. 34మంది సుప్రీం కోర్టు జడ్జిల్లో కేవలం ముగ్గురు నలుగురు మంది మాత్రమే ఒబిసిలు ఉన్నారని పేర్కొన్నారు. రిజర్వేషన్ల జోలికి వెళ్లడం మంచిది కాదన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రిజర్వేషన్ల జోలికి వెళ్లి కట్టుబట్టలతో దేశం విడిచే పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. భారతదేశంలో అంటరాని తనం ఇంకా ఉందని తమిళనాడులో ఈ విధానం కన్పిస్తోందని పేర్కొన్నారు. ఈ అంటరానితనాన్ని కాంగ్రెస్ గతంలో కొంత మేర తగ్గించిందన్నారు.రాష్ట్రంలో ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను మరలా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేలా కృషి చేస్తానన్నారు.





ఆలయ ఇఒ కెఎస్ రామారావుకు బంగారు హారమును అందచేస్తున్న దాతలు, బంగారు హారము

# శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణ మహోత్సవం

## దుర్గమ్మకు బంగారు నత్తు హారాలు బహూకరణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 10, ప్రభాతవార్త:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్లకు ప్రతి మాసం షష్టి తిథి రోజున నిర్వహించే కళ్యాణం శుక్రవారం వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కెఎస్ రామారావు మరియు దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ ఎస్ సత్యనారాయణలు పాల్గొని పూజలు నిర్వహించారు.

**దుర్గమ్మకు బంగారు నత్తు హారాలు బహూకరణ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన ఎస్ దయానంద్ దంపతులు అమ్మవారికి అలంకరణ నిమిత్తం 52గ్రాముల బంగారు నత్తును దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ మరియు ఆలయ ఈవో కెఎస్ రామారావు'లకు కానుకగా అందచేశారు. అలాగే కృష్ణా జిల్లా చల్లపల్లి చింతలమడికి చెందిన ఎస్ వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి 25 గ్రాముల బంగారు హారమును అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదముఅమ్మవారి చిత్రపటము అందచేశారు.

**దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అలిశెట్టి లక్ష్మీనారాయణ దంపతులు, ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరనాథ్ దంపతులు రాగా వారికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదాశీర్వచనం, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అం ద చేశారు. జస్టిస్ హరనాథ్ దంపతులు అమ్మ వారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు.

**ధర్మపదంలో ప్రవచనాలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ధర్మపదం కళావేదికపై శనివారం బ్రహ్మశ్రీ శలాక రఘునాథ శర్మ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం వారికి వేదపండితులు పూలమాలతో అలంకరించి, శాలువతో సన్మానించారు.





బంగారు నత్తు బహూకరిస్తున్న దాతలు, బంగారు నత్తు





ఆలయ డిఈవోకు అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు,రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులకు అమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఆలయాధికారులు

# తిరుమల సమాచారం



## 15 నుంచి తిరుమలేశుని పవిత్రోత్సవాలు

### 14న అంకురార్పణ

**తిరుమల,ఆగస్టు10ప్రభాతవార్తప్రతినిధి:** పురుషోత్తముడు శ్రీవేంకటేశ్వరస్వామికి ఈనెల 15వతేదీ నుండి 17వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా జరిపిస్తారు. శ్రీవారి ఆలయంలోని సంపంగిప్రా కారంలో కల్యాణోత్సవమండపంలో మూడు రోజులు జరిగే పవిత్రోత్సవాల కారణంగా ఆల యంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు రద్దుయ్యాయి. పవిత్రోత్సవాలకు ఆగమోక్తంగా 14వతేదీ బుధవారం రాత్రి అంకురార్పణ చేపడతారు. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాలలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల్లో శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి 15న పవిత్ర ప్రతిష్ట, 16న పవిత్ర సమర్పణ, 17న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయి. ఆల యంలో 15నుండి 17వరకు తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.



## పెరిగిన వారాంతపు రద్దీ

**తిరుమల,ఆగస్టు 10 ప్రభాతవార్తప్రతినిధి:** వరుస సెలవులు, వారాంతంతో తిరుమలకొండ శనివారం ఉదయానికే భక్తజనంతో కిటకిటలాడుతోంది. ఉదయం 7గంటల సమయానికి వైకుంఠం-2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు గోవిందుని దర్శనానికి ఆరుగంటలపైగా నిరీక్షణ తప్పడం లేదు. ఇక సాధారణ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు 20గంటలు దర్శనానికి వేచివుండాల్సిన అవసరం వుంది. వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ సమీపంలోని ఏటిసి క్యూలైన్ వద్ద 300 రూపాయలు ఆన్‌లైన్ టిక్కెట్ భక్తులను ప్రత్యేకంగా, వర్చువల్ సేవల టిక్కెట్ భక్తులను అందరినీ ఇక్కడ నుంచే ఆలయంలోనికి అనుమతిస్తున్నారు. శనివారం ఉదయం తిరుమలలో సుమారు 80వేలమంది భక్తులు ఉంటారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్న దర్శనం కల్పించారు. వర్షాన్ని సైతం భక్తులు లెక్కచేయలేదు. తిరుమలలో శనివారం మధ్యాహ్నాం భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి ఆలయం ముందు, పరిసరాల్లో వర్షపునీరు చేరింది. సాయంత్రం చిరుజల్లులు కురుస్తూ చల్లటిగాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి సేవలో డిఐజి కోయ ప్రవీణ్



**తిరుమల,ఆగస్టు 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆయన వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతో బాటు టిటిడి విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎస్వీవి రామ్‌కుమార్ ఉన్నారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల, ఆగస్ట్ 10ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్నీ శుభాలుకలగాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్, మాజీ మంత్రి వెల్లంపల్లిశ్రీనివాస్ వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

### తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధులు





**తిరుమల,ఆగస్టు 10 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిదిశగా పయనిస్తోందని, ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని తెలంగాణ ప్రజాప్రతినిధులు తెలి పారు. వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. తెలంగాణ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎంఎల్‌సి దామోదర్‌రెడ్డి, నల్గొండ ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా వెంకన్నను దర్శించు కుని ఆశీస్సులందుకున్నారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



"ఎండా, వాన కలిసొస్తాయి వెలుగు చీకటి కలిసిసుంటాయి" అన్నట్లు ఎగువన గోదావరి ఎడారిని తలపిస్తుంటే దిగువన కాళేశ్వరం నుంచి ప్రమాదకర స్థాయిలో వరద ఉప్పొంగుతున్నది. జూలై నెలలో కాళేశ్వరం, భద్రాచలం నుంచి గోదావరి పరివాహకప్రాంతంలో ప్రమాదహెచ్చరికలు జారీచేస్తూ వచ్చారు. గోదావరి నది నుంచి ఇప్పటికే 1786 టిఎంసిల నీరు సముద్రం పాలైనాయి. గైక్వార్డ్ ప్రాజెక్టు నుంచి మొదలుకొని శ్రీపాద ఎల్లంపల్లివరకు మాత్రం గోదావరిలో నీటి జాడలు కనపడని పరిస్థితి. మహారాష్ట్ర లోని గైక్వార్డ్ ప్రాజెక్టులో గరిష్టంగా 102.73 టిఎంసిల నీరు ఉండాల్సి ఉండగా అందులో 45.27 టిఎంసిల నీరు మాత్రమే వచ్చి చేరింది. ఈ వర్షాకాలంలో వచ్చి చేరింది ఈ ప్రాజెక్టుకు కేవలం 18.28 టిఎంసిల నీరు మాత్రమే. సింగూరులో 29.91 గరిష్ఠనీటి పరిమాణంకు గాను 14.80టిఎంసిలు, నిజామ్‌సాగర్‌లో గరిష్ఠ నీటి పరిమానం 17,80టిఎంసిలకు గాను 3.90 టిఎంసిలు నీరు నిల్వఉంది. శ్రీరామసాగర్‌లో 47.25 టిఎంసిల నీరు ఉంది. మిడ్‌మానేరు, లోయర్‌మానేరు నీరు అతి తక్కువగా ఉన్నాయి. ఎల్‌ఎండిలో 5.4టిఎంసిల నీరు ఉంది. దీనితో ఎస్సారెస్పీ స్టేజి-2కు నీరు ఇవ్వని పరిస్థితి నెలకొంది. భీమదేవరపల్లి మండలం కన్నారంలో తాగు నీటికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఈ వర్షాకాలంలో ఉంది. అక్కడ గత ఏడాది సాగు చేసిన పంట విస్తీర్ణంకంటే దాదాపు 47శాతం తక్కువ పంటలు వేశారు. ఇంకా రైతులు వరినార్లు పోసుకొని చెరువు నిండుతుందేమో అన్న ఆశతో ఉన్నారు. మరోవైపు గోదావరి దిగువన ఉప్పొంగి ప్రవహిస్తూ ఉంది. సమ్మక్క బ్యారేజి నుంచి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువన గోదావరి దాని ఉపనదులు మాత్రం వెలవెలపోతున్నాయి.

# కృష్ణా మోదం.. గోదావరి ఖేదం

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

"సాగరమున్నా తీరనిది నీ దాహమురా...!" ఆచార్య ఆత్రేయ అన్నట్లు ఉంది తెలుగు రాష్ట్రాల పరిస్థితి. ఓవైపు నైరుతి వర్షం ఆశాజనకంగా ఉన్నప్పటికి రెండు రాష్ట్రాల వ్యాప్తంగా ఒకే తీరులో లేకపోవడంతో గోదావరి కృష్ణా నదుల ఆయకట్టులో ఒకే తీరుగా వర్షపాతం లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో రైతాంగంలో ఆనందం వెల్లివిరిస్తే మరొకొన్ని చోట్ల అనిశ్చితి గూడు కట్టుకొంది. తెలంగాణలో సుమారు 29లక్షల ఎకరాలు చెరువులపై అత్యధికంగా బావులపై ఆధారపడి రైతాంగం వ్యవసాయం చేస్తూ ఉంటారు. తెలంగాణ రాష్ట్రం సాలుసరి వర్షాపాతం 919ఎంఎం కాగా నైరుతీ ఋతుపవనం వర్షం వల్లనే 738.6 ఎంఎం వర్షం కురుస్తుంది. ఆగస్టు మొదటివారం వరకు నైరుతి రుతుపవనం ద్వారా 407ఎం.మి వర్షం కురువాల్సి ఉండగా 502 ఎంఎం వర్షం కురిసింది. సుమారు 23.4శాతం అధిక వర్షం నమోదైనా గోదావరి ఉత్తర తెలంగాణలోని గోదావరి బేసిన్‌లోని గోదావరి దాని ఉపనదులపై ఉన్న ప్రాజెక్టులు నీరు లేక కళావిహీనంగా కనపడుతున్నాయి. అంతేకాదు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మినహా ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాలోని అనే ప్రాంతాల్లో చిన్ననీటి చెరువుల్లో కూడా నీరు చేరలేదు. చెరువుల కింద సాగు చేసే రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కృష్ణానది ఆయకట్టు రైతాంగానికి మోదంగా ఉండగా గోదావరి ఎగువన ఉన్నరైతాంగానికి ప్రస్తుతం బాధకరంగా ఉంది. తెలంగాణలో చెరువులు అలుగు పారకుండా అలసిపోతున్నాయి. మరోవైపు భూగర్భ జలాలు కూడా అధో:పాతళంలోకి వెళ్ళడంతో రైతులకు ఇబ్బందికరంగా మారింది. తెలంగాణవ్యాప్తంగా సాధరణ వర్షపాతం 395.8 మి.మి కంటే 21శాతం అధికంగా అంటే 477.9 మి.మి వర్షాపాతం నమోదైంది. ఈయేడు 17జిల్లాలో అత్యధిక వర్షపాతం 16జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైంది. తెలంగాణలో ఎక్కడా కూడా లోటు వర్షపాతం నమోదు కాలేదు. దుర్భిక్షవాతావర్ణం నెలకొనకపోయినా 21,296 చెరువులు సగం కూడా నిండకపోవడంతో అన్నదాత కళ్లలో ఆనందం ఇంకిపోతున్నది. గత ఏడాది ఆగస్టు 5తేది నాటికి570 ఎం.ఎం వర్షపాతం నమోదు కావడంతో 21378 చెరువులు అలుగుపారుతూ నిండు కుండలను తలపించాయి. తెలంగాణ వ్యాప్తంగా 34716 చెరువుల్లో గత ఏడాది జలకళ సంతరించుకొంది. నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 51 వర్షపురోజులు ఇప్పటికి నమోదైనా రాష్ట్రంలోని 47 శాతం చెరువులలోకి కనీసం పావువంతు నీరు చేరలేదు. రైతులు పంటలు సాగుచేస్తున్నా తీవ్రమై అనిశ్చితికి గురవుతున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో ప్రకృతితో జూదం ఆడుతూ రైతాంగం వ్యవసాయ



పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు డ్రైస్పెల్ ఈ నైరుతి రుతుపవనకాలంలో నమోదు కాలేదు. గోదావరి బేసిన్‌లో డ్రైస్పెల్ వస్తే వరి, పత్తి, ఆరుతడిపంటలకు తీవ్రనష్టం జరుగుతుంది. భూగర్భజలాలు కూడా ఇటీవల గణీయంగా పడిపోయాయి. కృష్ణా బేసిన్‌లో జూరాల నుంచి నాగార్జునసాగర్ వరకు ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. చెరువులు నింపడానికి ఆ నీటిని ఉపయోగించుకోవడానికి వెసులబాటు ఉంది. గోదావరి బేసిన్‌లో మేడిగడ్డ కుంగిపోవడంతో ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన రైతాంగం పంటల పరిస్థితి దిన దినగండం నూరేళ్ల ఆయుష్షులా మారింది. బావుల్లో గతంలో మేడిగడ్డ ఫలితంగా నీరు ఉండేది. ఇప్పుడు రోజుకు మూడు గంటలు మించి బావుల్లో నీరు తోడుకోవడానికి వీలు లేకుండా పోతున్నది. భూగర్భజలాలు ఇంకిపోయాయి. సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండంలో 12 మీట్లరకు కిందకు భూగర్భజలాలు ఇంకిపోయాయి. తెలంగాణ వ్యాప్తంగా 14650 చెరువుల్లోకి 25శాతం నీరు రాకపోవడంతో ఆ చెరువు ఆయకట్టు పరిధిలో ఆరుతడి పంటలు వేసుకోవడానికి కూడా రైతులు అనిశ్చితికి గురవుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ, మధ్య, చిన్న, ఐడిసి స్కీమ్‌ల కింద 73.57లక్షల ఎకరాల ఆయకట్టు ఏర్పాటు చేయగా మరో 31.50లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేశారు. తెలంగాణలో మిషన్ కాకతీయ పథకం కింద నాలుగు దశల్లో 27627 చెరువులు పునరుద్ధరణ చేయడంతో ఆయకట్టు గత దశాబ్దకాలంగా పెరిగింది. మిషన్ కాకతీయ కారణంగా తెలంగాణలోని 34716 చెరువుల కింద 24.50లక్షల ఎకరాలకు సాగువసతి పెరిగింది. ప్రస్తుతం అందులో కేవలం 4269 చెరువుల్లో మాత్రమే మత్తడి దుంకుతున్నాయి. ములుగు సర్కిల్ పరిధిలో అత్యధికంగా 1012 చెరువులు మత్తడి దుంకుతున్నాయి. కుమురంభీం, నిర్మల్, నిజామబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికరాబాద్, మహాబూబ్‌నగర్, జోగులాంబ, నాగర్‌కర్నూల్, నల్లగొండ, ములుగు, నారాయణపేట జిల్లాలో సాధారణం కంటే అత్యధిక వర్షపాతం నమోదైంది. మిగితా జిల్లాలో సాధారణ వర్షపాతం కురిసినప్పటికీ చెరువులు పూర్తి స్థాయిలో నీటిమట్టం చేరుకోలేదు. గతంలో పదివేలకు పైగా చెరువులను కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో అనుసంధానం చేసి నీటిని నింపడంతో దుర్భిక్ష పరిస్థితుల్లో కూడా ఆయా చెరువుల్లో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరిగింది. డార్క్ ఏరియా గ్రామాల్లో కూడా భూగర్భజలాలు గణనీయంగా పెరిగింది. మత్స్యపరిశ్రమ కూడా అభివృద్ధి చెందింది. పల్లెలు పచ్చదనం పులుముకున్నాయి. కానీ ప్రస్తుతం వర్షపాతం సాధారణ స్థితిలో ఉన్నా ఇంకా 6282 చెరువుల గరిష్ట నీటినిల్వ సామర్థ్యంలో 75-95 శాతంలోపు మాత్రమే నీరు వచ్చి చేరింది. 3614 చెరువులలో 50-75శాతంలోపు నీరు వచ్చి చేరింది. 5901 చెరువుల్లో 50శాతం అంటే సగం వరకే నిండాయి. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు జలరాశులతో నిండు కుండలను తలపిస్తున్నాయి. కృష్ణా నదిలో జూలై మొదటి వారం వరకు జూరాల వరకు నీటి వరద వచ్చింది. జులై రెండోవారం నుంచి జూరాల ప్రియదర్శిని జలాశయం దాటి శ్రీశైలం మలన్నను చేరడానికి కృష్ణవేణి పరుగులు దీసింది. ఆనాటి నుంచి రోజుకు సగటున లక్ష క్యూసెక్కుల వరద వస్తూనే ఉంది. గరిష్ఠంగా ఐదు లక్షల క్యూసెక్కుల వరద కూడా నాగార్జునసాగర్‌కు వచ్చి చేరింది. గత ఏడాది చాలా స్వల్పంగా వరద వచ్చింది. ఈ యేడాది మాత్రం వరద లక్షల్లో వస్తుండటంతో కృష్ణవేణి అందాల హోయలతో వయ్యారంగా పరుగులు తీస్తున్నది. జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతలకు జలకళ సంతరించడంతో ఆయకట్టు రైతాంగంలో సంతోషం వెల్లివిరుస్తున్నది. నాగార్జునసాగర్ కుడి ఎడమల కాలువల నుంచి నీటిని ఆయకట్టుకు వదిలారు. ఆయకట్టు కింద నీటిని విడుదల చేయడానికి కృష్ణానది ప్రాజెక్టు పరిధిలో ఇంజనీర్లు కార్యాచరణ కూడా సిద్ధం చేసుకున్నారు. గత ఏడాదితో పోల్చితే కృష్ణానదిలో నీటి నిల్వలు సంతృప్తికరంగా ఉన్నాయి. అంతేకాదు శ్రీశైలం జలాశయం నుంచి ఇతర బేసిన్‌లకు కూడా నీటిని ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతరంగా నీటిని తరలిస్తున్నది. నీరు పుష్కలంగా ఉండటం తో నీటి తరలింపు విషయంలో తెలంగాణ కూడా పెద్దగా వ్యతిరేకత తెలుపడంలేదు. గత ఏడాది నీటి కోసం శ్రీశైలం, నాగార్జున సాగర్ వద్ద ఇరు రాష్ట్రాలు గొడవపడ్డాయి. కానీ ఇప్పటికైతే ఆ పరిస్థితి లేదు. పులిచింతలలో స్థూల నిల్వ సామర్థ్యం 45.77టిఎంసిలు కాగా ప్రస్తుతం 35.29టిఎంసి ల నీరు అందులో వుంది. నాగార్జున సాగర్‌లో గరిష్టంగా 312.05 టిఎంసిలు నిలువ చేసుకోవచ్చు. అయితే అందులో 305.86 టిఎంసిలు అందులో వచ్చి చేరింది. శ్రీశైలం జలా శయంలో 215.81 టిఎంసిలు గరిష్ఠ నీటిని నిల్వచేసుకొనే సామర్థ్యం కలిగినా ప్రస్తుతం 204.35 టిఎంసిలు నీటిని నిల్వ ఉంది. జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులో 9.66 టిఎం సిల గరిష్ఠ నీటి పరిమాణానికి గాను 8.30 టిఎంసిల నీరు ఉంది. కర్ణాటకలో కూడా ఆలమట్టి, నారాయన్‌పూర్, ఉజ్జనితుంగభద్ర జలాశయాలు నిండాయి. ఉజ్జని నుంచి భీమా ఉపనది వరద ఇంకా కృష్ణానదిలోకి పూర్తిస్థాయిలో రావడం లేదు. ఫలితంగా కృష్ణా ప్రవాహం ఆశించిన మేరకు లేదు.

---

పశ్చిమ బెంగాల్

# సెగలు..పొగలు!

**ఎ.వి.వి ప్రసాద్**

నిప్పు ఒక చోట రగిలితే దాని పొగలు, సెగలు పలు చోట్లకు వ్యాపిస్తాయి. కొద్ది సేపటికి ఆ నిప్పు ఆరినా, పొగలు, సెగల ప్రభావం ఎక్కువకాలమే కనిపిస్తూంటుంది. బంగ్లాదేశ్‌లో రగిలిన సంక్షోభం కారణంగా మనదేశంలో పశ్చిమబెంగాల్, అసోం, జార్ఖండ్ మరికొన్ని ప్రాంతాలలో ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యం ఇదే. భారత్‌లోకి చొరబడితే అక్కడ ప్రశాంతంగా ఉండవచ్చని ఇరుగు పొరుగు దేశాల వారందరికి బాగా తెలుసు. బంగ్లాతో మన దేశానికి 4096 కి.మీా అంతర్జాతీయ సరిహద్దు ఉంది. ఆ దేశం ఏర్పాటుకు దోహదం చేయడంతో బంగ్లాదేశీయులకు భారత్‌పై మరింత మక్కువ ఎక్కువ. వీలైనప్పుడల్లా బెంగాల్‌లోనో, అసోంలోనో విహరించి వెళ్తూంటారు. ఇప్పుడు బంగ్లాలో సంక్షోభం ఏర్పడడంతో 'అక్రమవలసలు' పెరిగిపోయి ఆయా రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితులేర్పడ్డాయి. గత సోమవారం (5, ఆగస్టు) బంగ్లాలో తలెత్తిన సంక్షోభం అక్కడి హసీనా ప్రభుత్వాన్నే కూల్చివేసింది. దేశమంతా ఆందోళనల మంటల్లో చిక్కుకొంది. ప్రధానిగా ఉన్న బేగం హసీనా చివరికి పారిపోయివచ్చి భారత్‌లో తలదాచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నిజానికి అది హఠాత్తుగా చెలరేగిన సమస్య కాకపోవచ్చు. కానీ అధికార పీఠం అధిష్టించిన వారు సరైనమార్గంలో ఆలోచించకపోవడం, సరైన నిర్ణయాలు తీసుకొనకపోవడంతో విద్యార్థిలోకం ఆగ్రహావేశాలను చవి చూడవలసి వచ్చింది. రేగిన అరాచకానికి సాధారణ ప్రజలు వేల సంఖ్యలో నరకాన్ని అనుభవించారు. హసీనా భారత్‌కు చేరడంతో, శరణార్థులు కూడా అదే బాట పట్టారు. దీనితో సరిహద్దుల వద్ద తీవ్రఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. గత అయిదారు రోజులుగాబెంగాల్, అసోం, జార్ఖండ్‌లోనేగాక హైదరాబాద్ దాకా అవాంఛనీయ ఘటనలు అనేకం సంభవించాయి. గతంలో రోహింగ్యాల బెడదను ఎక్కువగా ఎదుర్కొనడంతో ఈ తాజా వలసలు అన్ని రాష్ట్రాలలో మరింత కలవరం కలిగించాయి. ఎవరు నిజమైన శరణార్థులో తెలియదు. వారి ముసుగులో ఉగ్రవాదులు చొరబడడం కూడా ఎక్కువైంది. ఒక్క బంగ్లా నుంచేగాక పొరుగునగల అఫ్ఘాన్ నుంచి కూడా గత రెండు మూడు రోజుల్లో చొరబాట్లు అధికమైనట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. అవసరం లేకపోయినా అఫ్ఘాన్ నుంచి చొరబాట్లు ఎక్కువయ్యాయంటే, వారుకచ్చితంగా మిలిటెంట్లేనని చెప్పవచ్చు. అందుకే బంగ్లా, అఫ్ఘాన్, పాక్ సరిహద్దులను పూర్తిగా సీల్ చేసినట్లు అధికారులు అంటున్నారు కానీచొరబాట్లు ఆగలేదనే తెలుస్తోంది. గత సోమవారం నుంచి గురువారం దాకా బంగ్లాలో హింసాకాండ నిర్నిరోధంగా సాగుతూనే ఉంది. హసీనాకు చెందిన అవామీలీగ్ నాయకులు, కార్యకర్తలపై దాడులు మరింత అధికమయ్యాయి. దాని ప్రభావం పశ్చిమ బెంగాల్‌లోను, ముఖ్యంగా కోల్‌కతా నగరంలోను



చొరబాట్లు

ఎక్కువగా కనిపించింది. కోల్‌కతాలోని అవామీలీగ్ మద్దతుదారులు, కొందరు కార్యకర్తల ఇళ్లపై జరిగిన దాడులు అటువంటివే. ప్రఖ్యాత జానపద కళాకారుడు రాహుల్ ఆనంద ఇంటిపై జరిగిన దాడితో చాలా మంది కళాకారులు కూడా ఆందోళన చెందారు. బంగ్లా విపక్ష నాయకురాలు బేగం ఖలీదాజియా గృహ నిర్బంధం నుండి విడుదలకావడంతో ఆమె అభిమానులు, హసీనా అభిమానుల మధ్య పెద్దఎత్తునే ఘర్షణలు చెలరేగాయి. కోల్‌కతాలో వాటిప్రభావం కూడా ఎక్కువే కనిపించింది. ముఖ్యంగా హిందువుల ఆలయాలకు భారీగా రక్షణ కల్పించవలసి వచ్చింది. ఢాకా నుంచి ఢిల్లీ, కోల్‌కతాకు తిరిగి వస్తున్న ప్రవాస భారతీయులను గుర్తించి వారిని స్వస్థానాలకు పంపడం అధికారులకు తలకుమించిన సమస్యగా మారింది. చాలామంది వద్ద తగిన గుర్తింపుకార్డులు లేవనీ, ఆ కారణంగా ఎవరు ప్రవాసులో, ఎవరు అక్రమ వలసదారులో తెలియడంలేదనీ అధికారులు అంటున్నారు. 'మీారు నా మాట వినకపోతే ఈఅధికారం నాకు అక్కరలే'దంటూ తాత్కాలిక ప్రభుత్వ సారధి మహ్మద్ యూనస్ దేశంలో యువతకు పిలుపునిచ్చినా పరిస్థితి ఇంకా పూర్తిఅదుపులోకి రాలేదనే తెలుస్తోంది. బంగ్లా నుంచి హైదరాబాద్‌కు కూడా పెద్దసంఖ్యలో ఆదేశీయులు తరలివస్తున్నారనే సమాచారంతో రాజధానిలోని పలు ప్రాంతాలలో నిఘాను బాగా పెంచారు. ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి అనుమానం వచ్చిన వారందరిని తనిఖీలు చేస్తున్నారు. ఈ అక్రమ వలసదారుల వల్ల స్థానికంగా ఎప్పటి నుంచో ఉన్న బంగ్లా దేశీయులు మరిన్ని కష్టాలను ఎదుర్కొంటున్నారు. పరిశ్రమలు, భవన నిర్మాణ రంగాలలో తాము అనేక సంవత్సరాలుగా హైదరాబాద్, మరికొన్ని చోట్ల కొనసాగుతూ స్థిరనివాసం ఏర్పరచుకొన్నామనీ, ఇప్పుడు కొత్తగా తలెత్తిన చొరబాటు సమస్య వల్ల తమకు ఉపాధికోల్పోయి నిలువనీడలేని పరిస్థితి ఏర్పడుతున్నదనీ వాపోతున్నారు. ఈసమస్యను ప్రభుత్వం, అధికారులు పట్టించుకొనకపోతే అనవసరంగా కొత్తసమస్యలు సృష్టించుకొన్నట్లవుతుంది. పోలీసు తనిఖీల బెడదతో చాలా మంది బంగ్లాదేశీయులు అజ్ఞాతంలోకి వెళ్తున్నారనీ, దానివల్ల వారిబంధువులు చిక్కులను ఎదుర్కొంటు న్నారనీ తెలుస్తోంది. అక్రమంగా చొరబడిన బంగ్లా దేశీయులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తిరు వనంతపురంలో ఎక్కువగా ఆశ్రయం పొందుతున్న ట్లు సమాచారం. బంగ్లాలో మైనారిటీల మీాద జరుగుతున్నదాడుల ప్రభావం కోల్‌కతా, అగర్తలా, గువాహతి, రాంచి తదితర ప్రాంతాలలో ఎక్కువగా కనిపిస్తోంది. బెంగాల్‌లోని జుల్పైగురి సరిహద్దుల వద్ద కొన్ని వందలు, వేలమంది బంగ్లా దేశీయులు గుమి కూడి తమను భారత్‌లోకి రానివ్వాలంటూ అధికారులతో ఘర్షణపడుతున్నారట. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా శాంతిభద్రతల సమస్య ఇప్పట్లో పరిష్కారం కాకపోవచ్చనే అభిప్రాయమే వినిపిస్తోంది. హసీనా నాయకత్వంలోని ప్రభుత్వం వైదొలగినా అసలు సమస్య అక్కడి విద్యార్థి సమూహంలో ఉన్నదనీ, వారి ఉపాధి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించనంత వరకు ఏదోఒక రూపంలో 'అశాంతి' పెల్లు బుకుతూనే ఉంటుందనీ అంటున్నారు. యూనస్ ప్రభుత్వం తొలుత దానిపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంది. మంట చల్లారితే పొగలు, సెగలు కూడా తగ్గిపోతాయి. చొరబాట్లు కూడా వాటంతటవే ఆగిపోతాయి. భారత్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో బంగ్లా కొత్త ప్రభుత్వానికి

---

ట్యునీషియా

# అధ్యక్ష పీఠంపై ఆధునిక 'నియంత'

**గన్ని మోహన్**

ఉత్తర ఆఫ్రికా దేశం అయిన ట్యునీషియాలో అధికార మార్పిడి వెంటవెంటనే జరిగిపోతోంది. అధ్యక్షుడి గుప్పిట్లో అధికారాలుండటంతో ప్రభుత్వ పెద్దలను స్వేచ్ఛగా మార్చివేస్తున్నారు. అధ్యక్షుడు కైస్ సైయిద్ ప్రస్తుత ప్రధానమంత్రి అహ్మద్ హచానిని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించి దేశంలో సంచలనం సృష్టించారు. కేవలం ఏడాదికాలం మాత్రమే పదవిలో ఉన్న హచానిని డిస్మిస్‌చేసి ప్రభుత్వంలో సాంఘిక వ్యవహారాల మంత్రిగా పని చేస్తున్న కామెల్ మద్దౌరిని ప్రధానిగా ప్రకటించారు. అంతకుముందు ప్రధానిగా ఉన్న నాజ్‌లా బౌడెన్ స్థానంలోనే మహ్మద్ హచానిని నియమించిన సైయిద్ హఠాత్తుగా ఆయన్ను కూడా డిస్మిస్‌చేసి మద్దౌరిని ఇప్పుడు గద్దెపైకి తెచ్చారు. నియంతృత్వానికి మారుపేరుగా కొనసాగుతున్న సైయిద్ తీరును ఇప్పుడు దేశంలో సర్వత్రా ఎండగడుతున్నారు. తనకు ఎదురులేదన్నట్లుగా రాజ్యాంగాన్ని సైతం పునర్‌నిర్వచించుకున్న సైయిద్ ఇప్పుడు తన రెండోసారి అధ్యక్ష ఎన్నిక కోసం తన అనుకూలురందరినీ అందలాలు ఎక్కిస్తున్నారు. ఈ హఠాత్పరిణామాలు, మార్పిడికి గల కారణాలను కూడా అధ్యక్షుడు వెల్లడించలేదు. దేశాధ్యక్షుడుగా సైయిద్ వచ్చిన తర్వాత ఆరో ప్రధానిగా మద్దౌరి వచ్చారు. వాస్తవానికి వచ్చే అక్టోబరులోనే దేశ అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. తాను రెండోసారి అధ్యక్ష బరిలోకి దిగుతానని ప్రకటించిన సైయిద్ అందుకు అనుగుణంగా తనపావులు కదుపుతున్నాడని, అందుకే ఈ మార్పులని దేశ ప్రజలు భావిస్తున్నారు. ప్రతిపక్ష నేతలను జైళ్లలో కుక్కారు. నిరసనలను అణిచివేసారు. ప్రతికూల కథనాలు రాసిన జర్నలిస్టులు, సంపాదకులను కూడా జైళ్లలోకి నెట్టేసిన అధ్యక్షుడు కైస్ తన నిరంకుశ వైఖరితోనే ఐదేళ్లకాలం నెట్టుకొచ్చారు. తిరిగి రెండోసారి కూడా ఎన్నికయ్యేందుకు శతవిధాల పథక రచనలు చేస్తున్న సైయిద్ ఇప్పుడు హఠాత్తుగా ప్రధానిని మార్చివేసి తన కేబినెట్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ మంత్రిని ప్రధానిగా నియమించడం వెనుక ఆంతర్యం కేవలం తనకువ్యతిరేకత కనిపించకూడదన్న లక్ష్యమే కనిపిస్తోంది. ఇప్పటికే దేశం మొత్తం సామాజిక అసంతృప్తి పెరిగిపోయింది. అసమానతలు పెచ్చుమీరడంతోపాటు ఆర్థిక సమస్యలు సవాళ్లుకూడా ఉన్నాయి. ద్రవ్యోల్బణం శరవేగంతో పెరుగుతూపోతోంది. ప్రపంచ దేశాల్లోనే ఎక్కడాలేని విధంగా నిరుద్యోగం ఏటికేడాది పెరిగిపోతూ ప్రభుత్వాధినేతలను వెక్కిరిస్తోంది అలాగే ప్రభుత్వం ప్రతిపక్షాలమధ్య ఉన్న సంబంధాలు కూడా మరింత సమస్యాత్మకంగా మారాయి. ప్రతిపక్షంలోని కీలకనేతలందరూ ఇప్పుడు జైళ్లలో ఉన్నారు. వారిలో కొందరు



కైస్ సైయిద్

అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసే సత్తాఉన్నవారుకూడా లేకపోలేదు. అంతేకాకుండా మరికొందరిని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం వేటు వేసినవారు కూడా ఉన్నా రు. 2011 అరబ్ తిరుగుబాట్లనుంచి అవతరించిన అత్యంత ప్రగతిశీల ప్రజాస్వామ్య దేశంగా అభినందనలు అందుకున్న ఈదేశం ఇప్పుడు మళ్లీ కల్లోలం బారిన పడుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు 66ఏళ్ల పూర్వ పు న్యాయవిద్య ఆచార్యుడు కైస్ సైయిద్ 2019లో అధికారంలోకి వచ్చారు. ట్యూనీషియాను మరింతప్రగతిశీల దేశంగా మారుస్తానన్న హామీ తో పగ్గాలుచేపట్టారు. కానీ రానురాను ఆయనపై వ్యతిరేకత పతాకస్థాయికి చేరిపోయింది. విద్యుత్ కొరత, తాగునీటి కొరతలు తీవ్రస్థాయికి చేరి ఆయనపై వ్యతిరేకతను మరింత పెంచాయి. పార్లమెంటును రద్దుచేసి రాజ్యాంగాన్ని తిరగరాసి కొత్త రాజ్యాంగం తనకు అనుకూలంగా మలుచుకున్నారు. తన అధికారానికి ఢోకాలేకుండా కొత్తరాజ్యాంగంలో తనకు మాత్రమే అధికారాలుండేలా చేసుకోగలిగారు. కొత్త రాజ్యాంగం ప్రకారం దేశ అధ్యక్షుడు ఏకపక్షంగా ప్రధాన మంత్రి లేదా మొత్తం కేబినెట్‌ను రద్దుచేసి కొత్త కేబినెట్, కొత్తప్రధాన మంత్రిని నియమించుకోవచ్చు. 2014లో ఉన్న రాజ్యాంగం స్థానే 2022లో ఆయన తెచ్చిన కొత్త రాజ్యాంగంతో ఇప్పుడు సైయిద్ ట్యునీషియాలో అన్నీ తానే అన్నట్లుగా చేసుకోగలిగారు. గత రాజ్యాంగంలో ప్రభుత్వం ఏర్పాటుకు పార్లమెంటుకు మాత్రమే విస్తృత అధికారాలు కల్పిస్తే వాటిని మార్చి కేవలం అధ్యక్షుడికి మాత్రమే ఆ అధికారాలు ఉండేవిధంగా ప్రస్తుత అధ్యక్షుడు రూపకల్పన చేసుకోగలిగారు. అందుకు అనుగుణంగానే పోటీయే లేకుండా ఉండేందుకు వ్యూహాలు అమలు చేసాడు. ఎన్నాహ్‌దా రాజకీయ పార్టీనేత ప్రతిపక్ష కీలక నేత రాచెడ్ ఘన్నౌచిని జైలుకు పంపించాడు. న్యాయవాది అబిర్ మౌస్సీని గత ఏడాది అరెస్టు చేసారు. ఎన్నికల ప్రక్రియను విమర్శించారని సైబర్ నేరం కింద ఆయన్ను అరెస్టు చేసారు. సైయిద్ విమర్శకులు అనేకులు ఇప్పుడు కటకటాల ఊసలు లెక్కిస్తున్నారు. దేశంలో పెరిగిపోతున్న వ్యతిరేకతను బుజ్జగించే ప్రయత్నాలు ఒక పక్కచేస్తూనే మరోవైపు తాను రెండోసారి ఎన్నికయ్యేందుకు మార్గం సులువు చేసుకోవాలన్న లక్ష్యంతో తన వ్యతిరేకు లందరినీ జైళ్లకు పంపిస్తున్న సైయిద్ రెండోసారి పదవిలోకి రావడం కష్టమేనన్న భావన దేశవ్యాప్తంగా ఇప్పుడు మారుమోగుతోంది. 1.64 లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యం ఉన్న ఈ దేశంలో జనాభా కూడా తక్కువే. 1,17,08,370 మంది జనాభా. 99శాతం సున్నీ ఇస్లామ్ మతం ఎక్కువ ప్రాబల్యంలో ఉంది. క్రైస్తవులు, జ్యూష్‌లు, షియా ముస్లింలు, బహైస్ ఇతర తెగలుగా కొనసాగుతున్నా సున్నీ ముస్లింల ప్రాబల్యమే అధికం. తీవ్రస్థాయి నియంతృత్వంతో కొనసాగుతున్న ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పాలన పగ్గాలు చేపట్టడం కూడా కష్టమేనని చెపుతున్న క్రమంలో వచ్చే అక్టోబరులో జరిగే ఎన్నికలు ఇప్పుడు కైస్ సైయిద్‌కు కీలకం అయ్యాయి. అయితే అణిచివేతల క్రమంలో ఆయనపై పెరుగుతున్న అసమ్మతి, వ్యతిరేకతను ఆయన పట్టించుకోకపోతే రెండోసారి అధ్యక్ష పీఠం గగనమేనని ఆయన వైఖరే స్పష్టం చేస్తోంది.

---

# మద్య నిషేధంతోనే భవితకు భరోసా!



మన్నారం నాగరాజు

మద్యం మత్తులో యువత చిత్తవుతున్నది. చిన్న వయసులోనే భర్త దూరమైన వారెందరో. తాగు, ఊగు, జోగు, సావు అన్నట్టు గత ప్రభుత్వ హయాంలో సాగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తదో! మద్యాన్ని ఎలా అరికడుతుందో వేచిచూడాల్సి ఉన్నది. మత్తు పదార్థాల వినియోగాన్ని నిరుత్సాహపరుస్తూ, ఆరోగ్య భారతావనికి బాటలు పరవడం పాలకుల విద్యుక్తధర్మంగా 47వ రాజ్యాంగ అధికారణ నిర్దేశిస్తోంది. దాన్నితుంగలో తొక్కుతూ ఊరూవాడా మద్యపుటేర్లను గత ప్రభుత్వం పారించింది. సర్కారీ విధానాలతో సామాజిక సంక్షోభం కమ్ముకుంటోంది. దేశవ్యాప్తంగా లక్షల కుటుంబాలను పేదరికంలోకి నెట్టి దరిద్రపు ఊబిలోకి నెట్టుకుపోతోంది. తండ్రుల హఠాన్మరణంతోకుటుంబ పోషణభారాన్ని తలకెత్తుకుంటున్న పిల్లలు అనివార్యంగా దూరమవుతున్నారు. వారిలో అత్యధికులు క్రమేణా మత్తుకు బానిసలుగా మారి చదువులకు దూరమవుతున్నారు. పరిధులు దాటిన సురాసేవనంతో తీవ్ర అనారోగ్యంపాలైకట్టుకున్న భార్యలు, కడుపున పుట్టిన బిడ్డలను అనాథలుగా మిగిల్చి యుక్తవయసులోనే కన్నుమూస్తున్నారు. మద్యం కారణంగా భారత్‌లో సంవత్సరానికి 2.60లక్షల ప్రాణాలు అర్థాంతరంగా కడతేరిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2018లో ప్రకటించింది. ఆ మహమ్మారితో వచ్చేరోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు వంటివాటితో భారతదేశంలో యేటా అయిదులక్షల మందికి పైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధిభార (జీబీడీఆర్) నివేదికలో లోగడ లెక్కకట్టింది. సమాజ శ్రేయస్సుకు హానికరమైన మద్యం క్రయవిక్రయాలు నూరుశాతం అనర్థమైనవని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. ఆ హితోక్తిని పెడచెవిన పెడుతూ ప్రత్యేక విధానాలు, సృజనాత్మక పద్ధతులతో అనైతిక వ్యాపారాన్ని జోరుగా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యభావనకు సమాధి కడుతున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే ఇదిచేస్తాం, అది చేస్తాం అని చెబుతున్న రాజకీయపార్టీలు, లిక్కర్ ప్రవాహాన్ని అరికడతామని మాత్రం చెప్పడంలేదు. విచ్చలవిడి లిక్కర్ అమ్మకాల వల్ల రాష్ట్రంలో లక్షల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. వేల మంది మహిళలు, చిన్న వయసులోనే వితంతువులుగా మారుతున్నారు. పిల్లలను పెంచడానికి అష్టకష్టాలు పడుతున్నారు. లిక్కర్ను ఆదాయ మార్గంగా మాత్రమే చూస్తున్న గత ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోవడం లేదని ఇన్నేళ్లుగా ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. మద్యం అమ్మకాలను పెంచుకోవడానికి ఎక్సైజ్ అధికారులకు టార్గెట్లు పెట్టి ప్రభుత్వం పనిచేయిస్తోందని ఆరోపించాయి. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలోనూ మద్యం ఏరులైపారుతోంది. ఎన్నికల్లో గెలిస్తే మహిళలకు నెలకు రూ.2,500ఇస్తామని ఓపార్టీ, రూ.3వేల చొప్పున ఇస్తామని మరో పార్టీ హామీ ఇచ్చాయి. కానీ తమ పార్టీలు అధికారంలోకి వస్తే లిక్కర్‌ను కట్టడి చేస్తామని మాత్రం ఏ పార్టీ చెప్పలేదు. ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే బెల్టుషాపులను అరికడతామని చెబుతోంది. అయితే మద్యం షాపులను తగ్గిస్తామని, తాగుడు అలవాటును మాన్పించే చర్యలు తీసుకుంటామని ఆ పార్టీ కూడా చెప్పడం లేదు. ఈ పదేళ్లలో మన రాష్ట్రంలో మద్యం అమ్మకాలు అతిభారీగా పెరిగిపోయాయి. సగటున ప్రతి రెండు గ్రామాలకు ఒక వైన్ షాపు ఉంది. వీటికి అనుబంధంగా ప్రతి గ్రామానికి రెండు, మూడు బెల్టుషాపులు నడుస్తున్నాయి. ఈ విచ్చలవిడి అమ్మకాలతో లక్షల మంది మద్యానికి బానిసలయ్యారు. తాగి తాగి రోగాలబారిన పడి, ట్రీట్‌మెంట్ కోసం ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడుతున్నారు. అనారోగ్యంతో, యాక్సిడెంట్లతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ తాగుడు వ్యవహారంతో వేల కుటుంబాలు పేదరికంలోకి వెళ్తున్నాయి. తాగుడుకు అలవాటుపడిన వ్యక్తులు పనిచేయడానికి కూడా బద్దకిస్తున్నారు. మద్యం కొనడానికి డబ్బుల కోసం తల్లిదండ్రులను, భార్యా పిల్లలను వేధిస్తున్నారు. ఈవేధింపులు తట్టుకోలేక తల్లిదండ్రులే తమ బిడ్డలను హత్య చేసిన ఘటనలు రాష్ట్రంలో అనేకం జరిగాయి. తాగుబోతు భర్తను భార్య



చంపడం, తాగివేధిస్తున్న తండ్రిని కొడుకులు, బిడ్డలు చంపడం వంటి అనేక ఉదాహరణలున్నాయి. వీటన్నింటిని పట్టించుకోకుండా మద్యాన్ని ఆదాయ మార్గంగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. తెలంగాణ ఏర్పడినప్పుడు యేడాదికి రూ.10వేల కోట్లుగా ఉన్న లిక్కర్ రెవెన్యూ, ఇప్పుడు రూ. 35వేల కోట్లు దాటింది. ఇక గత ప్రభుత్వంలో మద్యం అమ్మిన విధానం దాదాపు అక్షరాలా రూ. 2,04,547 లక్షల కోట్లు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ వినియోగం, అక్రమ రవాణాలను అరికట్టేందుకంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ధరలను తగ్గించిన దరిమిలా విక్రయాలు ఇరవై శాతం ఎగబాకినట్లు కథనాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా 15యేళ్లకు పైబడిన స్త్రీ, పురుషుల్లో 20శాతం దాకా మద్యానికి బానిసలైనట్లు నిర్ధారిస్తున్న అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఫలితాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాగుడుతో కుటుంబాల వైద్యవ్యయభారం ఇబ్బడిముబ్బడై, ఉత్పాదకత కోసుకుపోయి 2011-50 మధ్య ఇండియా రూ.97.89 లక్షల కోట్లను కోల్పోనుందని అంతర్జాతీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో చిన్న వయసులోనే తోడును కోల్పోయి మహిళలు దిక్కులేనివారవుతున్నారు. కుటుంబ పోషణకు అష్టకష్టాలు పడుతున్నారు. గత కొన్నేళ్ల నుంచి చూస్తే లిక్కర్ మత్తులో, యాక్సిడెంట్లలోనే చాలా మంది మహిళల భర్తలు చనిపోయారు. విడో పింఛన్ల లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం15.5 లక్షల వితంతువులు ఉండగా అందులో 1,06,641 మంది 35 యేళ్లలోపు వాళ్లే ఉన్నారు. 40యేళ్లలోపు వాళ్లు 2.5 లక్షల మంది వరకు ఉన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్ల కంటే వితంతుపింఛన్లే ఎక్కువ ఇస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. లిక్కర్ను కంట్రోల్ చేయాల్సిన ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తున్నది. బీఆర్‌ఎస్ పాలనలో గల్లీగల్లీకి వైన్స్, బెల్ట్ షాపులు తెరిచి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మహిళలు ఆనాడు మండిపడ్డారు. తాగుడుకు బానిసై కొందరు, మద్యంమత్తులో బండ్లు నడిపి యాక్సిడెంట్లపాలైఇంకొందరు చనిపోతున్నారని వాళ్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో 40యేళ్లలోపు పెండ్లయిన మగవాళ్ల మరణాలకుప్రధాన కారణాలు లిక్కర్, యాక్సిడెంట్లు, సూసైడ్లు కనిపిస్తున్నాయి. 35శాతం మంది తాగుడుకు బానిసై, ఇతర మత్తుపదార్థాలకు బానిసై చనిపోతుండగా 45శాతం మంది అనారోగ్య కారణాలు, ఆత్మహత్యలతో కన్నుమూస్తున్నారు. మరో 20 శాతంమంది రోడ్డు యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోతున్నారని క్రైంరికార్డ్స్ చెప్తున్నాయి. ఇందులో లిక్కర్‌ను యాక్సిడెంట్లను కంట్రోల్ చేయాల్సిన గత సర్కారు ఆ బాధ్యతను గాలికి వదిలేసింది. యాక్సిడెంట్ల కంట్రోలు పోలీసులు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితంకనిపించట్లేదు. రాష్ట్రంలో 2020లో 16,898 యాక్సిడెంట్లలో 6,033 మందిచనిపోతే, గతేడాది19.248 యాక్సిడెంట్లలో 6,690మంది కన్నుమూశారు. చనిపోతున్న వాళ్లలో 50 శాతానికిపైగా 20నుంచి40 యేళ్ల మధ్య వయస్సున్నవాళ్లు ఉన్నారు. 50నుంచి 60శాతం యాక్సిడెంట్లకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లే కారణమని పోలీసు ఇన్వెస్టిగేషన్‌లో తేలుతున్నా గత సర్కారుమాత్రం లిక్కర్ కంట్రోల్‌కు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గతప్రభుత్వం 2020లో రోజుకు రూ. 74కోట్ల లిక్కర్ అమ్మితే 2021లో అది రూ.82 కోట్లకు చేరింది. లిక్కర్ ద్వారానే సర్కారు గతేడాది రూ.30వేలకోట్లు సంపాదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం సర్కారు ఇస్తున్న వృద్ధాప్య పింఛన్ల కంటే వితంతు పింఛన్లే ఎక్కువ ఉంటున్నాయి. 12.05 లక్షల మందికి వృద్ధాప్య పింఛన్లు ఇస్తుండగా 14.50 లక్షల మంది వితంతు పింఛన్లు తీసుకుంటున్నారు. వీరిలో 50 ఏళ్లలోపు వయస్సుఉన్న వితంతువులు ఏకంగా ఐదు లక్షల 68వేల 563 మందిఉన్నారు. గతంలో కొత్తగా 1,59,482 మంది వితంతు పింఛన్ల కోసం అప్లయ్ చేసుకున్నారు. గత ప్రభుత్వం మూడేళ్లుగా ఎవరికీ కొత్త పింఛన్లు ఇవ్వకపోవడంతో వీరంతా ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారు. ఇక చిన్న వయస్సులో భర్తలను కోల్పోయిన పేదవితంతు కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంటోంది. వైన్ బెల్టు షాపులు తెరిచి ఆదాయమే పరమావదిగా చూసుకున్న గత సర్కారును మహిళలు రెస్ట్ తీసుకోమని ఇంటికి పంపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ ఎత్తివేసి మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మకుండా నియంత్రణ పాటిస్తేనే ఆడపిల్లల బతుకులు బాగుపడతాయని భరోసా

11-8pg5exP.qxd:11-8pg5exP.qxd 1/1/02 6:05 AM Page 1



# కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తాం



## అందుకు అనువైన వాతావరణం ఏర్పడింది..

## కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్‌కుమార్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** జమ్ముకాశ్మీర్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. భద్రతా సమీక్ష బలగాల అవసరాలపై ఆయన అన్నివర్గాలతోను సమీక్షలు చేసారు. కేంద్రపాలితప్రాంతంలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని జమ్ముకాశ్మీర్ అధికారులు మాకు చెప్పారని, భద్రతా సవాళ్లు మిగిలి ఉన్నాయన్నారు. ఏశక్తికూడా ఎన్నికలను నిర్వహించకుండా మమ్మల్ని ఆపలేదని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో రెండురోజుల బసలో సిఇసి, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పర్యటించి తొమ్మిది రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీసు, పౌరమరియుభద్రతా అధికారులను కలిసారు. జమ్ముకాశ్మీర్ జూన్ 2018 నుంచి రాష్ట్రపతి పాలనలో ఉంది. రాష్ట్రంలో చివరి సారిగా 2014లో ఎన్నికలు జరిగాయి. సుప్రీం కోర్టు గడువు సెప్టెంబరు 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని, ఢిల్లీలో బలగాల లభ్యతపై సమీక్ష నిర్వహించి గడువును కూడా పరిగణన లోనికి తీసుకుంటామని రాజీవ్‌కుమార్‌చెప్పారు. ఇటీవలి జమ్ముకాశ్మీర్ లోక్‌సభ ఎన్నికల్లో రికార్డుస్థాయిలో పోలింగ్ నమోదయిందని, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పెద్ద ఎత్తున పోలింగ్ వచ్చే అవకాశం ఉందని సిఇసి చెప్పారు. ఉగ్రదాడుల ప్రభావం ఎన్నికలపై ఎంతమాత్రం ఉండదని కుమార్ అన్నారు.

మా బలగాలు, పరిపాలన ఎలాంటిపరిస్థితినైనా ఎదుర్కొనగల సామర్థ్యంతో ఉన్నాయని ప్రజాస్వామ్య పతాకంఎదుగుతూనే ఉంటుందని ఇంకా పెద్దదిగా మారుతూనే ఉంటుందన్నారు. చివరినిమిషంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉండదని, ర్యాలీలునిర్వహించేందుకు పార్టీలకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకో కూడదని అయన అన్నారు. 370వ అధికరణం రద్దు డౌన్‌గ్రేడ్‌తర్వాత గతంలోని జమ్ముకాశ్మీం 'రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించారు. ఆతర్వాత ఇదే మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికలు అని చెపాలి. ఈసారి ఎన్నికల్లో భారీ స్థాయిలో పోలింగ్ జరుగుతుందనిఎన్నికల సంఘం కమిషనర్లు ధీమా వ్యక్తంచేసారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో జమ్ముకాశ్మీర్‌లో రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదుకావడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటింగ్ వచ్చే అవకాశంఉందని సిఇసి తెలిపింది. అంతర్గత లేదా బాహ్యాశక్తులు అసెంబ్లీ ఎన్నికలకు విఘాతం కలిగిస్తాయని భావిస్తే అది తప్పు అని కుమార్‌అన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రజలు విధ్వంసక శక్తులకు తగిన స్పందన ఇస్తారని ఎన్నికల్లో అధిక సంఖ్యలో పాల్గొంటారనిమేం ఖచ్చితంగా భావిస్తున్నామని అన్ని పార్టీలకు కూడా ఇదే సూచనలుచేసినట్లు సిఇసి అన్నారు. అప్పటి కప్పుడు పోలింగ్‌కేంద్రాల ఏర్పాటు ఉండదని, ర్యాలీలు నిర్వహించేందుకు ఇచ్చిన అనుమతులు ఉప సంహరించుకోకూడదని వాతావరణం ఇపుడు అక్కడ ఉందని రాజీవ్‌కుమార్ అన్నారు.



# గాజాలో ఇజ్రాయెల్ దాడి

## 100 మందికి పైగా మృతి!

**గాజా,ఆగస్టు 10:** గాజాలో ఓ పాఠశాలపై ఇజ్రాయెల్ మరోసారి దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ ,హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడులు జరిగే ప్రమాదం పొంచి ఉండడంతో.. పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్రంగా మారాయి. ఈ సమయంలో కూడా గాజాపై ఇజ్రయెల్ దాడులు కొనసాగిస్తోంది. తాజాగా తూర్పుగాజాలోని ఓ పాఠశాలలో తలదాచుకుంటున్న వారిపై ఇజ్రాయెల్ దాడి చేసింది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గాజాలో నిరాశ్రులు తలదాచుకుంటున్న ఓ పాఠశాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఈ దాడిలో దాదాపు వందమందికి పైగా మరణించగా, పలుమార్లు గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గతవారం గాజాలోని మూడు పాఠశాలలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది.ఇటీవల ఓ పాఠశాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 30 మంది మరణించగా పలువురు గాయలపాలయ్యారు. ఆగస్టు 1న దలాల్ ఆల్ -ముఘ్రాబీ స్కూల్‌పై చేసిన దాడుల్లో 15 మంది మరణించారు. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో.. అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకు పడుతున్న సంగతి తెలిసిందే.

ఈ యుద్ధంలో ఇప్పటి వరకు గాజాలో 40, 000 మందికిపైగా పాలస్తీనీయులు మరణించారు. ఇటీవల జరిగిన హమాస్, హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యల నేపథ్యంలో పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. హమాస్‌ను భూస్థాపితం చేస్తామంటూ ఇజ్రాయెల్ గాజాపై బాంబుల వర్షం కురిపిస్తోంది. వాటి ధాటికి అక్కడి భవనాలు, పాఠశాలలు ఆసుపత్రులు, తాగునీటి వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు దాదాపు 40 వేల మంది పాలస్తీనీయులు మృతిచెందినట్లు స్థానిక ఆరోగ్యశాఖ వెల్లడించింది.



# కేబినెట్ కార్యదర్శిగా సోమనాథన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** కేంద్రకేబినెట్ కొత్త కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి టివి సోమనాథన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఆర్థిక శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 1987 బ్యాచ్ తమిళనాడు కేడర్ ఐఎఎస్ అధికారి ప్రస్తుతం పనిచేస్తున్న రాజీవ గౌబా స్థానంలో నియామకం జరిగింది. ఈ పోస్టులో ఆయన రెండేళ్లపాటు కొనసాగుతారు. ఆగస్టు 30వ తేదీనుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని కేబినెట్‌నియామకాల కమిటీ ప్రకటించింది. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటనను కూడా విడుదలచేసారు. ఇప్పటివరకూ పనిచేసిన రాజీవ్‌గౌబా ఈ పోస్టులో ఐదేళ్లపాటు కొనసాగారు. ఇక కొత్త కార్యదర్శిగా టివి సోమనాథన్ బాధ్యతలు స్వీకరిస్తారు. కేంద్రమంత్రిత్వశాఖల్లో అందరికంటే సీనియర్ అధికారిగా పేరున్న సోమనాథన్‌ను నియమించాలని కేబినెట్ నియామకాల కమిటీ భావించింది. కార్పొరేట్ వ్యవహారాల శాఖలో ఆయన జాయింట్ సెక్రటరీగా 2015నుంచి 2017 వరకూ పనిచేసారు. ఆర్థిక విధివిధానాల అమలు విభాగానికి సంబంధించి సోమనాథన్‌ప్రధాన మంత్రి కార్యాలయంలోకూడాపనిచేసారు. ప్రభుత్వ ఉద్యోగులకు నిర్దేశించిన పెన్షన్ వ్యవస్థ సమీక్ష కమిటీకి ఆయన ఛైర్మన్‌గా ఉన్నారు. ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్‌చేసిన సోమనాథన్ సర్టిఫైడ్ ఛార్టెడ్ అకౌంటెంట్, కాస్ట్ అకౌంటెంట్, కంపెనీ సెక్రటరీ. సుమారు 80కిపైగా పరిశోధనా పత్రాలు రాసారు.

# 17 నెలల తర్వాత ఇంట్లో టీ

## మనీష్ సిసోడియా తొలి పోస్టు!



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 :** భారతీయులందరికీ రాజ్యాంగం స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిదని ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోడియా అన్నారు.మనీ లాండరింగ్‌తో ముడిపడిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా 17 నెలల తర్వాత సతీమణితో కలిసి టీ తాగుతున్న చిత్రాన్ని షేర్ చేశారు.'17నెలలకు లభించిన స్వేచ్ఛ తర్వాత ఉదయం ఇంట్లో టీ తాగుతున్నాను. భారతీయులందరికీ స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించింది. ప్రతిఒక్కరితో కలిసి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే హక్కును ఆ దేవుడు మనందరికీ ఇచ్చాడు అని పోస్టుపెట్టారు. మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సిబిఐ అధికారులు అప్పటి ఢిల్లీ ఉపముఖ్య మంత్రి మనీశ్ సిసోడియాను అరెస్టు చేయగా, ఆ తర్వాత కొన్ని రోజులకు ఇడి కూడా కస్టడీలోకి తీసుకుంది. అరెస్టయిన రెండు రోజుల తర్వాత ఉపముఖ్యమంత్రి పదవికి సిసోడియా రాజీనామా చేశారు. అప్పటినుంచి 17 నెలలకు పైగా జైల్లో ఉన్నారు. ఆయన బెయిల్ అభ్యర్థనలు పలుమార్లు తిరస్కరణకు గురికావడం సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

ఏ నిందితుడిని కాల పరిమితి లేకుండా జైలులో ఉంచడం సరికాదు. అలా కాదంటే ఆ వ్యక్తి లేకపోయినా.. ఒక పరిమితి దాటిన ఆ వ్యక్తిని జైల్లో ఉంచడం సరికాదు.అలా కాదంటే ఆ వ్యక్తి హక్కులను హరించడమే అవుతుంది. బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవడం,ఉపశమనం పొందడం నిందితుల హక్కు అని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది. మనీష్ సిసిడియా సమాజంలో బలమైన సంబంధాలు ఉన్న వ్యక్తి అని, ఆయన విదేశా లకు పారిపోయే అవకాశమే లేదని అభిప్రా యపడింది. సిసోడియా బెయిల్ అభ్యర్థను తోసి పుచ్చుతూ మే21న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది.అలాగే కొన్ని షరతులు విధించింది. తన పాస్ పోర్టు ట్రయల్ కోర్టుకు అప్పగించాలని, సాక్షులను ప్రభావితం చేయకూ దదని ఆదేశించింది. ప్రతి సోమవారం, గురు వారం ఉదయం దర్యాప్తు అధికారిఎదుట హాజరుకావాలని స్పష్టంచేసింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం వల్లే తాను బెయిల్‌పై రాగలిగాని సిసోడియా అన్నారు. ఇదే జైలులో ఉన్న ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ కూడా త్వరలోనే విడుదలవుతారనే ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై బిజెపి స్పందంచింది. బెయిల్ వచ్చిందని మరీ ఆనంద పడొద్దని కౌంటర్ ఇచ్చింది. బెయిల్ వచ్చినంత మాత్రాన.. కేసునుంచి విముక్తి లభించనట్లు కాదు. ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. దీనిపై దర్యాప్తు జరుగుతోంద్ధి అని వ్యాఖ్యానించింది.

# నలుగురు ఉగ్రవాదుల రేఖాచిత్రాలు విడుదల



## మూడు ఉగ్రదాడుల్లో వీరి ప్రమేయం

**జమ్ము, ఆగస్టు 10:** జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలోని ఎగువ కొండప్రాంతాల్లో మట్టి ఇళ్లలో నక్కి ఉన్నట్లు భావిస్తున్న నలుగురు ఉగ్రవాదుల స్కెచ్‌లను పోలీసులు విడుదలచేసారు. వీరందరిపైనా 20 లక్షల రివార్డును కూడా ప్రకటించారు. వీరి కదలికలు తెలిసిన వ్యక్తులు వెంటనే సమాచారం ఇవ్వాలని వారి ఆచూకీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని అధికారులు ప్రకటించారు. గతజులై నెల 8వ తేదీ కతువా జిల్లాలోని మారమూల అటవీ ప్రాంతం మాచెదిలో ఆర్మీ పెట్రోలు వాహనంపై దాడిచేసారు. ఫలితంగా ఐదుగురు సైనికులు చనిపోయారు. వారిలో జూనియర్‌కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు.

జైషేముహ్మద్ గ్రూప్‌కు అనుబంధంగా పనిచేస్తున్న షాడోగ్రూప్ కాశ్మీర్ టైగర్స్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అధికా రులు గుర్తించారు. ఈ గ్రూప్‌సాయంతోనేజైషే ఉగ్రవాదులు భారత భూభాగంలోకి ప్రవేశిస్తు న్నట్లు కూడా నిర్ధారణ అయింది. దీనితో పోలీ సులు ఈ నలుగురు ఉగ్రవాదుల రేఖా చిత్రా లను విడుదలచేసారు. మల్హార్, బని, సియోజ్ దర్ అడవుల్లోని మట్టి ఇళ్లల్లో వీరు ఉంటున్నట్లు కూడా వెల్లడించారు. ప్రతి ఒక్కరిపైనా ఐదు లక్షల రివార్డు ఉందని ప్రకటించారు. నిర్దిష్టమైన సమాచారం ఇచ్చిన వారికి ఈ నగదు పురస్కారం అందచేస్తామనికతువా పోలీసులు తెలిపారు.

కతువా జిల్లాపరిస్థితి ఇలా ఉంటే దోడా జిల్లాలో గత జులై 15న దేశా అటవీప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో నలుగురు కెప్టెన్‌తో సహా నలుగురు ఆర్మీ సిబ్బంది చనిపోయారు. అంతకుముందు జూన్ తొమ్మిదో తేదీ తొమ్మిది మంది ప్రయాణీకులు, ఏడుగురుయాత్రీకులు ఉగ్రమూకల దాడిలో చనిపోయారు. రియాసీ జిల్లాలో శివఖోరి దేవాలయంనుంచి తిరిగిస్తున్న బృందంపై ఉగ్రమూకలు కాల్పులుజరిపాయి. ఈ ఉగ్రవాదులే ఆ దాడుల్లోకూడా పాల్గొన్నట్లు భద్రతా దళాలు అనుమానించాయి. అందువల్లనే వీరి నిర్మూలనకోసం భద్రతా బలగాలు సమాయత్తం అయ్యాయి.

# ప్రజల తరఫున మరింత దృఢంగా పోరాడుతా



## హేమంత్ సోరెన్

**రాంచీ, ఆగస్టు 10:** దేశంలో ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు వ్యతిరేకంగా మరింత దృఢంగా పోరాడుతానని ఝార్ఖండ్ ముఖ్య మంత్రి హేమంత్ సొరెన్ పేర్కొన్నారు.తన పుట్టినరోజును పురస్కరించుకొని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. తాను జైలు నుంచి విడుదలయ్యే సమయంలో ఆయన చేతిపై వేసిన ఖైదీ గుర్తు పొటోను ఎక్స్‌లో పోస్టుచేసారు. దానిని ప్రస్తుతం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు చిహ్నంగా అభివర్ణించారు. ఈ రోజు నా పుట్టిన రోజు. ఇటీవల జైలునుంచి విడుదలైనప్పుడు నాపై వేసిన ఈ గుర్తు నాది మాత్రమే కాదు.దేశ ప్రజలందరిది. ప్రస్తుతం మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇది చిహ్నం. ఎలాంటి ఫిర్యాదులు, సాక్ష్యాధారాలు లేకుండా ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని 150 రోజులు జైల్లో ఉంచారు. ఇక సామాన్య గిరిజనులు, దళితులు, అణగారిన వర్గాల ప్రజల విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తారో అర్థమవుతోంది' అని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి అన్ని వర్గాల ప్రజల సమస్యల హక్కుల కోసం పోరాడాలని మరింత ధ్రుఢంగా సంకల్పించుకున్నట్లు సొరెన్ తెలిపారు. కులం, మతం, రంగు వస్త్రధారణ వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల తరఫున పోరాడుతానని తెలిపారు. అందరికీ సమ న్యాయం, హక్కులు ఉండే సమాజాన్ని నిర్మించుకుందామని ప్రజలకు పిలుపు నిచ్చారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఝార్ఖండ్ ముక్తిమోర్చ కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సొరెన్ ఈ ఏడాది జనవరి 31న ఈడీ అధికారులు అరెస్టు చేసినసంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఈ సమయంలో జేఎంఎం పార్టీ నేత చంపయీ సొరెన్ సీఎంగా భాధ్యతలు చేపట్టారు. కాగా జూన్ 28న ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. 5 నెలల రతర్వాత జులై 4న ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు.

# బ్రెజిల్‌లో కూలిన విమానం

## 62 మంది దుర్మరణం

**బ్రెసిలియా, ఆగస్టు 10:** బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో 62 మంది దుర్మరణం చెందారు. వోపాస్ లిన్హాస్ ఏరియాస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం పరన రాష్ట్రంలోని కాస్కవెల్ నుంచి సావోపాలోలోని గువారుల్హోస్ వెళ్తున్నది. ఈ క్రమంలో విన్హెడో పట్టణంలో విమానం కుప్పకూలిపోయింది. విమానం 58 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారని.. అంతా మరణించారని అధికారులు వెల్లడించారు. విమానం ఓ ఇంటిపై కూలిపోయిందని, అయితే నివాసితులు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ప్రమాద ఘటనపై అధ్యక్షుడు లుయూజ్ లులా డిసిల్వా విచారం వ్యక్తం చేశారు. కాగా, విమానం కూలిపోతుండగా స్థానికులు తీసిన విడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. విమానం గాలిలో గింగిరాలు తిరుగుతూ చెట్లలోకి పడిపోవడం, పెద్దయెత్తున నల్లటి పొగ ఆవరించడం కనిపించింది.



# హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు

## 128 రోడ్లుమూసివేత!

**సిమ్లా, ఆగస్టు 10 :** హిమాచల్ ప్రదేశ్‌ను మరోసారి భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ వర్షాలకు ఆసక్మిక వరదలు సంభవించాయి. పలుచోట్ల కొండచరియలు విరిగి పడ్డాయి. రాష్ట్రంలో సహాన్‌లో అత్యధికంగా 168.3 మిలీ.మీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో 168.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత సంధోల్‌లో 106.4 మి.మీ. నగ్రోటా సూరియస్‌లో 93.2 మి.మీల, దౌలకుమాన్‌లో 67 మి.మీ, జబ్బర్ హట్టిలో 53.2మి.మీ. కందగ హట్టిలో 45.6 వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి పలు ప్రాంతాలు అతులా కుతలమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఇక జాగ్రత్తగా సుమారు 128 రోడ్లను అధికారుల మూసివేశారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షా కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చ రించింది. శనివారం పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు పడతాయని తెలిపింది.ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.మండి, సిర్మౌర్, సిమ్లా,కులు జిల్లాలల్లోని పలు ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వాతావరణ కేంద్రంహెచ్చరికలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నదులు, వాగులు కొండ ప్రాంతాలక వెళ్లదని సూచించింది.కాగా 27 ఆగస్టు9 కురిసిన వర్షాలు కారణంగా సుమారు 100 మందికి పైగా మరణించారు. అదే విధంగా ర.842 కోట్లమేర నష్టంవాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

# బీహార్‌లో 50 గ్రాముల కాలిఫోర్నియం స్వాధీనం



## దీని విలువ రూ. 850 కోట్లుగా అంచనా!

**పాట్నా, ఆగస్టు 10:** అత్యంత విలువైన రేడియో పదార్థం కాలిఫోర్నియంను బిహార్‌లోని గోపాల్‌గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. దాదాపు 50 గ్రాముల బరువున్న ఈ పదార్థం విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ. 850 కోట్లకు పైమాటే. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ స్వార్న్ ప్రభాత్ ధ్రువీకరించారు. నిందితులు ఈ పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నారని పేర్కొన్నారు.

'మా జిల్లా నుంచి విలువైన రేడియో ధార్మిక పదార్థాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఓ టిప్ వచ్చింది. దీంతో మేం బృందాలు సిద్ధం చేశాం. డిస్ట్రిక్ట్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను అప్రమత్తంగా ఉంచాం. స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, ఎస్టీఎఫ్ దళాలను రంగంలోని దించాం. వీరిని ఉత్తర ప్రదేశ్- బీహార్ సరిహద్దుల్లో మోహరించాం. ఈ సమయంలో మోటార్‌సైకిల్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా.. నాలుగు మొబైల్ ఫోన్లతోపాటు 50 గ్రాముల కాలిఫోర్నియం కూడా బయటపడింది.అంతర్జాతీయ మార్కెట్‌లో దీని ధర గ్రాము రూ. 17 కోట్లు' అని ఎస్పీ ప్రభాత్ వెల్లడించారు. నిందితులను చోటేలాల్‌ప్రసాద్, చందన్‌గుప్తాగా గుర్తించారు. వీరు కాలిఫోర్నియంను విక్రయించేందుకు కొన్ని నెలలుగా యత్నిస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తును ముందుకు తీసుకెళ్లేందుకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించామన్నారు కాలిఫోర్నియంను పోర్టబుల్ మెటల్ డిటెక్టర్లలో వినియోగిస్తారు. వీటితో బంగారం, వెండి ఇతర విలువైన లోహాలను గుర్తించవచ్చు. దీంతోపాటు ఇంధన బావుల్లో నీరు, చమురు పొరలు గుర్తించేందుకు వాడతారు. ఇక విమానాల్లో లోహాల అరుగుదలను అంచనా వేసేందుకు కూడా వినియోగించవచ్చు.

# ఉగ్రతూటాలకు ఇద్దరు జవాన్ల బలి

**శ్రీనగర్, ఆగస్టు 10:** జమ్ముకాశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు ఉగ్ర తూటాలకు బలయిపోయారు. మరో జవాను, ఇద్దరు పౌరులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. అనంతనాగ్ జిల్లాలోని అహ్లాన్ గాదోల్‌లో ఈ ఎన్‌కౌంటర్‌ప్రారంభం అయిందని పోలీసులు తెలిపారు. ఉగ్రవాదులు భద్రతా దళాల పెట్రోలింగ్‌పై గురిపెట్టి కాల్పులు జరపడంతో ఇద్దరు సైనికులు చనిపోగా మరో జవాను గాయాల పాలయ్యాడు. ఆతనితోపాటే ఇద్దరు పౌరులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కోకర్‌నాగ్ సబ్‌డివిజన్ అటవీ ప్రాంతంలో జరిగింది. ఆర్మీ ప్రత్యేక దళాలు వెనువెంటనే అప్రమత్తం అయి ఉగ్రవాదుల ఏరివేతను ముమ్మరంచేసారు. తాజాగా ప్రవేశించింది విదేశీ ఉగ్రవాదులని ఆర్మీ అధికారులు అనుమానిస్తున్నారు. కోకర్‌నాగ్ అటవీప్రాంతంలో గడచిన ఏడాదికాలంలో రెండో మేజర్ ఎన్‌కౌంటర్‌గా చెపుతున్నారు.

2023 సెప్టెంబరులో ఒక కమాండింగ్ అధికారి, మేజర్, డిఎస్‌పిలు ముగ్గురుచనిపోయారు. ఇదే అటవీప్రాంతంలో ఆ ఘోరం జరిగింది. అప్పటినుంచి ఈ ప్రాంతంపై భద్రతా బలగాలు దృష్టిసారించాయి. ఉగ్రవాదుల ఏరివేత ఏకైక లక్ష్యంగా ఈప్రాంతంలో భారీ ఎత్తున భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. ఉగ్రవాదులు అక్కడినుంచి పరారయి అహ్లాన్ గాదోల్ అటవీప్రాంతంలో నక్కినట్లు సైనిక అధికారులు అనుమానిస్తున్నారు.

# ద.కొరియాపై మరోసారి చెత్తబెలూన్లు వదిలిన ఉ.కొరియా

**సియోల్, ఆగస్టు 10:** ఉత్తర, దక్షిణకొరియాల మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే కొనసాగుతోంది.కిమ్ రాజ్యం పొరుగుదేశంపై తాజాగా మరోసారి ఉత్తరకొరియా కవ్వింపు చర్యలకు పాల్పడింది. దక్షిణ కొరియా వైపుగా ఉత్తర కొరియా చెత్త బెలూన్లను ఎగురవేసినట్లు సియోల్ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే జాగ్రత్తగా ఉండాలంటూ దేశప్రజలకు హెచ్చరికలుజారీ చేసింది. సియోల్‌కు ఉత్తరాన ఉన్న ప్రాంతాల వైపుగా బెలూన్లను ఎగురవేసినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ తెలిపింది. గగనతలం నుంచి వచ్చే చెత్త బెలూన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలనిప్రజలకు అధికారులు సూచించారు.

# మాల్దీవుల అధ్యక్షుడు మయిజ్జుతో జైశంకర్ భేటీ!



**మాలే, ఆగస్టు 10:** మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత విదేశంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ మయిజ్జుతో అనేక అంశాలపైచర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారిద్దరూ అనేక అంశాలపై చర్చలు జరిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆగస్టు11 వరకు అక్కడే ఉండనున్న ఆయన ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. చివరిసారిగా 2023 జనవరి లో జై శంకర్ అక్కడ పర్యటించిన విషయం తెలిసిందే. భేటీకి సంబంధించి 'ఎక్స్'లో సంబంధించిన జైశంకర్.. అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మయిజ్జుతో భేటీ కావడం విశేషమన్న ఆయన భారత ప్రధాని మోడీ తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు వివరించారు. తమ ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం భారత్ -మాల్దీవుల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. అనంతరం మయిజ్జు మాట్లాడుతూ .. తమ మిత్రదేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ఉంటుందని మాల్దీవులకు అవసరమైనప్పుడల్లా సహాయాన్ని అందిస్తుందని అన్నారు.

# కొయ్యూరులో 'అడవి బిడ్డలకు విద్యాదానం'

## - విద్యార్థులకు పలకాబలపాలు అందించిన దుమంతి

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



అన్నిదానాలకన్నా విద్యాదానం మిన్న అనిభావించిన ఆ రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ గతకొంత కాలంగా పలు గిరిజన గ్రామాల్లో విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రి ఉచితంగా అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం మండలంలోని తన స్వగ్రామమైన కొయ్యూరులోని పలువురు విద్యార్థులు పలకలు, బలపాలు, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర స్టేషనరీసామాగ్రి అందించారు. ఈ సందర్భంగా దాత దుమంతి సత్యనారాయణ మాట్లాడుతూ పరులు దొంగిలించలేనిది. ఎంతఖర్చుచేసినా అన్నిరెట్లు పెరిగేది ఒక్క విద్య మాత్రమేనన్నారు. తల్లిదండ్రులు కూడా తమపిల్లలు విద్యాభ్యాసంవైపు నడిచేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదివాసీ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

## కొయ్యూరు గి.సం.బాలుర ఆశ్రమపాఠశాల హెచ్‌ఎం ఎస్‌బివిమూర్తి

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



ఆదివాసీగిరిజన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌బివి మూర్తి ఆకాంక్షించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పునస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేకకార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రధానోపాధ్యాయులు ఎస్‌బి విమూర్తి మాట్లాడుతూ ఆదివాసీగిరిజనులు నేడు ఎన్నోరంగాల్లో రాణిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రపంచంమొత్తం ఆదివాసీ గిరిజనులు సాధిస్తున్న విజ యాలను కొనియా డుతున్నారన్నారు. అటుపై ప్రపంచ ఆదివాసీ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థు లకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు వి.శ్రీనివాస్, జూనియర్‌అసిస్టెంటు కె.సుదర్శన్, పలువురు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెలరోజులుగా

# అంధకారంలో తొమ్మిది గిరిజన గ్రామాలు

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



మండలంలోని అతిమారుమూల మఠంభీమవరం పంచా యితీ, పరిధిలోని తొమ్మిదిగ్రామాలు సుమారు నెలరోజులుగా విద్యుత్ సరఫరాకు నోచుకోక అంధకారంలో ఉన్నాయి. మఠంభీమవరం పంచాయితీ పరిధిలోని కాకుల మామిడి, జాలిగెడ్డ. మడికోట, గాడిమామిడి, పుట్టకోట, పిఎల్ కొత్తూరు, బొబ్బిలి కొండ, బుగ్గిరాయి, మానికోట గ్రామాలకు నెలరోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే ఏఒక్క సిబ్బంది వచ్చి పునరుద్ధరించకపోవడంతో తామంతా నెల రోజులుగా అంధకారంలోనే గడుపుతున్నామని గిరిజనులు తెలిపారు. గతంలో డిఆర్‌డిపోల ద్వారా కిరోసిన్ సరఫరా ఉండటంతో కిరోసిన్ దీపాలు వెలిగిం చుకునేవారమని, అయితే ప్రస్తుతం డిఆర్‌డిపోల ద్వారా కిరోసిన్ కూడా లేకపోవడంతో, ఇటు విద్యుత్ సర ఫరాలేక అంధకారంలో గడపకతప్పడంలేదని వాపోయారు. ఈ విషయమై సంభంధిత అధికారులు స్పందించి తమ గ్రామాలకు విద్యుత్‌సరఫరాను పునరుద్ధరించాలని గిరిజనులు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు మృతి

నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త



మండలంలోని వేర్వేరు చోట్ల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఇరువురు వ్యక్తులు మృతి చెందారు. మండలంలోని శనివారం ఈ సంఘటన చోటుచేసుకున్నాయి. చిన్న దొడ్డిగల్లుకు చెందిన పాలూరి రమేష్,(25) దక్కన్ పరిశ్రమంలో పనిచేస్తున్నాడు. యువకుడు తన మేడ పైన ఉన్న కొబ్బరి మట్టలను తొలగించే ప్రయత్నంలో షాక్‌కు గురై కింద పడిపోవడంతో గమనించిన కుటుం సభ్యులు నక్కపల్లి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొంది మృతి చెందాడు. ఇది ఇలా వుండగా ఎన్ నరసాపురం చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్‌చార్జి దాకారపు రాములు పక్కనే ఉన్న గ్రమంలో ఎలక్ట్రికల్ పనిచేస్తుండగా షాక్‌కు గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తాకారపు రాము తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక వ్యవహరించడం పట్ల ఒక్కసారిగా ఇటువంటి ప్రమాదాన్ని గురై మృతి చెందడం పట్ల ఒక్కసారిగా మృతి చెందడం పట్ల ఒక్కసారిగా ఆ ప్రాంతానికి చెందిన టిడిపి నాయకులు కన్నీరు మున్నీరై విలపించారు. రాములు మృతి పట్ల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సీనియర్ జిల్లా యువ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి మాజీ జడ్పిటీసీ కొండబాబు తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపారు. రాములు ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

# బ్రీత్‌ఫ్రీ మాన్‌సూన్ యాత్ర దేశవ్యాప్త ప్రయాణం

## పల్మోనాలజిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ సుధీర్ తాలే

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

వర్షాకాలం మండుతున్న వేడి నుంచి చాలా అవసరమైన ఉపశమనాన్ని కలిగిస్తుంది అయితే ఇది శ్వాసకోశ ఆరోగ్యానికి ముఖ్యమైన సవాళ్లను కలిగిస్తుంది. పెరిగిన ఆర్ద్రత, తేమ ఊపిరితిత్తుల పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తాయి అని దీన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రోయాక్టివ్ పేషెంట్ కేర్‌కు నిరంతర నిబద్ధతను అను గుణంగా సిప్లా సమగ్రంగా పేషెంట్ సపోర్టు ఇనిషియేటివ్ బ్రీత్‌ఫ్రీ తమన మాన్‌సూన్ యాత్రను ప్రారం భించదని అన్నారు. మూడు నెలల వ్యవధిలో దేశవ్యాప్తంగా 4వేలు కేంటే శిబిరాలు నిర్వహించబతాయి 350,000 మందిని పరీక్షించబడతారు అని డా.సుధీర్ తాలే, కన్సలెంట్ పల్మోనాలజిస్ట్ విశాఖలో అన్నారు. స్క్రీనింగ్‌తో పాటు వ్యాధి నిర్వహణపై కౌన్సెలింగ్ సరైన పరికర పద్ధతులు చికిత్సను పాటించడాన్ని నొక్కి చెప్పడంలో కీలకం సిప్లా యొక్క బ్రీత్‌ఫ్రీ చొరవ ఆస్తమా సిఓపిడి రోగులకు కౌన్సెలింగ్, ట్రీట్‌మెంట్‌కు కట్టుబడి ఉండటంలో సహాయ వనరులను అందించడంలో సిప్లా తోడ్పాడుతుందన్నారు. రోగులకు బలమైన మద్దతు నెట్‌వర్క్ సృష్టిసాయి. మరింత సమాచారం కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.బ్రీత్‌ఫ్రీ.కమ్‌ను సందర్శించాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణను తాము పూర్తిగా ఖండిస్తున్నాం

## మాల మహానాడు జాతీయ మహిళ అధ్యక్షురాలు డా.మంచా నాగమల్లేశ్వరి

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణను తాము పూర్తిగా ఖండిస్తున్నామని వర్గీకరణ పేరుతో తమ మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని లేనిపక్షంలో తగిన బుద్ధి చెబుతామని మాల మహా నాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు డా.మంచా నాగమల్లేశ్వరి అధ్యక్షతన ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఉత్తరాంధ్రకు చెందిన మాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో 70లక్షల మంది పైచిలుకు మాలలు ఉన్నారని వారి మనోభావాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమా నించిన దాడులు చేసిన ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. మాల ప్రజా ప్రతినిధులా రామాల ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు మాల సంఘ నాయకులు మా మహానాడు నాయకులు ఈ ఉద్యమానికి స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉపసంహ రుంచుకునేంతవరకు పోరాడుదాం.. అని పిలుపు నిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు డా.కె.రఘునాథ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మల్లీశ్వరి నాయకత్వంలో విశాఖ నుంచే తమ ఉద్యమాన్ని ప్రారంభించేందుకు కార్యచరణ రూపొందించామన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఎమ్మార్వోడి రామప్పడు, రిటైర్డ్ టీచర్ బి.బుద్ధుడు, రిటైర్ట్ ఏఏవొ జి.తవితయ్య, దళిత నాయకులు టి.మోహన్‌రావు, రమణ, ఎస్ గురువులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో కుశల్ మిత్ర మెంబర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు

మధురవాడ, ఆగస్టు 10, ప్రభాతవార్త



మదురవాడ స్వతంత్రనగర్ అంగన్ వాడీ కేంద్రంలో వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ కుశాల్ మెటర్నిటీ హెల్త్ ప్రాజెక్ట్ ద్వారా కమ్యూనిటీలో ఉన్న కుశల్ మిత్ర మెంబెర్స్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. కౌమారదశలో వస్తున్న లక్షణాలు తీసు కోవాల్సి న జాగ్రత్తలు తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి బాలింతలు తల్లి బిడ్డను ఏ విధంగా సంరక్షన, తల్లీ ఉపయోగాలు కోసం చెప్పారు. మెనోపాజ్‌సమయంలో వచ్చిన లక్షణాలు, ఎలాంటి జాగ్ర త్తలు తీసుకోవాలో తేలియజేశారు. క్యాన్సర్‌లో రకాలు లక్షణాలు తొలి దశలోనే జాగ్రత్తలు తీసుకోన్న ట్లుయితే క్యాన్సర్ నివారించవచ్చు ఈకార్యక్రమానికి కమ్యూనిటీకో ఆర్డినేటర్స్ కెవి పార్వతి, ఎం.వర లక్ష్మి, ఎస్.రాశి, కుశల్ మిత్ర మెంబర్స్ ప్రశాంతి టి.మాధవి, కమ్యూనిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా 100 యూనిట్లను విశాఖలో డెలివరీ చేసిన ఎథర్‌ఎనర్జీ

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త




ఎలక్ట్రిక్ దిచక్ర వాహన తయారీ దారులలో ఒకటైన ఏథర్ ఎనర్జీ విశాఖలో నావో టెల్‌లో మాస్ డెలివరీ కార్యక్రమంలో 100 ఏథర్ రిజ్టా ఫ్యామిలీ స్కూటర్‌లను డెలివరీ చేసింది. చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్‌సింగ్ ఫోకెలా మాట్లాడుతూ నేడు విశాఖలో రిజ్టా స్కూటర్లను డెలివరీ చేసినందుకు సంతోషిస్తున్నాము. విశాఖ ఫ్యామిలీ ఫోకస్డ్ మార్కెట్ కావడంతో రిజ్టాకు మంచి స్పందన వస్తోంది రిజ్టా కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తయారు చేయగా, రిజ్టా ఎస్, రిజ్టా జెడ్ 2.9కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో, టాప్‌ఎండ్ మోడల్ రిజ్టా జెడ్ 3.7కెడబ్ల్యుహెచ్ బ్యాటరీ కలిగి ఉంటుంది. 56లీటర్ల స్టోరేజ్‌ను అందిస్తుంది. 34లీటర్ల అండర్ సీట్ కెపాసిటీ, ఐచ్ఛిక 22లీటర్ల ఫ్రంక్ యాక్సెసరీతో సహా ఇది పెద్ద ఫ్లోర్‌బోర్డును కలిగి ఉండడంతో రైడర్ కు తగి నంత లెగ్ స్పేస్‌ను అందిస్తుంది.టీమ్ వంటి అనేక భద్రతా ఫీచర్లు ఉన్నాయి అలాగే ఫాల్‌సేఫ్ టీమ్ ఎమర్జెన్సీ స్టాఫ్ సిగ్నల్ థెఫ్ట్ టోడిటెక్ట్ పింగ్ మై స్కూటర్ వంటి ఏథర్ 450సిరీస్ స్కూటర్‌లలో అన్ని ఉన్నాయి.

# ఏరోలాంజ్ సీట్స్‌తో ఎంజి విండ్సర్

ఆరిలోవ, ఆగస్టు 10, ప్రభాతవార్త

క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (సియువి)ఎంజి విండ్సర్ తమ విభాగంలోనే తొలిసారి ఏరో-లాంజ్ సీట్స్‌తో విలాసం సౌకర్యాలతో నిరంతరంగా కలిసిపోయిందని ఎంజి విండ్సర్ యొక్క ప్రత్యేకమైన ఫీచర్లలో ఒకటి దాని 135 వాలుతో, ఏరో-లాంజ్ సీట్స్ సాటిలేని విలాసం విశ్రాంతిలను అందించడానికి రూపొందించబడ్డాయని మీడియా ప్రతినిధి తెలిపారు. నైపుణ్యవంతంగా రూపొందించబడిన రిక్లైన్ కోణం దూర ప్రయాణాల్లో అయినా లేదా సిటీలో డ్రైవ్ కోసం అయిన ప్రయాణికులు స్టైల్‌గా విశ్రాంతి చెందడాన్ని నిర్ధారిస్తుందని, విండర్‌స కాజల్ యొక్క వైభవంతో తెలివైన సీయువిలో ప్రేరేపించబడిన, విశాలమైన భావనను పెంచాయన్నారు.

# ఘోషా ఆసుపత్రిలో ఉచిత భోజనాలు పంపిణీ చేసిన జనప్రియవేణు

జగదాంబ, ఆగస్టు 10, ప్రభాతవార్త

జనప్రియ అధినేత వేణుగోపాల్ సహకారంతో, వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ఘోషాఆసుపత్రిలో దూరప్రాంతాల నుండి విచ్చేస్తున్న రోగుల సహాయకులకు ఉచితంగా భోజనాలను పంపిణి చేస్తున్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి వస్తున్న పేషంట్ల ఇబ్బందులను గమనించి ఈ భోజనాలను సంవత్సరం పూగా వివేకానంద సంస్థ నిర్వహిస్తుందని, మేము కూడా 7రోజులపాటు ప్రతి నెల ఉచితంగా భోజనాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, వారి మిత్రమండల సభ్యులు, వివేకానంద సంస్థసభ్యులు భోజనం ప్యాకెట్లు అందచేసారు.

# వివిఐసి బ్లాక్ డే నిరసన ర్యాలీకి విశేష స్పందన

జగదాంబ, ఆగస్టు 10, ప్రభాతవార్త




దేశంలో క్రైస్తవ మైనార్టీలపై మత వివక్షతో కూడిన చట్టాలు, దాడులకు వ్యతిరేకంగా విశాఖలో క్రైస్తవ ప్రగతి పరిరక్షణ సమాఖ్య (విఎఐసి) ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ జరిగింది. క్రైస్తవ మైనార్టీల వివక్ష 1950 ఆర్డర్‌కు నిరసనగా విశాఖ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ర్యాలీల్కోఐస్తవ్రగతి పరిరక్షణ సమాఖ్య నిర్వాహకులు రెవరెండ్ ఎం.సుధాకర్ పాల్, రెవ.జేమ్స్ కుంపట్ల, రెవ.కె.ఈశ్వర్ డేనియర్, రెవ.ఎస్.హనీజాన్సన్, విశాఖ క్రైస్తవ మత పెద్దలు పాల్గొని సమాఖ్య చేపట్టిన ర్యాలీకి తమ మద్దతు ప్రకటించారు. 1950లో అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ క్రైస్తవ మైనార్టీలకు మాత్రమే వర్తించేలా ఉన్న మత సవ్తంత్ర నిరోధక చట్టాలకు తెర లేపారన్నారు. దీన్ని వ్యతిరేకిస్తు ఆగస్టు 10, 1950ని బ్లాక్ డేగా నిరసనలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు సమాఖ్య సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా భారీ శాంతిర్యాలీని నిర్వహించారు. విశాఖ పట్టణ మత పెద్దల బిషప్ ఎంఎ పాల్ ఆశీస్సులతో క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 21న హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ విడుదల

జగదాంబ, ఆగస్టు 10, ప్రభాతవార్త

హైపెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐక్యూ జెడ్9స్ సిరీస్‌ని 2024 ఆగస్టు 21న విడుదల చేయనుంది. ఐక్యూ జెడ్ సిరీస్ ఎప్పుడూ కదిలే యువ మల్టీటాస్కర్‌ల కోసం రూపొందించబడింది. వారి వేగవంతమైన జీవనశైలికి అనుగునంగా ప్రత్యేకమైన డిజైన్, పనితీరు అధునాతన కెమెరా సెటప్ ఖచ్చితమైన కలయికను వారు అభినందించారు. రాబయే ఐకూయ జెడ్9 సిరీస్ పుల్లీలోడ్ ఫర్ ది మెగా టాస్కర్స్ ప్రదానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులు పని/అకడమిక్స్, సామాజిక జీవితం, పాఠ్యేతరకార్యకలాపాలను సమతుల్యం చేస్తున్నారు.

# జానపద, కటక్ ప్రదర్శనలతో అలరించిన కళాకారులు

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త




కీర్తి ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ బిందు లిమ్మ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా స్థానిక ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో శనివారం మధ్యాహ్నం నేషనల్ లెవెల్ డాన్స్‌ఫెస్టివల్-2024 జరిగాయి సుమారు 50 మందికి పైగా ఉభయ రాష్ట్రాల నృత్యకళాకారులు జానపద కూచిపూడి కటక్ ప్రదర్శనలు చేసారు. వీరిని తీర్చి దిద్దిన గురువలు ఆర్ రజని, అనిల్ తెలికిచర్ల, సైమ్య తెలికిచర్ల, మంగళధివ్య, బి.సుధా స్వర్ణిమ, కరణం కుమార్‌లకు అతిధులుగా వచ్చిన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఫ్రెండ్స్ కామెడిక్లబ్ ఎంవి.సుబ్రహ్మణ్యం, బళ్ళమూడి నృత్యఅవార్డు కళాకారిణి బ్యాంకు ఆఫీసర్ బాదంగీరుసాయి రంగస్థల గ్రంధాలయం. బజర్థస్త్ ప్రకాష్ నటుడు చేతుల మీదుగా అవార్డు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి వచ్చి వైజాగ్ సంప్రదాయక నృత్యప్రదర్శ నలు చేయించడం అభినందనీయమన్నారు. ప్రత్యూష మాట్లాడుతూ గురువులు విద్యార్థులకు నేర్పిన నాట్యకళ మానేయకుండాప్రాక్టీస్ చేయాలని కోరారు. ఎంవి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతు తాను కామెడి కాకుండా డాన్స్ విభాగంలో భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ఎంవి.సుబ్రహ్మణ్యం, ఉమేష్‌చంద్ర, ప్రెసిడెంట్ బిందులిమ్మ కీర్తి ఆర్ట్స్ అకాడమి నిర్వహించారు.

# భలే భలే టూర్..ఛలో బెంగుళూర్..!

## ఎమ్మెల్సీఎన్నికలవేళ ప్రత్యేకశిబిరాలకు ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు

కొయ్యూరు, ఆగస్టు10, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందే తడవుగా గెలుపుకై అధికార ఎన్‌డిఎ కూటమి. ప్రతిపక్ష వైసిపినేతలు ఎవరికివారు ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నట్టు కనిస్తోంది. ఇందులోభాగంగా ఏ పార్టీకి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులను ఆ పార్టీ నేతలు రాపాడుకునే పనిలో నిమగ్నమై ఉండటంతోపాటు ఎదుట పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులను నయానో, భయానో గాలంవేసే పనిలో పడ్డారు. ఇందులోభాగంగా ఒక్కో ఎంపిటిసికి రూ.2లక్షల వరకు వెచ్చించడానికి కూడా రాజకీయపార్టీలు వెనకా డటంలేదన్న ప్రచారం సాగుతోంది, జిల్లాలో వైసిపికి సుమారు 601ఓట్లవరకు బలం ఉండగా, ఎన్‌డిఎకి కేవలం 200సుమారు వరకే ఓట్లు ఉండటంతో వైసిపికి చెందిన ప్రజాప్రతినిధులకు కూటమినేతలు గాలంవేసేస్తారన్న అనుమానంతో వైసిపికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులను ప్రత్యేక శిబిరాలకు తరలించినట్టు తెలుస్తోంది. ఇందు లోభాగంగా కొయ్యూరు, చింతపల్లి, జికెవీధి తదితర ఏజన్సీ మండలాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులను విజయవాడ, అక్కడ నుండి అవసరమైతే బెంగుళూరు శిబిరాలకు తరలిస్తున్నట్టు వినికిడి. అయితే ఈ ప్రత్యేక శిబిరాల పేరుతో బెంగుళూరు వంటి ప్రదేశాలకు తరలించడం, దానికితోడు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సకలసౌకర్యాలు కల్పిస్తున్నట్టు ప్రచారం. దీనితో ఎమ్మెల్సీ ఎన్నికల పుణ్యమాని భలే టూర్ తగిలిందంటూ కొంతమంది ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు ఉబ్బితబ్బిబ్బవుతున్నట్టు గుసగుసలు వినబడుతున్నాయి.

# కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన కెకె రాజు

విశాఖపట్నం, ఆగస్టు 10, ప్రభాతవార్త

డా.బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పంపై దాడికి నిరసనగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ఆద్వర్యంలో 55వ వార్డు ధర్మానగర్ హైవే డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ముందుగా డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనంపై దాడి చేయడమంటే దేశ ప్రజలను అవమానించటమేనని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పంపై కూటమి ప్రభుత్వ దాడిని రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా ప్రజాస్వామ్య ఖూనీగా భావిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు సాడి పద్మారెడ్డి, బర్కత్ అలీ, మాజీ కార్పొరేటర్లు బులుసు జగదీష్ వార్డు అధ్యక్షులు పైడి రమణ దుప్పలపూడి శ్రీనివాసరావు, మాజీ డైరెక్టర్లు పైడి శ్రీను, నూకరాజు సుశీల, దిడ్డి రమేష్, యస్ సి సెల్ నాయకులు వై సిందార్ధరాజు,చిరంజీవి చిన్నా, సొండి సురేష్, సుకుమార్, రత్నం, సురేష్, వై వి యన్ రాజు, కృపా యస్ ఏ స్వామి కరుణ లక్ష్మి ధర మ్మవతి, సీనియర్ నాయకులు, అనుబంద సంఘాల అధ్యక్షులు సభ్యులు బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు

నక్కపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు జన మ్మదిన వేడుకలు విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులు అభిమానులు నిర్వహించారు. ఈ పుట్టిన రోజు వేడుకల్లో మాజీ రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వీరితోపాటు పాయకరావుపేట నియోజకవర్గం చెందిన ముఖ్య నాయకులు సీతబాబురాజు (దత్తుడుబాబు) సీరం నరసింహామూర్తి గొర్లబాబురావు, శ్రీపతిరాజు మామిడి చంటి, జగతా శ్రీను, కుంకుపూడి రామకృష్ణ ఎరుపల్లి నగేష్ పాల్గొన్నారు.

# థాయిలాండ్ వేదికపై మెరిసిన విశాఖ వజ్రం

గాజువాక, ఆగస్టు 10, ప్రభాతవార్త

ప్రపంచ దేశాల పిల్లల మధ్య జరిగిన మోడలింగ్ పోటీల్లో విశాఖకు చెందిన చిన్నారి తళుక్కుమనింది. నగరంలోని గాజువాక ప్రాంతానికి చెందిన ఏడేళ్ళ చిహ్నిక అనే చిన్నారి ధాయలాండ్ దేశంలో జరిగిన పోటీల్లో భారతదేశం తరపున తన ప్రతిభను కనపరిచి విజేతగా నిలిచింది వివిధ దేశాల్లో నిర్వహించిన పోటీలలో విజేతల మధ్య జరిగన హోరాహోరీ పోటీల్లో సీనియర్ టోడ్లర్ విభాగంలో మొట్టమొదటి స్థానం కైవసం చేసుకోవటంతో పాటుగా ఎక్ట్రీమ్ టాలెంట్ బెస్ట్ ఇంట్రడక్షన్ సభ్ టైటిల్స్ లను సొంతం చేసుకొని ఔరా అనిపించింది. ప్రపంచ నలుమూలల నుంచి సుమారు పదిహేను దేశాల నుంచి చిన్నారులు పాల్గొన్న ఈ పోటీలలో న్యాయనిర్ణేతలను ఆశ్చర్యపరచేలా చిహ్నిక తన విశేష ప్రతిభాపాటవాలను ప్రదర్శించి ధాయిలాండ్ వేదికపై విజయదంకా మోగించింది. గాజువాకలోని నారాయణ ఎలైట్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న చిన్నారి ఇప్పటికే అనేక రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో విజేతగా విజయం తాను విశాఖ వజ్రమని మరోసారి రుజువుచేసింది.

# పెండింగ్ కేసులు త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేయాలి

## గంజాయి నిర్మూలనపై వందరోజుల ప్రణాళిక అమలు చేయాలి - అల్లూరి జిల్లా నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

పాడేరు, ఆగస్ట్10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్‌బర్దర్ జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం శనివారం పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయమ్లంఓ నిర్వహించారు.లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన ఇన్వెస్ట్‌గేషన్ పూర్తి చేయాలని, ప్రతీ ఏడాది గంజాయి నిర్మూలనపై దృష్టి పెట్టాలని, వంద రోజులు కార్యచరణ ప్రణాళికపై దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే గంజాయి కేసుల్లో పరారులో ఉన్న నిందులను పట్టు కోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే అన్ని సంఘాలో సమావేశాలు నిర్వహించి ప్రజల ద్వారా గంజాయి నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ అధికారులు గ్రామాలకు, స్కూల్స్, కళాశాలను సందర్శించి గంజాయిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి పంటలకు ప్రత్యామ్నాయ పంటలను రైతులకు అందజేయాలన్నారు. అల్లూరి జిల్లాలో ముఖ్యమైన కూడల్లో సిసి కెమెరాలనే ఏర్పాటు చేసి నిఘా పెట్టాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు.

# విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలి: సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్జీ

జగదాంబ, ఆగస్టు 9, ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని నగర పోలీస్‌కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్జీ పేర్కొన్నారు. శనివారం సూర్యాబాగ్‌లో గల పాపాహోమ్ కమిటి ఆధ్వర్యంలో పాపాహోమ్ విద్యార్థుల కోసం మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిపి శంఖబ్రతబాగ్జీ మాట్లాడుతూ విద్యార్థి దశ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గౌరవ అతిధి కెజిహెచ్ సూపరింటెం డెంట్ డా.పి.శివానంద మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకుని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ అస్లామ్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు. పాపాహోమ్ అధ్యక్షుడు డి.సూర్యప్రకాశ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి వివిఎస్‌ప్రకాశరావు, కోశాధికారి రమేష్‌చంద్‌జైన్, హెల్త్‌క్యాంప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కెబిస్వామి, పాపాహోమ్ సభ్యులు ఎం.వి.రాజశేఖర్, ఎంవివి.సత్యనారాయణ, కృష్ణారావు, ఆచారి భాస్కర శ్రీనివాస్ వెంకటేశ్వరరావు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది కొత్త లైన్ ప్రాజెక్టులను ఆమోదించిన క్యాబినెట్

## రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

విశాఖపట్నం/కూనవరం, ఆగస్టు 10 , ప్రభాతవార్త




ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవ హారాల క్యాబినెట్ కమిటీ మం జూరు చేసిన ఎనిమిది రైల్వే ప్రాజెక్టుల గురించి రైల్వే సమాచార ప్రసార, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫ ర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం వివరించారు. ఈ 8 ప్రాజెక్టులకు సుమారు రూ 24,657 కోట్లు వ్యయం అవు తుందని అంచనావేసారు. కొత్త లైన్ ప్రతిపాదనలు ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తాయని చలనశీలతను మెరుగుపరుస్తాయని, భారతీయ రైల్వేలకు మెరుగైన సామర్థ్యాన్ని అందిస్తాయని చెప్పారు. బహుళ -మోడల్ కనెక్టివిటీ కోసం మాస్టర్ ప్లాన్‌లో ఈ ప్రాజెక్టులను ప్రణాళిక ద్వారా సాధ్యమయ్యాయి. ఏడు రాష్ట్రాల్లోని 14 జిల్లాలు అంటే ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, బీహార్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌లను కవర్ చేసే 8 ప్రాజెక్టులు భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను 900 కి.మీ.లు పెంచుతాయని తెలి పారు. ఈ ప్రాజెక్టులతో 64 కొత్త స్టేషన్లు నిర్మిస్తారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు, బొగ్గు ,ఇనుపఖనిజం, ఉక్కు, సిమెంగట్, బాక్సైట్, సున్నపురాయి, అల్యూమినియం పౌడర్ ,గ్రానైట్ ,బ్యాలస్ట్, కంటైనర్లు, మొదలైన సరుకుల రవాణాకు ఇవి ముఖ్యమైన మార్గాలు, సామర్థ్యం పెంపుదల పనుల వల్ల పెద్ద ఎత్తున సరుకు రవాణా జరగదానికి ఉపయోగపడుతుంది.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

ఆదివారం, 11 ఆగస్టు, 2024

7





చాపరాయికి..
## పర్యాటకుల తాకిడి

- శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో భారీ సంఖ్యలో జనాలు రాక
- సెల్ఫీలకు ఫోజులిస్తూ...ఆనందంగా గడిపిన యువత - కేరింతలు కొట్టిన చిన్నారులు

8లో

నా చావుకు..
## ఆ ఆరుగురే కారణం...?

- ఓ నిండు ప్రాణాన్ని బలికొన్న వివాహేతర సంబంధం
- ఉరేసుకొని భర్త ఆత్మహత్య
- భార్య, స్నేహితుడు చేసిన మోసం తట్టుకోలేక ...
- సూసైడ్‌కు ముందు వీడియో రికార్డు చేసిన మృతుడు వారిప్రకాష్
- ఆరు పేజీల లేఖలతో మరణ వాంగ్మూలం
- పోలీస్‌స్టేషన్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు



8లో

## ద్విచక్ర వాహనదారులు అలెర్ట్

- వచ్చేనెల ఒకటో తేదీ నుంచి హెల్మెట్ తప్పనిసరి, వెనుక కూర్చున్న వారికి కూడా..
- ఉప రవాణా కమిషనర్ రాజారత్నం వెల్లడి



8లో

# బాబు ఇలా.. వాళ్లు అలా..!



- విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో పోటీకి సిఎం చంద్రబాబు అయిష్టత
- పదవి కంటే నైతిక విలువలే మిన్నంటున్న అధినేత
- బరిలోకి దిగాల్సిందేనంటున్న కూటమి నేతలు
- కమిటీ నివేదికే ఫైనల్
- 12 న బొత్స నామినేషన్ దాఖలు

**అనకాపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త**

ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక పై కూటమి ప్రభుత్వం సతమతమౌతోంది. శనివారం అభ్యర్థి ప్రకటన ఉంటుందని చెప్పిన కూటమి నాయకులు యూటర్న్ తీసుకున్నారు. స్థాయి సంఘా ఎన్నికల్లో కూటమి అనూహ్యా విజయం సాదించడం ఈసందర్భంగా కొనిన విమర్షలు రావడం, అనైతిక విజయం సాధించారని వైసీపీ గగ్గోలు పెడుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచనలో పడింది గెలుపు కు అవసరమైన బలం ఉన్నప్పటికీ స్థాయా సంఘం ఎన్నికలలో వైసీపీ చతికిలపడింది. సరైన వ్యూహరచన లేకపోవడం గెలుపు బాధ్యతలు వైసీపీ నేతలు భుజాన వేసుకోకపోవడం, వైసీపీ కార్పొరేటర్లు కూటమి పార్టీలలో చేరడం మరికొంతమంది కూటమి నాయకులతో టచ్ లోకి వెల్లడం వంటి కారణాలు వైసీపీని దెబ్బతీసాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్ధి గెలుపు నల్లేరు పై నడకే కాని టీడీపీ అధినేత చంద్రబాబు మాత్రం బరిలోకి దిగేందుకు అయిష్టత వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అంతగా ప్రాధాన్యత లేని ఎన్నిక కోసం ప్రజల్లో చులకన కావడం ఎందుకని ప్రశ్నిస్తున్నట్లు భోగట్టా. పదవి కంటే నైతిక విలువలు ముఖ్యమని ఆయన భావిస్తున్నారట, కానీ కూటమి నాయకులు మాత్రం బరిలోకి దిగాల్సిందేనని పట్టుబడుతున్నారట ఆ నైతికంగా ఐదేళ్ల పాటు పాలన చేసిన వైసీపీ విషయంలో నైతికత ఎందుకని బరిలోకి దిగాల్సిందేనంటూ కూటమి కూటమి నాయకులు కొందరు వత్తిడి తీసుకువస్తున్నట్లు తెలిసింది. దీనిపై ఎటూ తేల్చుకోలేని చంద్రబాబునాయుడు ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎమ్మెల్యేలతో కమిటీ వేసి వారి నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారని తెలిసింది కమిటీ నివేదికఅభ్యర్ధి ఎంపికకు మరో రెండు రోజుల సమయం పడుతుందని కూటమి నాయకులు చెబుతున్నారు. ఆలస్యంగా అభ్యర్ధి ఎంపిక చేస్తే ఉపయోగం ఏంటని కొందరు అధినేత తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

**12న బొత్స నామినేషన్...**

ఎమ్మెల్సీ అభ్యర్ధి ఎన్నికల విషయంలో వైసీపీ త్వరగానే నిర్ణయం తీసుకుంది సీనియర్ నాయకుడు బొత్సను బరిలోకి దింపింది. స్థాయి సంఘం ఎన్నికలలో జరిగిన బాగోతం చూసి ఖంగుతిన్న వైసీపీ తగు జాగ్రత్తలు తీసుకుంది. తమ పార్టీ సభ్యులను తాడేపల్లి ప్యాలెస్‌కు రప్పించుకుని తీర్థయాత్రలు పేరిట కట్టడి చేసింది. కూటమి ప్రభుత్వం అభ్యర్ధి ఎంపికే ఇంకా చేయలేదు. రెండు రోజుల్లో అభ్యర్ధి ఎంపిక చేసినా ఉపయోగం లేనట్లే వైసీపీ తన ప్రజాప్రతినిధులను కట్టడి చేసిన నేపథ్యంలో కూటమి గెలుపు చాలా కష్టమనే చెప్పాలి బరిలోకి దిగి పరాజయం పాలైతే పరువు పోతుంది. ఓడిపోవడం కంటే పోటీలోకి దిగకపోవడం అన్నివిధాలా శ్రేయస్కరమని కొందరు కూటమి నాయకులు భావిస్తున్నారు. కాగా ఈ విషయంలో ముందస్తు వ్యూహంతో వ్యవహరించిన వైసీపీ రెట్టించిన ఉత్సాహంతో ఉంది ఈనెల 12న బొత్స సత్యనారాయణ నామినేషన్ వేస్తున్నారు. కూటమి నుంచి ఎవరూ బరిలోకి దిగకుంటే బొత్స గెలుపు లాంఛనమే అని అన్నారు.

కెకె రాజు ఆధ్వర్యంలో..
## భారీ కొవ్వొత్తుల ర్యాలీ

- డా.బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పంపై దాడికి నిరసనగా..
- 55వ వార్డు ధర్మానగర్ హైవేపై నిర్వహణ
- పెద్దసంఖ్యలో పాల్గొన్న వైసిపి నేతలు, తదితరులు



6లో

కాఫీ తోటలతో
## అధిక లాభాలు

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- మోదపల్లి కాఫీ తోటల సందర్శన
- డీజిల్ పల్పర్ యూనిట్లు మంజూరు చేయాలని గిరిజనుల వినతి



8లో

## ఎంపి బాబూరావు జన్మదిన వేడుకలు



6లో

నేరాలు జరగకుండా
## పోలీసింగ్ చేయండి

- స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి శంఖబ్రత బాగ్చీ



9లో



6లో

థాయిలాండ్ వేదికపై మెరిసిన
## విశాఖ వజ్రం

- దేశం తరపున మోడలింగ్ పోటీల్లో చిన్నారి ప్రతిభ
- విజయఢంకా మోగించిన జూనియర్ మోడల్ చిహ్నిక
- సీనియర్ టోడ్లర్ విభాగంలో మొదటి స్థానం కైవసం
- ఎక్స్‌ట్రీమ్ టాలెంట్, బెస్ట్ ఇంట్రడక్షన్ సబ్ టైటిల్స్ సొంతం

# ద్విచక్ర వాహనదారులకు అలర్ట్

## సెప్టెంబర్ 1 నుంచి బైక్ వెనుక కూర్చున్న వ్యక్తికి హెల్మెట్ తప్పనిసరి



మాధవధార, ఆగస్టు, 10, ప్రభాతవార్త

సెప్టెంబర్ 1 నుండి ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి,వెనుక కూర్చున్న వ్యక్తి ఇద్దరు కూడా హెల్మెట్ ధారణ తప్పనిసరిగా ధరించాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం అన్నారు. ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ మార్గదర్శకాల ప్రకారము మరియు జిల్లా కలెక్టర్,మరియు జిల్లా రహదారి భద్రత కమిటీ ఛైర్మన్ నగర పోలీస్ కమీషనర్ రోడ్డు భద్రత సమావేశ+లో తీసుకున్న నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ ఒకటవ తేది నుండి ద్విచక్ర వాహనదారుడు వెనక కూర్చున్న వ్యక్తి హెల్మెట్‌దారణ పూర్తీ స్థాయిలో అమలవ్వనని ఒక ప్రకటనలో తెలిపారు. ఇద్దరిలో ఏ ఒక్కరు హెల్మెట్ ధరించకపోయినా 1,035 రూపాయలు జరిమానా విధిస్తామని చెప్పారు. హెల్మెట్‌ల అమ్మకం దార్లు బిఐఎస్ మార్క్ కలిగిన హెల్మెట్లను మాత్రమే అమ్మాలని సూచించారు. బిఐఎస్‌మార్క్ స్టాండర్డ్‌లేని హెల్మెట్‌ల అమ్మకం దార్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నగర ప్రజలందరూ పై విషయాలను గమనించి ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడూ, వెనుక వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడూ విధిగా బిఐఎస్ మార్క్ హెల్మెట్ ధరించాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.

## మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



ఆనందపురం, ఆగస్టు, 10, ప్రభాతవార్త

కలుషితమవుతున్న పర్యావరణ పరిరక్షణకు మొక్కలను విరివిగా నాటాలని గ్రీన్ క్లైమేట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి రత్నం చెప్పారు. ఆనందపురం కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఉదయం వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంధ్యా ప్రసాదిని, అధ్యాపకులు టి తారక, బి. స్వరాజ్య లక్ష్మి, షీలా, సరస్వతి, శ్రీలక్ష్మి, అనురాధ, కుమారి, కార్యకర్తలు జనపరెడ్డి రవితేజ, ఇల్లా కృష్ణ కుమారి పాల్గొన్నారు.



## పాడేరు విద్యుత్ శాఖఎ ఈగా వెంకట రమణ భాద్యతలు స్వీకరణ

పాడేరు, ఆగస్టు, 10, ప్రభాతవార్త

ఎపి డీ సి ఎల్ పాడేరు అసిస్టెంట్ ఇంజనీర్ గా ఎం.వెంకటరమణ భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఏఈ వెంకటరమణకు ఉద్యో గులు,సిబ్బంది పూల బొకెలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు

## ప్రపంచ ఆదివాసీల ప్రాముఖ్యత విధి,విధానాలు గొప్పవి..



పాడేరు, ఆగస్టు, 10, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు అల్లూరి జిల్లా కార్యవర్గం గుత్తులపుట్టు పంచాయతీ ంతబయలు ప్రాణంగంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసుల సమ్మేళనం సమాఖ్య ముఖ్య అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి మీనక సింహాచలం, రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జి.డేవిడ్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా నాగం నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ అధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు కోడ సింహాద్రి వ్యవహరించారు. ప్రపంచ ఆదివాసి దినం ప్రాముఖ్యత విధి,విధానాలు గురించి ముఖ్య అతిదులు మేనక సింహాచలం ,ఆడపా బొంజు నాయుడు వివరించారు. ఈ వేడుకల్లో హుకుంపేట మండలం గూడా మాజీ సర్పంచ్, అల్లూరి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు కంబిడి రాంబాబు పెదబయలు మండలం గంపరాయి గ్రామ సర్పంచ్ బొరగం అప్పారావు, JAC రూరల్ కన్వీనర్ అల్లూరి జిల్లా సీదరి భీముడు, అల్లూరి జిల్లా ఆదివాసి వికాస్ పరిషత్తు జిల్లా మహిళా అధ్యక్షురాలు సుర్ల సావిత్రి, కిల్లో ఊర్వశి రాణి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ ఆశ్రమ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి చందర్ రావు, చింతపల్లి, జి.కే వీధి కొయ్యూరు మండలాల కన్వీనర్ అర్. ధారాలమ్మ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు అడపా నాగం నాయుడు , జిల్లా కోశాధికారి రంది చిన్నయ్య , జిల్లా ఉపకోశాధికారి కూడా విశ్వనాథం,అర్మ దుర్గశ్రీ YRCP మండల కన్వీనర్ కోడా సుశీల ,మచ్చయ్య,, గొరపల్లి మత్స్య రాజు, కార్యవర్గ సభ్యులు చుట్టుపక్కల గ్రామ ఆదివాసి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా పాడేరు లక్ష్మీ ప్రసన్న ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులచే సంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు.

## బిసిలకు ఓబిసి హోదా కల్పించాలి : కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతి



గాజువాక, ఆగస్టు, 10, ప్రభాతవార్త

న్యూఢిల్లీ బాబా కరక్ సింగ్ మార్గ్ గోమ్తి అపార్ట్మెంట్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్యాంపు కార్యాలయంలో శనివారం గాజువాక బిజెపి కన్వీనర్ తూర్పు కాపు సంఘం నాయకులు కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో విశాఖ బిసి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించారు. ఇరవై ఆరు ఉపకులాలను ఓబిసి హోదా కల్పించడానికి కావు సంఘం కృషి చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం అందజేసామని అన్నారు. బిసిలకు ఓబిసి హోదా రావడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గొర్లె శ్రీనివాసనాయుడు, పల్లా.రమణ, బొత్స.దిలీప్, రమేష్, రామునాయుడు, ప్రకాష్ వెంకట్రావు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ వసతి గృహాలలో వర్కర్స్‌ని శాంక్షన్ పోస్టుల ద్వారా భర్తీ చేయాలి

### పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి:




పాడేరు, ఆగస్టు, 10, ప్రభాతవార్త

గిరిజన వసతి గృహాలలో వర్కర్స్ ని శాంక్షన్ పోస్టుల ద్వారా ప్రభుత్వం భర్తీ చేయాలని, ఇంటర్, డిగ్రీ హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఐటిడిఏ గేటు వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్,నాగభూషణం విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ కాలేజ్ హాస్టల్ వర్కర్లను శాంక్షన్ పోస్టుల ద్వారా భర్తీ చేయకపోవడం వల్ల ప్రభుత్వం నుండి విద్యార్థులకు వచ్చే 53 రూపాయల మెస్ ఛార్జీల నుంచి కట్ చేసి సంక్షేమ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్ కి నెలనెల హాస్టల్ వర్కర్స్ జీతాలిస్తున్నారు. దీని వల్ల ఎస్సీ,బీసీ సంక్షేమ వసతి గృహాలకు పూర్తి భిన్నంగా గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మెనూ అమలవుతుందన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాలలో వర్కర్స్‌ని శాంక్షన్ పోస్ట్ లు ద్వారా భర్తీ చేసి వాళ్ళకి ప్రభుత్వమే జీతాలివ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF)గా ఐటిడిఏ పిఓ, ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు మస్తాన్, నాగభూషణం, అల్లూరి జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్, బాబ్జి, చిన్నాబాబు, దేవదాస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## అర్హులైన గిరిజన యువతకు ఉచిత డిస్సీ శిక్షణ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, ఆగస్టు, 10, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి మెగా డీ ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపధ్యంలో 300 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు డి ఎస్సీ ఉచిత కోచింగ్ ఇప్పున్నామని ఐటిడిఏ పి.ఓ. వి. అభిషేక్ శనివారం ఒక ప్రకటనలో తెలియ జేసారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు ఐటిడి ఏ పరిధిలోని 11 మండలాలకు చెందిన డిగ్రీ, బీ ఇడి/ ఇంటర్, డిఇడి మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 12 వతేదీ నుండి ఐటిడి ఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నుండి దరఖాస్తు ఫారాలను పొంద వచ్చని చెప్పారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 17 వ తేదీ లోగా ఐటిడిఏ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. డిగ్రీ బిఇడి ,ఇంటర్,డి ఇడి, టెట్ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఫైనల్ జాబితాను ఈనెల 20 వ తేదీన ప్రకటిస్తామన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఐటిడి ఏ నోటీస్ బోర్డులో పెడతామన్నారు. డి ఎస్సీ ఉచిత శిక్షణకు ఎంపికైన 300 మంది గిరిజన అభ్యర్థులకు సుమారు 75 నుండి 90 రోజులు విశాఖపట్నం టిని ఆర్ అండ్ టి. ఈ లో అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మహిళా అభ్యర్థులకు 33 1/3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు ఐటిడి ఏ అందిస్తున్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంచాలకులు సూచించారు. వారిని డి ఎస్సీ శిక్షణను ఇతర వివరాలకు గిరిజన సంక్షేమ ఉప 08935 250 833 ఫోన్ నంబర్లో సంప్రదించాలని సూచించారు.

## చాపరాయిలో సందడి



డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 10, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద మైదాన ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శని, ఆదివారాల్లో సెలవు దినాలు కావడంతో పర్యాటక ప్రాంతాలను తిలకించేందుకు మైదాన ప్రాంతంలో నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చి చాపరా యి జలపాతం తిలకించి, గెడ్డలో స్నానాలు చేస్తూ కుటుంబ సమేతంగా ఫోటోలు సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడుపుతున్నారు. మండలంలో అంజోరా సిల్క్ ఫారం, కొల్లాపూర్ జలతరంగిని పర్యాటక ప్రాంతంలో ఉల్లాసంగా గడుపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంప్రదాయ ప్రకారం దింసా నృత్యాన్ని తిలకిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్న పర్యటకులు.

# మండల కేంద్రంలో ముంచంగిపుట్ మండల శాఖ యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాక ఆవిష్కరణ



ముంచంగిపుట్టు, ఆగస్టు, 10, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు వద్ద ముంచింగిపుట్ మండల యుటిఎఫ్ అధ్యక్షులు సమరెడ్డి.రాజు అధ్యక్షతన శనివారం యు టి ఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సీనియర్ ఉపాధ్యాయులు కే. సూర్యనారాయణ, ఓ చిన్నయ్య లు యుటిఎఫ్ జెండాని ఆవిష్కరించారు. పతాక గేయాన్ని ఆలపించిన అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ యుటిఎఫ్ 50 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానాన్ని, సంఘం స్థాపించిన అమర జీవుల త్యాగాలను స్మరిస్తూ భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధమవుతామని ప్రతిన బూనారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మ్నెశ్యా. ధర్మారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాల్లో విస్తరించి రాష్ట్రంలోనే ఏకైక అతిపెద్ద సంఘంగా యుటిఎఫ్ ఏర్పడిందన్నారు. ఈ స్వర్ణోత్సవాల్లో పాల్గొనేందుకు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ముంచింగిపుట్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడిన ఈ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముంచంగిపుట్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి రాజు, సీసా గోపి, సహ అధ్యక్షులు సిహెచ్. త్రినాధం, సీనియర్ ఉపాధ్యాయులు కిముడు. సూర్యనారాయణ, ఒలుగు చిన్నయ్య, జిల్లా కౌన్సిలర్స్ ఆర్. పుండరీ, ఏ.ధనుపతి, మండల కార్యవర్గ సభ్యులు ఎల్ .దాసు, పి. గోవింద్, కే దాసయ్య, కే తిరుపతిరావు, సిహెచ్ రఘుమణి, ఎం గణేష్, పద్మసేన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# గోవులను తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు...

**52 గోవులను కేరళకు తరలిస్తున్న కంటైనర్ లారీ...**
**ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు....**





ఎలమంచిలి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

ఎలమంచిలి జాతీయ రహదారి గ్రీన్ సిటీ సమీపంలోని పెద్దపల్లి జంక్షన్ వద్ద శనివారం తెల్లవారుజామున పట్టణ పోలీసులకు అందిన సమాచారం మేరకు కంటైనర్ లారీని అదుపులోకి తీసుకున్నారు కంటైనర్ తీసుకున్నామని పట్టణ ఎస్సై సావిత్రి తెలియజేశారు పట్టణ ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మానాపురం సంత నుండి పాలక్కాడ్ కేరళకు 52 గోవులను తరలిస్తున్నారని ముగ్గురుని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలియజేశారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురిని ప్రశ్నించగా కేరళకు తరలిస్తున్నామని తెలియజేశారు అదుపులోకి తీసుకున్న వారిలో ఫీజు పిఎ, విష్ణు కె.వి. వీరి ఇరువురు కేరళకు చెందినవారుగా చొప్ప నూకరాజు నక్కపల్లి చెందిన వారిగా తెలిపారు.ఈ గోవులను గోసాల సంరక్షణ కేంద్రానికి తరలిస్తున్నామని అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలియజేశారు

## గుండెపోటుతో ఏఎస్ఐ మృతి



రాజవొమ్మంగి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

గుండెపోటుతో వైద్య సేవలు పొందుతూ ఏ. ఎస్. ఐ మరణించారు. రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామానికి చెందిన పూసం పెద్దబ్బాయి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ లో ఏ. ఎస్. ఐ గా పనిచేస్తున్నారు. ఏలేశ్వరంలో నివాసం ఉంటున్నారు..శనివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో పెద్దబ్బాయి పాల్గొని అందరినీ పలకరించారు.. ఏలేశ్వరం లో ఇంటి వద్ద అదే రాత్రి గుండె నొప్పి వస్తుందని చెప్పడంతో కుటుంబీకులు కాకినాడ అపోలో హాస్పటల్ కు తరలించారు. వైద్య సేవలు పొందుతూ పెద్దబ్బాయి మరణించారు.. భార్య కుమారితో బాటు షణ్ముక కుమార్ దొర, విజయ్ కుమార్ ఇద్దరు సంతానం కలరు..పెద్దబ్బాయి మృతి పట్ల రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త విజయ్ భాస్కర్, సర్పంచ్ మిరియాల గనిలక్ష్మి, యం. పి.పి.గోము వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ పండా నరేష్, పలువురు సంతాపం తెలిపారు.అంత్యక్రియలు ఆదివారం లాగరాయి లో జరుగుతాయని బంధువులు తెలిపారు.

## యుటీఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజవొమ్మంగి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

శనివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో యూటీ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అధ్యక్షులు పైడిమల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు బిడిజం నూకరాజు జెండాను ఎగురవేశారు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి.రమణ మాట్లాడుతూ ప్రతి యుటిఎఫ్ కార్యకర్త ఒక సైనికునిలా పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు పైడిమల్లి,, గౌరవ అధ్యక్షులు సత్యవతి, సహాయ అధ్యక్షులు సుబ్బారావు, లక్ష్మీ ప్రసన్న, రాష్ట్ర కౌన్సిలర్సు మఠం. ఉదయ్, వెంకటలక్ష్మి, సి.పి.ఎస్. కన్వీనర్ మూర్తి, ప్రధాన కార్యదర్శి పి రమణ, కోశాధికారి కె. శ్రీను, జిల్లా కౌన్సిలర్సు పి రమేష్ , ఎల్ గంగరాజు, ఎన్ రాజుబాబు, ఎల్ కొండబాబు, జి నానాజీ , జి శ్రీను, ఎఫ్ డబ్ల్యూ కార్యదర్శి బి శ్రీను ,మూర్తి పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



రాజవొమ్మంగి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులను ప్రిన్సిపాల్ ఆర్, శిరీష పంపిణీ చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పుస్తకాల పంపిణీ చేయడంతో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం వేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శిరీష, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అరకలోయలో ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



అరకులోయ, ఆగస్టు, 10, ప్రభాతవార్త

అరకులోయలో శనివారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా గౌరవ అధ్యక్షులు టీ చిట్టిబాబు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం బలోపేతం చేయుటకు అందరూ కృషి చేయాలని, అలాగే 50 సంవత్సరాల స్వర్ణ ఉత్సవం ను డిసెంబర్ 13, 14, 15 వ తేదీ లలో ఘనంగా నిర్వహించుటకు అందరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టి విజయ్, ప్రధాన కార్యదర్శులు రామచంద్రరావు, సీనియర్ కార్యకర్తలు రామచంద్రరావు, ఎం రమణమూర్తి ,స్వామి మాస్టర్ తదితరులు పాల్గొని యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ చేసారు.


## మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన, స్క్రీనింగ్ క్యాంపు




కసింకోట ఆగస్టు, 10, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోటలో గల సెయింట్ జాన్స్ పాఠశాలలో శనివారం మహిళలకు క్యాన్సర్ పై అవగాహన మరియు స్క్రీనింగ్ క్యాంప్ మహాత్మ గాంధీ క్యాన్సర్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎండి రేడియాలజిస్ట్ అండ్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కావ్య లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ పై అపోహాలు తొలగించి, మహిళల్లో ఉన్న క్యాన్సర్ భయాన్ని తొలగించారు. పాఠశాల కరస్పొండెంట్ బత్తుల అనురాధ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని అన్నారు. సమాజ అభివృద్ధిలో స్త్రీల ఆరోగ్యం ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు

## తాసిల్దార్‌ను కలిసిన రెవెన్యూ ఉద్యోగులు..



నక్కపల్లి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి తాసిల్దార్ అంబేద్కర్ ను మండల రెవెన్యూ ఉద్యోగులు సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఉప తాసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో విఆర్వోలు సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు కామరాజు, రమేష్ ,రాంబాబు ల సారధ్యంలో విఆర్వోలు కలిశారు. కలసిన వారిలో ఎలక్షన్ డిటి చైనలు, అదనపు డిటి ఈశ్వరరావు, సుదర్శన్, సందీప్ తోపాటు ఆచంట రాజు, వసంతరావు, అప్పారావు తదితరులు ఉన్నారు.

# ఆ ఆరుగురే నా మరణానికి కారణం..!

- ఉసురు తీసిన వివాహేతర సంభందం
- విశాఖలో భార్య వివాహేతర సంబంధంతో భర్త బలి
- భార్య.. స్నేహితుడు చేసిన మోసం తట్టుకోలేక ఆత్మహత్య
- సూసైడ్ కు ముందు వీడియో రికార్డు చేసిన
- మృతుడు హరి ప్రకాష్
- ఆరు పేజీల లేఖతో వాంగ్మూలం
- ద్వారకా స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు.





విశాఖ క్రైమ్, ఆగస్టు, 10, ప్రభాతవార్త

వివాహేతర సంభందాలు పచ్చని సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి .. ప్రస్తుత సమాజంలో అక్రమ సంబంధాలు పెరుగుతూనే ఉన్నాయి. ఇంట్లో జరిగే గొడవల నుంచి చిన్న చిన్న కారణాల వల్ల వివాహేతర సంభంధం పెట్టుకుంటూన్నారు.. తద్వారా అనేక కుటుంబాలు చెల్లాచెదురు అవ్వుతున్నాయి.. తాజాగా భార్య వివాహేతర సంబంధంతో భర్త బలయ్యాడు. హరిప్రసాద్ అనే వ్యక్తి విశాఖలోని ఓ ప్రయివేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. హరిప్రసాద్ మొదటి భార్యకు విడాకులు ఇచ్చి భువనేశ్వరి అనే మరో వివాహితను పెళ్ళి చేసు కున్నాడు .. వీరిద్దరూ సీతంపేటలో విగ్నేశ్వర విల్లాలోని %ఖీ%11లో కాపురం ఉంటున్నారు.ఇదిలా ఉండగా భర్త హరిప్రసాద్ స్నేహితుడు పెంకా రాజేష్ తో భువనేశ్వరి వివాహేతర సంభందం పెట్టుకొంది .. అది తెలుసుకొని తట్టుకోలేక హరిప్రసాద్ తన స్నేహితుడు, భార్య కలిసి తనకు చేసిన మోసాన్ని వీడియో ద్వారా రికార్డ్ చేసి వాంగ్మూలం ఇచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. అతన్ని వారు తీవ్రంగా వేధించే వారని మృతుడు హరి ప్రకాష్ చనిపోయే ముందు సెల్ఫీ వీడియోలో చెప్పాడు. ఆ వేధింపులు భరించలేకనే తన ప్రాణాలు తీసుకుంటున్నట్టు తెలిపాడు. అలాగే, భువనేశ్వరికి ఆమె బావతోనూ సంబంధాలు ఉన్నాయని ఆరోపించాడు.హరి ప్రకాష్. ఆరు పేజీల మరణ వాంగ్మూలం కూడా విడుదల చేశారు. శ్రీమంతుల సత్యవతి ,దండేల భువనేశ్వరి ,పెంకా రాజేష్ ,అప్పికొండ వరప్రసాద్ ,అప్పికొండ పద్మావతి ,శ్రీమంతుల మణికంఠ అనే వాళ్లే తన మరణానికి కారకులని మృతుడు వీడియోలో స్పష్టంగా చెప్పాడు . రెండవ భార్య భువనేశ్వరి పెట్టే బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్టు అందులో పేర్కొన్నాడు. మొదటి భార్యకు పుట్టిన ప్రస్తుతం 12 ఏళ్ల ఉన్న తన కుమార్తెను కాపాడాలని తనకు అన్యాయం చేసిన వారిని శిక్షించాలని హరిప్రసాద్ వీడియో ద్వారా పోలీసులను కోరారు. తన మాజీ భర్త మరణానికి కారణం అతని ప్రాణ స్నేహితుడు రాజేషే అని మృతుని మొదటి భార్య వరలక్ష్మి ద్వారకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.. ఆత్మహత్య చేసు కోబోయే ముందు వీడియో ద్వారా అతను మరణ వాంగ్మూలం తనకు పంపారనీ , కావున దోషులను కఠినంగా శిక్షించాలని ఆమె పోలీసులను కోరింది.. చనిపోయే ముందు కుటుంబ సభ్యులకు తన ఆవేదనచెప్పుకున్న తీరు కలచి వేస్తోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజేష్ పరారీలో ఉండగా..మరో వైపు మృతుడు హరి ప్రకాష్ కుటుంబం ఈ ఘటనపై ద్వారకా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కెజిహెచ్ కు తరలించారు. దర్యాప్తు చేస్తున్నారు.

**వీళ్లే నా మరణానికి కారణం :మృతుని వాంగ్మూలం**

నా ఫ్రెండే నాకు అన్యాయం చేసాడు.. ఎంతో ఓపిక పట్టి ..ఎంతో సహనం తో ఉన్నానో నాకు తెలుసు .. ఇక బ్రతగ్గకడానికి మనసు అంగీకరించడం లేదంటూ మృతుడు సెల్ఫీ వీడియో ద్వారా ఆత్మహ్యకు ముందు వాంగ్మూలం ఇచ్చాడు.. గత రెండు ఏళ్లుగా తన భార్య బ్యాంక్ ఖాతా ను చూస్తే ఎంతెంత లావాదేవీలు జరిగాయో అర్ధం అవుతుందని తెలిపాడు ..సైబర్ క్రైమ్ అధికారులు అన్ని కోణాల్లో పరిశీలిస్తే తన మరణానికి కారణం ఎవరనేది స్పష్టం అవుతుందని వీడియోలో చెప్పాడు.. శ్రీమంతుల సత్యవతి ,దండేల భువనేశ్వరి ,పెంకా రాజేష్ ,అప్పికొండ వరప్రసాద్ ,అప్పికొండ పద్మావతి ,శ్రీమంతుల మణికంఠ అనే వాళ్లే తన మరణానికి కారకులని మృతుడు వీడియోలో స్పష్టంగా చెప్పాడు.. తన భార్య భువనేశ్వరికి తన స్నేహితుడికి మధ్య ఉన్న సంభందం రుజువు కావాలంటే కాల్ డేటా ,చాటింగ్ ,బ్యాంక్ ఖాతాల లావాదేవీలు ,సిసి ఫుటేజ్ లు పరిశీలించాలని సైబర్ క్రైమ్ పోలీసులకు మృతుడు విజ్ఞప్తి చేసాడు ..

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



అనకాపల్లి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ముగిసాయి. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని న్యాయవాదుల మధ్య నిర్వహించిన ఈ పోటీలు ఆసక్తికరంగా జరిగాయి. న్యాయమూర్తులు అతిథిలుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. న్యాయవాదులు పలువురు అద్భుతముగా ఆడి ఆకట్టుకున్నారు. న్యాయమూర్తులు రమేష్, విజయలక్ష్మి వారిని అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం జె వి ఎన్ కుమార్, సెక్రెటరీ దుర్గారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## చెస్ విజేతలకు బహుమతులు ప్రదానం




గాజువాక, ఆగస్టు, 10, ప్రభాతవార్త

గాజువాక లయన్స్ క్లబ్, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ సంయుక్తంగా అండర్ 13 వయసు వాళ్లకు ఓపెన్ ,గర్ల్స్ కేటగిరీ లో డిస్ట్రిక్ట్ చెస్ టోర్నమెంట్ ను శనివారం గాజువాక లయన్స్ క్లబ్ నందు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 200 మంది పిల్లలు పాల్గొన్నారు. ముందుగా విశిష్ట అతిథిగా పాలపర్తి సత్యానంద%శీ% విచ్చేసి ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్ నున్న శ్రీనివాస్ రావు విజేతలకు బహుమతుల ప్రధానం చేసారు. గర్ల్స్ కేటగిరీ లో మొదటి బహుమతి గొర్లె నైన, రెండవ బహుమతి లహరి, బాయ్స్ కాటగిరీ లో మొదటి బహుమతి తనీష్, రెండవ బహుమతి వంశీ సాధించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సత్యాల కోటేశ్వరరావు, సెక్రటరీ పోలిశెట్టి లక్ష్మణ్, కోశాధికారి బలివాడ సత్యారావు, బోయిన బాబూరావు, భోగవిల్లి రఘురామ్ వర్మ ,చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రొంగల బాబూరావు, సెక్రటరీ మణికంఠ, ట్రెజరర్ ఉమామహేశ్వర రావులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యని వెంటనే పరిష్కరిస్తాం : కొప్పిశెట్టి వెంకటేష్



నక్కపల్లి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

మండలం లోని చందనాడ గ్రామ శివారు తమ్మయ్య పేట గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని గ్రామానికి చెందిన పలువురు మహిళలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన హెూం మంత్రి అనితమ దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిష్కారానికి కృషి చేశారు. గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి మంచి నీటి ఎద్దడి ఉన్న గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని,త్రాగు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పిన విషయాన్ని స్పందించి పరిష్కారానికి ద్వారా అధికారులు ఆదేశించడం పట్ల వెంకటేష్ అభినందించారు. .ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు,సూరకాసులు పెద్దకాపు,రోకళ్ళ గోవింద్,పుణ్యమంతుల బాబ్జి, రోకళ్ళ నాగమణి,మరసాల వెంకయ్య నాయుడు,కొప్పిశెట్టి సుబ్బయ్య,అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కాఫీ పంటలతో లాభాలు



పాడేరు, ఆగస్టు, 10, ప్రభాతవార్త

కాఫీ పంటల పెంపకంతో లాభాలు కలుగుతుఆయని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన కాఫీ పంట, పల్పింగ్, పార్చ్మెంట్, అమ్మకాలు తదితర వివరాలపై కాఫీరైతులతో చర్చించి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసి ట్రయల్ బేసెస్ లో జాజికాయ, యాలకులు లాంటి మొక్కలు పెంచడానికి గల అవకాశాలను అధ్యయనం చేస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులకు కావలసిన బేబీ పల్పర్ యూనిట్లు, డీజిల్ యూనిట్లు, నిచ్చెనలు వివిధ పథకాల ద్వారా అందించటానికి గల అవకాశాలను పరిశీలించాలని స్పైసెస్ బోర్డ్ సీనియర్ క్షేత్ర అధికారి బి. కళ్యాణి , జిల్లా ఉద్యాన అధికారి రమేష్ కుమార్ రావులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటనతో కాఫీ రైతులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్ కుమార్ రావు, స్పైసెస్ బోర్డ్ సీనియర్ క్షేత్ర అధికారి బి కళ్యాణి, ఎఫ్ ఏ ఓ, న్యూఢిల్లీ తరపున ఎస్ టి డి ఎఫ్ ఎండ్ లైన్ సర్వే చేపట్టిన పి. సామ్ రత్నాకర్ ఫిలిప్స్, స్థానిక ఎఫ్ పి ఓ అధ్యక్షులు కే సూరిబాబు, కార్యదర్శి బి దేవి, రత్నాకర్ రాజు, కాఫీ, మిరియాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి



పాడేరు, ఆగస్టు, 10, ప్రభాతవార్త

పాడేరు ఏం డీ ఒ ఆఫీస్ లో బాల్య వివాహాలని అరికట్టడానికి మండల్ లెవెల్ కమిటీ మీటింగ్ సీడీపీఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. ప్రతి మొదటి శుక్రవారం గ్రామ స్థాయి లో ఈ మీటింగ్ నిర్వహించి, బాల్య వివాహాలు పైన అవగాహనా కల్పించాలని సూచించారు.అలాగే మండల్ స్థాయిలో ప్రతీ రెండో శుక్రవారం మీటింగ్ నిర్వహించి గ్రామ స్థాయిలో నివేదికను పరిశీలించి తదుపరి కార్యాచరణ నిరీమించుకొని సమస్య ని పరిష్కరించాలని వివరించారు ఈ కాయాక్రమానికి పాడేరు తహసీల్దార్, MEO , Jr కాలేజీ ప్రిన్సిపాల్ , మెడికల్ ఆఫీసర్, సోషల్ వెల్ఫేర్ సూపరింటెండెంట్, %ూ×% పాడేరు,ఏపీఎం వెలుగు, సూపెర్వైజర్ ఊర్మిళ,లాయర్,పాస్టర్ దేవా కృప, టెంట్ హౌస్ ప్రెసిడెంట్ రాము పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు



పాడేరు, ఆగస్టు, , ప్రభాతవార్త

సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర మైనటువంటి ఖమ్మం జిల్లాలో అత్యంతవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి అయినటువంటి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు ఆధ్వర్యంలో వారి పిలుపుమేరకు మన అల్లూరి జిల్లా నుంచి వారి ఆహ్వానం మేరకు అల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు హాజరయ్యారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు అభిమాని ఐక్య వేదికనుపంచుకోవడం జరిగింది. ఇక్కడ జరిగినటువంటి రక్తదాన శిబిరం అన్నదాన కార్యక్రమం అలాగే చీరలపంపిణీ కార్యక్రమం మరియు సాయంత్రం బర్తే కేకు కట్ చేసి ఘనంగా బర్తే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు, జిల్లా అధ్యక్షులు దేశభక్తిని కిషోర్,, అధ్యక్షులు మునగాల బాలు ,అలాగే నగర పట్టణ మరియు మండల స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా యూటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నర్సీపట్నం ఆగస్టు, 10, ప్రభాతవార్త



నర్సీపట్నం సిఐటియు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూటీఎఫ్ అసోసియేట్ అధ్యక్షులు పి.గాయత్రి పతాకావిష్కరణ చేశారు. ఎంతో మంది మేధావులు, పోరాట నాయకులు చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్, రామిరెడ్డి, ఎంవిఎస్.శర్మ, గేయానంద్, ఐవి, కె ఎస్. లక్ష్మణరావు తదితరులను శాసన మండలికి పంపిన ఘనత యూటిఎఫ్ సొంతమని కొనియాడారు. నేటికి 50 వసంతాలు పూర్తి చేసుకొని 51వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంవత్సరం డిసెంబర్లో కాకినాడ కేంద్రంగా 50 సంవత్సరాల గోల్డెన్ జూబిక్ల ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుటకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిట్టియ్య, సాంబమూర్తి, ప్రసాద్, సంతోష్ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం విజయవంతం



నర్సీపట్నం ఆగస్టు, 10, ప్రభాతవార్త

హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతమైంది. పట్టణంలోని అనాధలకు, యాచకులను, వికలాంగులకు, నిరాశ్రయులకు భోజన ప్యాకెట్లను అందజేశారు. పెదబొడ్డేపల్లిలోని నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు కూడా భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టీ.మల్లేష్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రతీ నెల రెండవ శనివారం ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు జి. తిరుపతిబాబు, హరిదేవ్, ఎస్.రాజేష్, బి.సింహాచలం, మోహన్, రంజిత్, శివ, ఎలీషా, జీవన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్యజీవి బుద్ధదేవ్ భట్టాచార్యకు ఘన నివాళి

నర్సీపట్నం ఆగస్టు, 10, ప్రభాతవార్త



పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్యకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.లోకనాధం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ 11 సంవత్సరాలు పశ్చిమ బెంగాల్ సీఎంగా ఆయన సేవలందించారని చెప్పారు. డివైఎస్ఐఐ, ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రజానాయకుడు ఎదిగారన్నారు. చివరకి ఆయన పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి దానం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరీ, కేవి. సూర్యప్రభ, యూటిఎఫ్ నాయకులు గాయత్రి, ఎం.చిట్టయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, ముఠా కార్మిక సంఘం నానాజీ, అంగనాడి యానియన్ నాయుకులు ఆర్.రమణమ్మ, పర్వీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీ. గీతాకృష్ణ, జ్ఞానేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతంగా దొంగలను గుర్తించండి

### పనోరమా హిల్స్ లోని చోరీ ప్రదేశాన్ని పరిశీలించిన సీపీ శంఖబ్రత



విశాఖ క్రైమ్, ఆగస్టు, 10, ప్రభాతవార్త

దొంగలను త్వరితగతంగా గుర్తుయించి అరెస్ట్ చేయాలనీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అధికారులను ఆదేశించారు. శనివారం పనోరమ హిల్స్ లో చోరీ ప్రదేశాన్ని నేర విభాగ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పనోరమా హిల్స్ లో ఆర్కిడ్ 43-ఏ లో నివాసం ఉండే డాక్టర్లు వెంకటేశ్వరావు అతని భార్య సంధ్యాదేవి భీమవరం వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి వాళ్ళ బీరువాలో ఉన్న సుమారు 30 తులాల బంగారం ,రూ. 10 లక్షల నగదు మాయం అయినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే .. ఈ మేరకు సంఘటన ప్రాంతాన్ని క్రైమ్ డీసీపీ, ఏడీసీపీ,ఏసీపీ లతో కలిసి వెళ్లి సీపీ స్వయంగా పరిశీలించారు .. చోరీ జరిగిన తీరును, చుట్టుప్రక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు, చోరీ చేసిన వ్యక్తులను గుర్తించి తక్షణం అరెస్టు చేయాలనీ ఆదేశించారు. క్రైం ఉన్నతాధికారులు నిర్ణీత వ్యవధిలో చోరీ నిందితులను పట్టుకుంటామని తెలిపారు. దొంగతనాలు జరుగకుండా నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పనోరమా హిల్స్ నివాసితులతో చర్చించారు,. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు, ఫుటేజ్ 30 రోజుల వరకూ భధ్రముగా ఉంచుట.. పరిసర ప్రాంతాలలో దట్టమైన పొదలు పూర్తిగా తొలగించి. ప్రాంతమంతా విజిబుల్ గా కనిపించేలా చేయడం.. ఆయా ప్రాంతాలలో లైటింగ్ మరింత పెంచేలా.. సెక్యూరిటీ 24/7 ఉండేలా.. దూరప్రాంతాలకు వెళ్ళేటప్పుడు ఇంటి భద్రత కోసం పోలీసు శాఖ కల్పిస్తున్న భద్రతా ఏర్పాటూలాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ వినియోగం.. నైట్ బీట్ లను ఆయా ప్రాంతాలలో పెంచడం..తదితర ఆరు భద్రతా ప్రమాణాలను తగు కార్యాచరణతో నిర్ణీత సమయంలో అమలులోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.. ,అలాగే ఎల్హెచ్ఎంఎస్ పై మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు..

## నేరాలు జరగకుండా పోలీసింగ్ చేయండి

### స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ శంఖబ్రత

విశాఖ క్రైమ్, ఆగస్టు, 10, ప్రభాతవార్త



నేరాలు జరగకుండా పోలీసింగ్ చేయాలనీ పోలీస్ కామిశనే శంఖబ్రత బాగ్చి పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన స్టీల్ ప్లాంట్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి చెప్పారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ పరిధిలోని పలు కేసులకు సంబంధించిన రికార్డులను సీపీ పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన కంచరపాలెం, ఎయిర్ పోర్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ మేరకు సీపీ, విజిటింగ్ పుస్తకంలో స్టేషన్ల పనితీరుపై అభిప్రాయాన్ని రాశారు. ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలని సిబ్బందికి సూచించారు . ముఖ్యంగా మహిళలు, చిన్నారుల కేసుల పట్ల తక్షణమే స్పందించాలని చెప్పారు . అదేవిధంగా గంజాయి, డ్రగ్స్ వినియోగించిన వారిపై కట్టిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీల దినోత్సవం



పాడేరు, ఆగస్టు, ప్రభాతవార్త

పార్టీ కంటే ఆదివాసీ జాతి తనకు ప్రాముఖ్యమని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఆదివాసీ బిడ్డలు గా గిరిజనులతో కలిసి పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో నిర్వహించారు. ఆదివాసీలకు న్యాయం జరగాలంటే సమర్థవంతమైన నాయకులను ఎన్నుకుని, చట్ట సభలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సినియర్ నాయకులు చల్లంగి లక్ష్మణ్ రావు, జ్ఞానేశ్వరి, ఉషారాణి, లక్కీ పార్వతమ్మ, డిప్పల కుమారి, దొండ ప్రసాద్, బాకూరి బాలరాజు, కీముడు సింహాచలం, పార్టీ భీమ్ బాబు, భీమన్న, పాంగి, రాము, బర్సింగి శ్రీనివాసరావు, తామర మూర్తి బాబు, గొడ్డేటి వరలక్ష్మి, చిటికెల రాము నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు పివిటిజి మహిళలకు బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు.

## తాసిల్దార్‌ను కలిసిన రెవెన్యూ ఉద్యోగులు..

నక్కపల్లి, ఆగస్టు, ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి తాసిల్దార్ అంబేద్కర్ ను మండల రెవెన్యూ ఉద్యోగులు సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప తాసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో విఆర్వోలు సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు కామరాజు, రమేష్ ,రాంబాబు ల సారధ్యంలో విఆర్వోలు కలిశారు. కలసిన వారిలో ఎలక్షన్ డిటి చైనలు, అదనపు డిటి ఈశ్వరరావు, సుదర్శన్, సందీప్ తోపాటు ఆచంట రాజు, వసంతరావు, అప్పారావు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ స్మృతి వనంపై దాడి అమానుషం

### మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు



నక్కపల్లి, ఆగస్టు, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం దాడికి పాల్పడం దారుణమైన చర్యని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శుక్రవారం నక్కపల్లి లో ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడారు. శిలా పలకల్లో పేర్లు నాశనం చేయడం అంటే భారత రాజ్యాంగం నిర్మాత అంబెద్కర్ ను అవమానించడమేనని అన్నారు. ఈ దాడులను అరికట్టాలన్నారుజ ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీత బాబు రాజు, పార్టీ నాయకులు ధనిశెట్టి బాబురావు, కొలుకులూరు సురేష్ వర్మ ,తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు.

## చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన కార్యదర్శి

నక్కపల్లి, ఆగస్టు, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయాన్ని గురువారము ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి హెచ్ వెంకటరావు ఆకస్మికంగా సందర్శించారు . గ్రంధాలయానికి సంబంధించి రిజిస్టర్లు , రికార్డులు తనిఖీ చేశారు.గ్రంథాలయం సొంత భవనం మరమ్మత్తు పనులు పరిశీలించారు.గ్రంథాలయాన్ని సంబంధించిన రికార్డులను పరిశీలించి గ్రంధాలయాదికారి కె.జనార్ధన్ ను అభినందించారు. కార్యదర్శి గారి వెంట ఎలమంచిలి గ్రంథాలయాది వి. ఆనంద్ ఉన్నారు.గ్రంథాలయ సిబ్బంది వి.రమణమ్మ , పాఠకులు ఉన్నారు.

## 4.98 లక్షల మొక్కలు నాటిన గిరిజన రైతులు

### ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ వెల్లడి:



పాడేరు, ఆగస్టు, ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగాజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏజెన్సీలో గిరిజన రైతులు 4 లక్షల 98 వేల 530 మొక్కలను నాటారని ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్ వెల్లడించారు. శుక్రవారం ఉదయం ఐటిడిఏ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. అనంతగిరి మండలంలో 61 మంది రైతులు 64 ఎకరాలలో 33,600 సిల్వర్ ఓక్ 1120 జీడిమామి మొక్కలను నాటారని చెప్పారు. అరకు లోయ మండలంలో 51 మంది రైతులు 51 ఎకరాలలో 24,500 సిల్వర్ ఓక్,960 జీడి మొక్కలను నాటారని చెప్పారు. చింతపల్లి మండలం 163 మంది రైతులు 164 ఎకరాలలో1,13,400 సిల్వర్ ఓక్, 400 జీడి మొక్కల వేసారు. దుంబ్రిగుడ లో 58 మంది రైతులు 58 ఎకరాలలో 40,600 సిల్లర్ ఓక్, జి. మాడుగుల లో 50 మంది రైతులు 50 ఎకరాలలో 35,000 సిల్వర్ ఓక్, జి.కె. వీధి లో 80 మంది రైతులు 80 ఎకరాలలో 56,000 ??? వ? మెక్కలు, హుకుంపేట లో 76 మంది రైతులు 76 ఎకరాలలో 53,200 సిల్వర్ ఓక్, కొయ్యూరు మండలంలో 137 మంది రైతులు 137 ఎకరాలలో 25,900 సిల్వర్ ఓక్, జీడి 5250,840 కొబ్బరి,660 ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ముంచంగి పుట్టు మండలంలో 53 మంది రైతులు 53 ఎకరాలలో 37,100 సిల్వర్ మొక్కలు, పాడేరు లో 50 మంది రైతులు 50 ఎకరాలలో 35,000 సిల్వర్ ఓక్ మొక్కలు, పెదబయలు మండలంలో 50 మంది రైతులు 50 ఎకరాలలో 35000 సిల్వర్ మొక్కలు నాటడం జరిగిందన్నారు.

## వీధి దీపాల నిర్వహణపై జివిఎంసి కమిషనర్ అసంతృప్తి.

విశాఖపట్నం, ఆగస్టు, ప్రభాతవార్త




వీధి దీపాల నిర్వహణ సరిగా లేదని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జివిఎంసి ప్రధాన ఇంజనీరు వినయ కుమార్ తో కలిసి నగరంలో రాత్రి చీకటి పడిన తరువాత వీధి దీపాల నిర్వహణపై సూక్ష్మ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.ఒ.సి. నందు స్క్రీన్ పై పలు జంక్షన్లను పరిశీలిస్తూ నగరంలో వీధి దీపాల నిర్వహణ సరిగా లేదని, ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారంటూ అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని ఇది ప్రధాన సమస్యగా నగరంలో తలెత్తి ప్రజల నుండి వీధి దీపాలు వెలగడం లేదని ప్రత్యేకంగా పిర్యాదులు వచ్చే వరకు వేచి చూడకుండా నిత్యం వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ నిర్వాహకులకు ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణకు నగరంలో సీసీఎంఎస్ బాక్సులు 5965 ఉండగా 5898 బాక్సులు పనిచేస్తున్నాయని, 68 బాక్సులు పనిచేయడం లేదని తద్వారా 3600 వీధి దీపాలు వెలగలేనట్టు నేడు సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా కమీషనర్ గుర్తించి బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ నిర్వాహకులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో కార్య నిర్వాహక ఇంజనీర్ ఏడుకొండలు, బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు..

నక్కపల్లి, ఆగస్టు, ప్రభాతవార్త



ఉపమాక లో దుర్గాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు .అర్చకులు మహేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఓలింపిక్స్‌లో భారత్‌కు పతకం రావడంతో హాకీ క్రీడాకారులు సంబరాలు...





నక్కపల్లి, ఆగస్టు, 10, ప్రభాతవార్త

పారిస్ ఓలింపిక్స్ లో జరిగిన హాకీ టోర్నమెంట్ లో భారత్ హాకీ జట్టు స్పెయిన్ పైన 2-1తేడాతో విజయం సాధించి కాంస్య పతకం సాధించిన సందర్భంగా మండల కేంద్రం బియస్ హాకీ క్రీడాకారులు జై భారత్ జై జై భారత్ అంటూ అభినందనలు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. సంబరాలు చేసుకున్నారు..అనంతరం కేక్ కట్ చేసి క్రీడాకారులు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్ రాంబాబు, సీనియర్ జాతీయ క్రీడాకారుడు గాజుల రామచంద్ర రావు. రజిత్, నానాజీ తదితరులు టీం ఇండియా కు అభినందనలు తెలిపారు..

## ఉత్తమ వసతి గృహ అధికారిగా మల్లేష్‌కు అవార్డు

నర్సీపట్నం ఆగస్టు, 10, ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ పోస్టు మెట్రిక్ బాలుర-2 వసతి గృహం అధికారి టీ.మల్లేష్ కు ఉత్తమ అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, ఉత్తమ సేవలకు శుక్రవారం జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో కలెక్టర్ విజయ కృష్ణన్ అవార్డు, ప్రశంసాపత్రంను అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ కు వివిధ వసతి గృహ అధికారులతో పాటు పలువురు ఉపాధ్యాయులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలిశెట్టి ఇంట- బ్రహ్మ కమలాల పంట

### అబ్బుర పరుస్తున్న బ్రహ్మ కమలాలు...

ఎలమంచిలి, ఆగస్టు, 10, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పట్టణం జలాల వీధిలో మాజీ బ్యాంకు మేనేజర్ పోలిశెట్టి ఆంజనేయులు ఇంటి ఆవరణలో శనివారం రాత్రి విరబూసిన బ్రహ్మ కమలాలు అందరినీ అబ్బురపరుస్తున్నాయి. మాజీ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు ఇంటి ఆవరణలో శనివారం రాత్రి సమయంలో ఒక్కసారిగా బ్రహ్మ కమలాలు విరబూసాయి. ఒక్కసారిగా ఇన్ని బ్రహ్మ కమలాలు విరపూయడంతో స్థానికులు సైతం వీటినే తిలకిస్తున్నారు. ఒకేసారి ఇన్ని బ్రహ్మ కమలాలు విరపోయటం దేవుని మహిమగా చర్చించుకుంటున్నారు. శ్రావణమాసం తొలి రోజుల్లోనే అరుదైన బ్రహ్మ కమలాలు విరపోయటం ఇంటికి శుభ సూచకమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..





విశాఖపట్నం, ప్రభాతవార్త

దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని అంశ)కు అంకితం.

### ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రాక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం.108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం. ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రాక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహలను ప్రదక్షిణాల ద్వారా చేరుకొనవచ్చును. ఈ దేవాలయంలో విగ్రహలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.



### చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రాక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.

## 12న కలెక్టరేట్‌లో వినతులు స్వీకరించనున్న మంత్రి కొండపల్లి



**విజయనగరం, ఆగస్టు 10 ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆగస్టు 12వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించ నున్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. జిల్లా ప్రజానీకం మంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకు రావచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి తమ జిల్లాల్లో ప్రజా వినతులు స్వీకరించే కార్యక్రమంలో పాల్గొనాలని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఇటీవల జారీ చేసిన ఆదేశాల మేరకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వినతుల స్వీకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**జడ్పీలో వినతులను స్వీకరించనున్న మంత్రి :** రాష్ట్ర చిన్న, మధ్య తరహ పరిశ్రమలు, సెర్ప్, ఎన్నైఐ వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం జిల్లా పరిషత్ అతిథి గృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వాటి పరిష్కారానికై సంబందిత శాఖాధికారులకు సూచనలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

## శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర అసిస్టెంట్ కమిషనర్



**నెల్లిమర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో గత మూడు రోజులుగా సర్పంచ్ లుకు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహిం చిన శిక్షణా కార్యక్రమం శనివారం ముగి సింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎపిఎస్ఐ ఆర్డి అసిస్టెంట్ కమీషనర్ కృష్ణమోహన్, శనివారం సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. శిక్షణా కార్యక్రమాన్ని సర్పంచ్లఉ, పంచాయితీ కార్యదర్శులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అనంతరం మండలంలోని సీతారామునిపేట గ్రామంలోని ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్‌ను సర్పంచ్‌లు, కార్యదర్శులు పరిశీలించారు.

## ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు



**గరివిడి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

గరివిడిలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు శనివారం స్థానిక కార్యాలయంలో వేడుకగా నిర్వహించారు. తొలుత జెండాను యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏ సత్యశ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ గత 50 ఏళ్ళుగా చేపట్టిన కార్యక్రమాలు ఉద్యమాలు సాధించిన ప్రగతి తదితర అంశాలను ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల అప్పల నాయుడు, కార్యదర్శి సూరిశ్రీను, ప్రతినిధులు జి.పద్మజ, సతీష్, లక్ష్మణ, ఎం.రఘురాధరాజు, బడిగంటి బంగార్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల అవగాహన శిక్షణ కార్యక్రమం

**రామభద్రపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజులు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ పాలనపై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ ఈశ్వరమ్మ తెలిపారు. కాబట్టి కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె తెలిపారు.

## రోడ్లుకు తాత్కాలిక మరమ్మతులు



**బొబ్బిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

పురపాలక సంఘంలో ఉన్న కంచరవీది, అమ్మిగారి కోనేరు ఓంకార థియేటర్ రోడ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో అక్కడ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, కమీషనర్ ఎల్ రామ లక్ష్మి, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికార్లు ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన ఆరోడ్లు మరమ్మత్తులు నిర్వహిస్తున్నారు.

## కెంబూరికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**చీపురుపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, బొబ్బిలి మాజీ పార్లమెంటు సభ్యులు చీపురుపల్లి మాజీ శాసన సభ్యుడు కెంబూరి రామ్మోహనరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు శనివారం చీపురుపల్లిలో కెంబూరి నివాసం వద్ద రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుబూతిని తెలిజేశారు. చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావుతో పాటు గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ యువజన జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున కెంబూరి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**మక్కువ, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మక్కువ మండల మేజర్ పంచాయతీలోని పారిశుద్ధ్య పనులు గ్రామ పంచాయతీ సిబ్బంది సర్పంచ్ నిర్వహించారు. మక్కువ ప్రధాన మార్కెట్లో కాలువలలో నుంచి జెసిబి సాయంతో పూడికలను తొలగించారు. గ్రామాలలో ఎటువంటి అపారిశుద్ధ్యం కలుగకుండా అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని ఎంపిడివో దేవకుమార్ తెలిపారు. దోమల ప్రబలకుండా యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ యంత్రాల ద్వారా ప్రతి గ్రామంలో స్ప్రేయింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు.

## అరాచక పాలనకు తెరలేపిన కూటమి ప్రభుత్వం



**చీపురుపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అరాచక పాలనకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తెరలేపిందని జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శిలా విగ్రహంపైన ఎన్డీఏ కూటమి నాయకులు జరిపిన దాడులకు నిరసనగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు చీపురుపల్లిలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తెల ప్రదర్శన జరిపి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటరు ప్రభుత్వం ఆరాచక పాలనకు తెరలేపిందన్నారు. విధ్వంసాలు ప్రతిపక్ష నాయకులు ఆస్తులు ధ్వంసం చేయడం ప్రతిపక్ష నాకులపై దాడులు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలల్లో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను వంచిందన్నారు. ఈ సందర్భంగా లావేరు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుంచి మహాత్మగాంధీ బొమ్మ సెంటర్ వరకు కొవొత్తుల ర్యాలీ నర్విహించారు. విజయవాడలో అంబేద్కర్ సామాజిక శిల్పం మీద కూటమి నాకులు దాడికి పాల్పడటం వాటి మీద ప్రభుత్వ నిరంకుశ అరాచక అర్థం పడుతుందన్నారు. రాష్ట్ర వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు ఎన్.జగన్మోహన్‌రావు ఆదేశాల మేరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేస్తున్నామని విజయనగరం వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎం.పి బెల్లాన చంద్రశేఖర్‌లతోపాటు చీపురుపల్లి నియోజకవర్గంలో చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల నాలుగు మండలాలల ఎంపిపిలు, జడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డుమెంబర్స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో విశ్రాంతి గదిని ప్రారంభించిన మంత్రి



**సాలూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కుటుంబ సభ్యులు సేద తీర్చుకునేందుకు విశ్రాంత గదిని శనివారం మహిళా శిశు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎఎస్ఎం, ల్యాబ్ టెక్నిషియన్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వంద పడకల హాస్పటల్‌ను అతి త్వరలో ప్రారంభిస్తామన్నారు. డాక్టర్ అంటే వైద్యులు మాత్రమే కాదు దేవుళ్ళతో సమానమని ఆసుపత్రికి వచ్చిన ప్రతి పేదవాడికి వైద్యం సక్రమంగా అందించాలని కోరారు. అంతేకాకుండా ఇకపై డోలి మోతలు ఉండ కూడదు ఏఎస్ఎం, ఆసుపత్రి సిబ్బందికి మంత్రి సంధ్యారాణి సూచించారు. టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, మండల అధ్యక్షుడు ఆముదాల పరమేష్, శ్యాం డాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**నెల్లిమర్ల, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

త్వరలో జరుగనున్న రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననున్న జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమం మండలంలోని కొండవెలగాడలో శనివారం నిర్వహించినట్లు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ కార్య దర్శి చల్లా రాము వివరించారు. బాలికల విభాగంలో ఎం.పావని, బి.నీరజ, బి.రాజకుమారి, ఆర్.భవాని, బి.చంద్రిక, వి.రమాదేవి, కె.భార్గవి,ఎస్.సుస్మిత, ఎం.శ్రీలక్ష్మి, జి.శ్రావణి, కీర్తన, ఎ.యశశ్రీ, ఎస్.పల్లవి, బి.బాని, సిహెచ్.శ్రీలక్ష్మి, వై.చైతుకుమారి, వై.ప్రజ్ఞ కుమారి, టి.సత్యజ్యోతి ఎంపికయినట్లు తెలిపారు. అలాగే బాలుర విభాగంలో కె.సతీష్, బి.రామ్‌జీ, టి.తలుపులు, నాయుడు,.జి.కిరణ్,బి.కార్తీక్, కె.సుధీర్, బి.లోకేష్, కె.దినేష్,కుమార్, ఎస్.ఆనంద్, ఎస్.బాస్కర్, కె.అనిల్ కుమార్, ఎ.లిఖిత్, బి.ఆదినారాయణ, వి.నరసింహనాయుడు, వి.రమాఉ, ఆర్.రాంబాబు ఎంపికయినట్లు రాము వివరించారు. ఎంపిక పోటీల నిర్వహణలో చల్లా రాముతో పాటు వి.వెంకటేష్, వై.ఎ.కుమారి, ఆర్.ఎల్. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఇక రేషన్ డిపోకు వెళ్లాల్సిందే.. క్యూ కట్టాల్సిందే



**శృంగవరపుకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ఇక సరుకులు కోసం రేషన్ డిపోనకు వెళ్ళాల్సిందే... క్యూకట్టాల్సిందే.. మరి గత వైసిపి ప్రభుత్వంలో అయిదేళ్ళగా ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. మరి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇంటింటికి రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థను త్వరలో రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. మళ్ళీ పాత విధం అంటే పంచాయతీ పరిధిలో ఉన్న రేషన్ డిపోనకు వెళ్ళి ప్రజలు సరుకులు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం పంచాయతీ పరిధిలో ఉన్న రేషన్ డిపో ఒక్కొక్క గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల పైనే దూరంలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రేషన్ డిపోనకు వెళ్ళి సరుకులు తీసుకునే విషయంలో మైదాన ప్రాంత ప్రజలు కాస్త ఇబ్బందులు పడిన ముఖ్యంగా గిరిశిఖర ప్రాంతంలో ఉన్న గిరిజనులు ఎక్కువగా ఇబ్బందులు పడాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఉదాహరణకు మండలంలోని దారపర్తి గిరిజన పంచాయతీ పక్కా కొండ ప్రాంతంలో ఉంది అదేవిధంగా మూలబొడ్డవర పంచాయతీకి సంబంధించి పలు గ్రామాలు కూడ కొండ ప్రాంతంలోనే ఉన్నాయి. ఇక కొండ ప్రాంతంలో ఉన్న రేషన్ డిపోకు రావాల్సిన ఉంటుంది. అదేవిధంఅ కొండ ప్రాంతంలో ఉన్న మరికొన్ని గ్రామాల గిరిజనులు రేషన్ సరుకుల కోసం దబ్బగుంటలో ఏర్పాటు చేసిన మినీ రేషన్ డిపోనకు వెళ్ళాల్సి ఉంటుంది. ఈ రకంగా కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులు రేషన్ సరుకుల కోసం నానా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఇక త్వరలో ఇంటింటికి సరుకుల పంపిణీ వ్యవస్థ కార్యక్రమం రద్దయితే ముఖ్యంగా కొండ ప్రాంతంలో ఉన్న గిరిజన కుటుంబాలు రేషన్ సరుకులు కోసం నానా ఇబ్బందులు పడక తప్పదనే తెలుస్తోంది. అదేవిధంగా వృద్దులు వికలాంగులు కూడా రేషన్ సరుకులు కోసం నానా కష్టాలు పడాల్సి ఉంటుంది. ఏదిఏమైనా రేషన్ సరుకుల కోసం ఇక త్వరలో రేషన్ డిపోనకు వెళ్ళాలిందే క్యూ కట్టాల్సిందే మరి.

## గజపతినగరంలో ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**గజపతినగరం, ఆగస్టు 10 ప్రభాతవార్త:**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటి ఎఫ్) ఆవిర్భవించి 50 సంవత్స రాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించు కుని గజపతినగరంలో యుటిఎఫ్ నాయకులు చింత భాస్కరరావు, అల్లు శంకరరావు, కిల్లాడ అప్పారావు ఆద్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులందరూ పరస్పరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి గజపతినగరం, మెంటాడ, బొండపల్లి మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు పెదమజ్జి శ్రీనివాసరావు, కొండపల్లి సత్య నారాయణ, లెంక జగదీష్, ముగడ రమేష్, పలువురు యుటిఎఫ్ ప్రతినిధులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హత విధి..!
## ఏమిటీ శునకాల హడావుడి



**మెంటాడ, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల బాబోయ్ కుక్కలు అంటూ పెద్దల నుంచి చినన పిల్లలు, ద్విచక్ర వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలతో వీధి కుక్కలు పరుగులు తీయడంతో ద్విచక్ర వాహనదారులు పలువురు గాయాలు పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. వాహనదారులకు కుక్కలు అడ్డంగా రావడంతో ద్విచక్ర వాహనదారులు, ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండలంలో జనాభా కంటే కుక్కలు, పందులు సంఖ్య ఎక్కువైంది. అక్కడక్కడ పెద్ద, చిన్న తేడా లేకుండా ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ఇప్పటికైనా కుక్కల సమస్యలపై జిల్లా కలెక్టర్ నుంచి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని నాలుగు మండలాల ప్రజలు కోరుతున్నారు. 2015 సంవత్సరంలో ఒకసారి కుక్కలకు ఆపరేషన్లు చేసి కుక్కలను పట్టుకురి దూర ప్రదేశాలు వదిలేసిన సంఘటనలు ఉన్నాయి. ఇపపటికైనా పాలకులు, అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## హెవెన్ వై చర్చి ప్రారంభం



**దత్తిరాజేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండల పరిదిలోగల షికారు గంజి గ్రామంలో హెవెన్ వై చర్చ్‌ను కేరళ పాస్టర్ అబ్రహం జార్జ్ చేతుల మీదుగా ప్రారంభించారు. విక్టర్ పాల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వ హించారు. 200 మంది పాస్టర్లు 2 వేలు మంది యేసు ప్రభు భక్తులు పాల్గన్నారు. యేసు ప్రభువుకి పూజలు ప్రార్థనలు పాటలు పాడారు. ఈ సందర్భంగా అబ్రహం జార్జ్ మాట్లాడుతూ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు యేసయ్య నీ కోసం నిరీక్షణతో కృప సన్నిధిని నీ కృప ఉంటే చాలు యేసయ్య అని అందరూ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కెల్ల శ్రీను దంపతులు, మండల వైసిపి నాయకులు మంత్రి అప్పలనాయుడు మహదేవ ఫణీంద్ర, దత్తి చిరంజీవి పాల్గొన్నారు.

## వాయిదా పడిన ఆరు ఎస్ఎంఎస్‌లకు 17న ఎన్నిక



**బలిజిపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండలంలోని వాయిదా పడిన ఆరు పాఠశాలల్లో ఎస్ఎంసిలకు ఆగస్టు 17న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని బిలిజిపేట మండల విద్యాశాఖాధికారి సామల సింహచలం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు కోరం లేక ఈ ఎన్నికలు నిలిచిపోయినందున ఈ నెల 17న నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## రాత్రి 11 గంటల తరువాత వ్యాపారాలు ముగించాల్సిందే

### - ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం ఆగస్టు 10 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో రాత్రి 11 గంటల తరువాత ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో సందర్శించినా, వ్యాపారాలు సాగించినా సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణాల్లో రాత్రి 11 గంటల తరువాత ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా, అన్ని రకాల వ్యాపారాలను బంద్ చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగిస్తే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ఎక్కువగా యువత పట్టణాల్లో సహేతుకమైన కారణాలు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నారన్నారు. రాత్రి గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించే పోలీసు సిబ్బంది, అధికారులు ఇటువంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## కెంబూరి కుటుంబ సభ్యులను పరామర్శించిన చిన్న శ్రీను



**విజయనగరం, ఆగస్టు 10 ప్రభాతవార్త ప్రతినిధి :**

బొబ్బిలి మాజీ ఎంపీ కెంబూరి రామ్మోహన్ రావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) శనివారం కెంబూరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా ఆయన కెంబూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కెంబూరి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని, సానుభూతిని తెలియచేశారు.



### సర్పంచ్ సమస్యలపై దృష్టి పెట్టిన
## ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**రామభద్రపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం కాగా ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నించడం, అందులో భాగంగానే సర్పంచ్ సమస్యలపై అవగాహన పెంచుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖామంత్రి కొణిదల పవన్ కల్యాణ్‌కు జిల్లా పంచాయతీ స్వచ్ఛంద సంఘ అద్యక్షుడు, మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు ఒక ప్రకటనలో దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆన పంచాతీరాజ్ వ్యవస్థాపక అధక్షుడు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వరంలో సర్పంచ్ సమస్యలపై మంత్రి దృష్టిలో పెట్టగా ఆయన వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ పాలనలో సర్పంచ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వెను వెంటనే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల పిల్లలకు చేయాల్సిన ఖర్చు వంద రూపాలు నుంచి పెంచి పది వేల రూపాలకు పెంచడం మేజర్ పంచాతయీలకు 25 వేల చేస్తూ జీవో విడుదల చేయడం ద్వారా మా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు అబినందనలు తెలిపారు.


## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**మక్కువ, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని శనివారం సాయంత్రం ఎస్.ఐ నరసింహమూర్తి తమ సిబ్బందితో వాహన తనిఖీలు చేపట్టారు. వాహన చోదకులు తప్పనిసరిగా నిబంధనలు మేరకు తమ వాహనాలకు పత్రాలని ఉంచుకోవాలని తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. లేకపోతే చట్టరీత్య చర్యలు తప్పవని ఆయన అన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం : రూరల్ సిఐ



**సాలూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

సాలూరు మండలం కురుకుట్టి పంచాయతీ మూల తాడివలస గ్రామ శివారులో గల గంజాయిభద్ర గెడ్డలో గుర్తు తెలియని మృతదేహం ఉందని రూరల్ ఎస్.ఐ వెంకటరమణ స్థానిక విలేకర్లకు గత రాత్రి తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం మూలతాడివలస గ్రామస్తులు గెడ్డవాగులో మృతదేహం ఉందనే సమాచారం పోలీసులకు అందించారన్నారు. హుటాహుటీన సిబ్బందితో ఘటన స్థలం కెళ్ళి చూడగా మృతదేహం కుళ్లి పోయి గుర్తు పట్టలేని విధంగా ఉందని తెలిపారు. చనిపోయిన వ్యక్తి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉంటుందని, ముదురురంగు నీలం ఫుల్‌హ్యాండ్స్ షర్టు మీద ఆగస్తా లేబుల్ ఉందని ఈ మృతదేహాన్ని ఎవరైనా గుర్తు పడితే 9121109472 ఇంకా 9121109433కి సమాచారం అందించాలని కోరారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కలిశెట్టిని కలిసిన సోరు సాంబయ్య



**సాలూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

చలో డిల్లీ ఎస్సీ వర్గీకరణ వ్యతి రేకంగా సామాజిక చైతన్య దీక్షలలో పాల్గొన్న అంబేడ్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య శనివారం ఉదయం డిల్లీ ఎంపి క్వార్టర్స్‌లో పార్ల మెంటు సభ్యులు కె.అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే జిల్లాలో ఉన్న ఎస్సీ సమస్యలు హక్కులను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రదాని మోడీ దృష్టికి తీసుకెళ్ళాలని ఎంపికి విన్నవించారు. మాలమహానాడు అద్యక్షుడు ఎండ గోపాలరావు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ సాంబశివరాజు నాలుగో వర్ధంతి



**నెల్లిమర్ల,ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మాజీ మంత్రి స్వర్గీయ పెనుమత్స సాంబ శివరాజు రాజనీతిజ్ఞుడు అని ఆయన కుమారుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. స్వర్గీయ సాంబశివరాజు నాలుగో వర్ధంతి వేడుకలు మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామంలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా సాంబ శివరాజు సమాధి వద్ద డాక్టర్ సురేష్‌బాబు పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో సాంబశివరాజు రాజకీయం చేశారని అన్నారు. ఆయన ఎప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. స్వర్గీయ సాంబశివరాజు సేవలు ఈ ప్రాంత ప్రజల్లో ఎన్నటికీ నిలిచిపోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైసిపి నాయకులు అట్టాడ కనకారావు, పతివాడ అప్పారావు,మొయిద లక్ష్మణరావు, ఎడ్ల కృష్ణ,కర్రోతు వెంకటరమణ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పాలన : ఎమ్మెల్సీ నర్తు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. విజయవాడలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన దాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి డైలీ మార్కెట్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ ఛైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, తడక జోగారావు, ఇప్పిలి కృష్ణారావు, చల్ల దేవరాజు, పాతిర్ల రాజశేఖర్, పిలక విజయ్, పిట్ట మామయ్యరెడ్డి, ప్రత్తి అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

**ఆముదాలవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త :**



పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల సమిష్టి కృషి అవసరమని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పంచాయతీలు పట్టుకొమ్మలని, అలాంటి పంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత అందరిపై ఉందన్నారు. పంచాయతీల అభివృద్ధిలో మౌళిక వసతులైన తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పంచాయతీ ఆదాయాన్ని పెంచే చెత్త నుంచి సంపదను తయారు చేసే విధానంపై ఆసక్తి చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి దుంపల గోవిందరావు, పంచాయతీ కార్యదర్శులు బగాది నాగరాజు, జీపీ రమణమ్మ, లక్ష్మణరావు, బి.హిమబిందు, సర్పంచ్‌లు బొడ్డేపల్లి గౌరీపతిరావు, మొండేటి కూర్మారావు, రాయి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజాం మున్సిపాలిటీలో పొంచి ఉన్న ప్రమాదం



**రాజాం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

రాజాం మున్సిపాలిటీ కార్యాలయంలో విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రమాదం పొంచి ఉంది. దీనిపై మున్సిపాలిటీ అధికారులు శ్రద్ధ వహించకపోవడంతో చాలా రోజులుగా అస్తవ్యస్తంగా కరెంటు వైర్లు దర్శనమిస్తున్నాయి. ఈ విధంగా కరెంటు వైర్లు వేలాడుతుంటే మున్సిపల్ అధికారులకు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు అర్థమవుతుంది.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీకి వ్యతిరేకంగా పోరాడాలి

**శ్రీకాకుళం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీకి వ్యతి రేకంగా పోరాడాలని డీసీసీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా స్వాతంత్ర్యం స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి అనేక ప్రతిఫలాలను ఇచ్చింద న్నారు. దేశాన్ని నిర్మించిన క్విట్ ఇండియా ఉద్యమానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కార్పోరేట్ శక్తులను, మతోన్మాద శక్తులను, భూస్వామ్య శక్తులను పెంచి పోషిస్తున్నారో, మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రైవేటీకరణను పెంచి పోషిస్తున్నారో దానికి వ్యతిరేకంగా మనం క్విట్ ఇండియా ఉద్యమాన్ని మళ్లీ నిర్మించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు.

# నాటుబాంబు నమిలి మేకకు గాయాలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మండలం తర్లిపేట కొండపై నాటుబాంబు నమిలి మండలం చీపుర్లపాడు గ్రామానికి చెందిన బొడ్డు రమణయ్య అనే రైతుకు చెందిన మేక తీవ్రంగా గాయపడింది. అడవి పందుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు కొండపై నాటుబాంబులు అమర్చారు. అయితే శనివారం మధ్యాహ్నం కొండపై మేతకు వెళ్లిన బొడ్డు రమణయ్యకు చెందిన మేకల మంద లోంచి ఒక మేక నాటుబాంబును నమలడంతో పెద్ద శబ్దంతో పేలి మేక కింది దవడ పూర్తిగా తునాతునకలైంది. వెంటనే స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ వద్దకు చికిత్స కోసం తీసకు రాగా మేక దవడ పూర్తిగా తునాతునకలు అవ్వడంతో దీనికి చికిత్స అందించలేమని, ఈ మేక మరో కొద్ది గంటల సమయం మాత్రమే బతుకుతుందని ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ కొండపై అడవి పందుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు నాటుబాంబులు పెట్టడం వల్ల పశువుల కాపర్లు దానిపై కాలువేస్తే తీవ్ర నష్టం జరుగుతుందని దీనిపై పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కంచిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు జన్మదినం సందర్భంగా కంచిలి విజయ దుర్గ మెడికల్ స్టోర్ మరియు ప్లాజా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న గుమ్మడి వెంకటరావు. కార్యక్రమంలో కంచిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మద్దిల ఆనందరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 21న ఐక్యూ జెడ్9 ఎస్‌ప్రో 5జీ, ఐక్యూ జెడ్9జీ విడుదల

**టెక్కలి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్‌ను 2024 ఆగస్టు 21న విడుదల చేయనుంది. ఐక్యూ జెడ్ సిరీస్ ఎప్పుడు కదిలే యువ మల్టీ టాస్కర్‌ల కోసం రూపొందించబడింది. వారి వేగవంతమైన జీవనశైలికి అనుగుణంగా ప్రత్యేకమైన డిజైన్, పనితీరు అధునాతన కెమెరా సెటప్ ఖచ్చితమైన కలయికను వారు అభినందించారు. రాబోయే ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ 'ఫుల్లీ లోడ్ ఫర్ ది మెగా టాస్కర్స్ ప్రధానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులు పని/అకడమిక్స్, సామాజిక జీవితం మరియు పాఠ్యేతర కార్యకలాపాలను సమతుల్యం చేస్తున్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు : సీఐ యాదవ్

**ఆముదాలవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త :**



మైనర్లు డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ దివాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు మైనర్లు డ్రైవింగ్ చేస్తే అనర్థాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లైసెన్స్ లేని వారు డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ర్యాగింగ్ బ్యాడ్ టచ్‌చ గుడ్‌టచ్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఉన్నత విద్యను అభ్యసించి మంచి ప్రయోజనకులు కావాలని కోరారు. మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాలు విద్యార్థులకు వివరించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల సంభవించే ప్రమాదాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**ఇచ్ఛాపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలి వెళ్తున్న పశువులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఎస్సై ఎన్.లక్ష్మణరావు రాత్రి గస్తీలో భాగంగా కేదారిపురం నుంచి అక్రమంగా తరలి వెళ్తున్న వ్యాన్‌లో 11 ఆవులు, 8 ఎద్దులు, మూడు దూడలను సీజ్ చేశారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ మహేశ్వరరెడ్డి



**హిరమండలం/కొత్తూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

హిరమండలం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మహేశ్వరరెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను పోలీస్ క్వార్టర్‌లను, పెండింగ్ రికార్డులను ఎస్పీ పరిశీలన చేశారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నేర చరిత్రలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఎస్సై జి.నారాయణ స్వామికి ఆదేశించారు. ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించాలని వాటిని పరిష్కార దిశగా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్సై నారాయణస్వామి పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసంపై కొవ్వొత్తులతో నిరసన

**రాజాం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**



విజయవాడలో ఉన్న 125 అడుగుల కాంస్య అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన ఘటనపై శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ శ్రేణులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళితుల పట్ల గౌరవంతో విజయవాడ నడిబొడ్డున నిర్మించిన భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మాణం చేపడితే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో అర్థం కాని పరిస్థితిలో ఉందంటూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికి దళితులు ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని అన్నారు. తక్షణమే అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి అరెస్ట్ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న దళితులు అంబేద్కర్ వాదులు, వైఎస్సార్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ

**కంచిలి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని కంచిలి మండల కేంద్రంలో స్థానిక సీఐటియు కార్యాలయం ప్రాంగణంలో ఐటీడీఏ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ యుటిఎఫ్ కామ్రేడ్ దుర్గాప్రసాద్ పాడి యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ మెంబర్ సుదర్శన్ బెహరా, మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, మండల అధ్యక్షులు మురళి నాయక్, గౌరవ అధ్యక్షులు త్రినాధ్ సాహు, మండల కోశాధికారి టి.త్రినాధ్, సహాధ్యక్షులు జాకబ్ లిమ్మా, జిల్లా కార్యవర్గ సభ్యులు రంజిత్ గౌడ, బుల్లు బెహరా, దివాకర్ గౌడ, నిరంజన్ బెహరా, మండల కార్యవర్గ సభ్యులు భాస్కరరావు, కైలాష్ మహంతి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అంధకారంలోంచి

# వెలుగులోకి తీసుకు వస్తున్నాం

## - త్వరలో అందరి సమస్యలకు పరిష్కారం చూపుతా..

## - రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**



గడచిన ఐదేళ్ల రాష్ట్రం అంధకారంలోకి కూరుకు పోయిందని దోపిడీలు, అప్పులు, అరాచకాలతో రాష్ట్రం భ్రష్టుపట్టుకుపోయిందని, ఇప్పుడిప్పుడే తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి పరిస్థితులు చక్కదిద్దుతూ రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకు వస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశు సంవర్ధక,పాడి, మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడలో తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల నుంచి వచ్చిన వినతులు స్వీకరిస్తూ అందరి సమస్యలు తొందరిలోనే పరిష్కరిస్తామని ఎవ్వరూ ఆవేశం, ఆందోళన చెందకుండా సమన్వయం పాటించాలని, నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని, అన్ని విధాలా గ్రామ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేసి ప్రగతిపథంలో నడిపిద్దామన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు, కార్యకర్తలు, గ్రామ, మండలస్థాయి నాయకులు తమకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా నలుమూలల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు, సొంత నియోజకవర్గ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై పలు సమస్యలపై వినతులు అందజేశారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో

# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు చేయండి



## - ఎంపిడిఓ పద్మజ

**కోటబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

త్వరలో విడుదల కానున్న 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలు గ్రామాల్లో మౌళిక సదుపాయాలు, త్రాగునీటి సదుపాయం వంటివి కల్పించాలని ఎంపీడీఓ వై.పద్మజ అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అయితే ఒక సంవత్సరంలో కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి కె.కృష్ణారావు పంచాయతీలో ఉన్న పలు రాజకీయ సమస్యలపై ప్రశ్నించగా మీ మాటలు రికార్డు చేసి సస్పెండ్చ చేస్తానని ఎంపీడీఓ పద్మజ అనడంతో కృష్ణారావుతో పాటు కొత్తపేట పంచాయతీ కార్యదర్శి నిర్మల కలుగజేసుకుని పదిసార్లు ప్రతిఒక్కరికి సస్పెండ్ చేస్తానని అనడం సబబు కాదని, గ్రామాల్లో మేము ఎదుర్కొంటున్న సమస్యలు విని పరిష్కరించాలే తప్ప సస్పెండ్ చేస్తాననడం సరికాదని, ఒక అధికారిగా మీ పద్ధతి మార్చుకోవాలంటూ నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఈఓపిఆర్ బి.రామారావు కలుగజేసుకుని శిక్షణను కొనసాగించారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సాయం

**పాతపట్నం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**



పాతపట్నం నియోజకవర్గంలో నిరుద్యోగులైన యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకే తమ వంతు సాయం చేసేందుకు ముందుకు వచ్చినట్లు జనసేన నాయకుడు కొరికాన రవికుమార్ అన్నారు. శుక్రవారం పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో కొరికాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిఎస్సీ టెట్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలో పేద వర్గాలకు చెందిన వారు విద్యావంతులైనప్పటికీ ఉద్యోగ సాధనకు అవకాశం ఉన్న శిక్షణ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవతున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ తరపున సేవ చేయాలన్న సంకల్పంతో ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అవకాశం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ బాధ్యులు గేదెల చైతన్య, కొరికాన భవాని, ఆముదాలవలస, ఎచ్చెర్ల, ఇచ్ఛాపురం, నరసన్నపేట, జనసేన నియోజక వర్గ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జి.రాజేశ్వరరావు ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు.

# ఎంపిడిఓకు మెమో జారీ చేసిన కలెక్టర్

**కోటబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

గురువారం స్థానిక ఐకెపి భవనంలో కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి గైర్హాజరు అయినందుకు ఎంపీడీఓ వై.పద్మజకు జిల్లా కలెక్టర్ తాజాగా మెమో జారీ చేశారు. అయితే వాస్తవానికి ఆ రోజు ఎంపీడీఓ పద్మజ సెలవులో ఉన్నారు. అయినప్పటికీ కార్యాలయానికి సంబంధించి ఏదో ఒక అధికారికి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరై సమాధానం చెప్పేందుకు వీలుగా బాధ్యత అప్పగించాలి. ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఎవరూ హాజరు కాకపోవడంతో జిల్లా కలెక్టర్ కోటబొమ్మాళి విషయానికి వచ్చేసరికి ఎవరూ పలకకపోవడంతో ఈ మెమో జారీ చేసినట్లు కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది.

శ్రీకాకుళం వార్త



# మా 'రహదారి'ద్రాలు తొలిగేదెప్పుడు?

## - అధికారులు పట్టించుకోరు.. నాయకులు స్పందించరు..!

## - అత్యవసర రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం..

## - త్వరగా పరిష్కరించండి మహాప్రభో..

## - ఇది కోటబొమ్మాళి హడ్కో కాలనీ వాసుల ఆవేదన..

**ప్రభాతవార్త-కోటబొమ్మాళి :**







ఇక్కడ రహదారులు పాడు చేస్తున్నా, ఖాళీ స్థలాలు కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోరు. నాయకులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారు. ఇది మా కోటబొమ్మాళి హడ్కో కాలనీ దయనీయ దుస్థితి అంటూ స్థానిక కాలనీవాసులు వాపోతున్నారు. దీనిని అలుసుగా చేసుకుని కొందరు దౌర్జన్యకారులు సరాసరి రహదారులనే కబ్జా చేస్తున్నారు. సభ్యసమాజం తలదించుకునేలా నడిరోడ్డుపైనే అర్ధనగ్నంగా స్నానాలు, బట్టలు ఉతకడాలు వంటి కార్యక్రమాలతో రెచ్చిపోతున్నారు. నిలదీసిన వారిపై భౌతిక దాడులకు తెగబడుతున్నారంటూ వారు తమ ఆవేదనను వ్యక్తిపరిచారు. కొద్ది మంది కుసంస్కారులు చేస్తున్న ఈ అనైతిక కార్యక్రమాల వలన కాలనీ వాసులకి చెడ్డపేరు వస్తుందని వారు వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఈ వ్యవహారాన్ని నిత్యం ప్రత్యక్షంగా చూస్తున్న పలువురు స్థానిక అధికారులు, నాయకులు చూసి చూడనట్లు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడం సబబేనా అంటూ నేతలను నీలదీస్తున్నారు. బాధ్యతాయుతులైన వారే మౌనం దాల్చితే దీనిని పరిష్కరించేదెవరంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్లపైనే కొందరు వాహనదారులు, ఆటోలు ఎక్కడికక్కడే పార్కింగ్ స్థలాలుగా మార్చి అత్యవసర వాహనాలు, అంబులెన్స్‌లు లోనికి పోనియకుండా అంతరాయం కలిగిస్తున్నారని తెలిసినప్పటికి స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం కడు విచారకరమని అన్నారు. ఇక్కడ కావల్సినవన్ని ఖాళీ స్థలాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని వాటిని పార్కింగ్ స్థలాలుగా మార్చి ఈ సమస్యను సునాయసంగా పరిష్కరించవచ్చని వారు అంటున్నారు. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం, మూలంగా ఆ స్థలాలు కబ్జాలకు గురై చివరికి చిన్న చిన్న శుభకార్యాల వంటావార్పులు నడిరోడ్డుపైనే చేయవల్సిన దుస్థితి దాపురించిందంటూ కాలనీవాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లోలాది రూపాయలతో సువిశాలంగా నిర్మించిన ఈ సిమెంట్ రమదారులలోని కబ్జాలు, అడ్డంకులను తొలగించి రోడ్లతో పాటు తమ పరిసరాలను పరిరక్షించాలంటూ కోరుతున్నారు. నిరుపయోగంగా పడి ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి వాటిని పార్కింగ్ స్థలాలుగా మార్చాలని, అలాగే రోడ్లను పాడు చేసే బహిరంగ కార్యకలాపాలను నిషేదించాలని, వాటి కొరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి వాటిని కట్టడి చేసి త్వరితగతిన తమ 'రహదారి'ద్రాలను తొలగించాలని వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకునే దమ్మున్న సంఘం యుటిఎఫ్




**నరసన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నరసన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు టి.సుధీర్‌కుమార్ అధ్యక్షతన జరిగాయి. యుటిఎఫ్ పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజాపు దమయంతి ఆవిష్కరించారు. ఈ 50 సంవత్సరాల కాలంలో యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయుల కోసం సంఘం అభివృద్ధి కోసం ఎంతో మంది త్యాగాలు చేసిన అమరజీవులకు నివాళులు అర్పించడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠ మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భావ దినం నుంచి ఈరోజు వరకు సాధించిన విజయాలు భవిష్యత్తులో జరపవల్సిన పోరాటాలు కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి కె.ఆదినారాయణ మాట్లాడుతూ ఎంతో మంది అమర జీవుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రంలో ఒక శక్తివంతమైన సంఘంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్.దమయంతి మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకొనుటకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి. సీనియర్ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, ఎన్.అప్పలనాయుడు. డి.లక్ష్మణ రావు, తిరుమలరావు, రాజరత్నం, బాబూరావు, మన్మధరావు, వేణు తదితరులు హాజరయ్యారు.


# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆముదాలవలస, ఆగస్టు 10 ప్రభాతవార్త :**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ ఐకెపి సీఈఓ మెట్ట అమ్మి నాయుడు అన్నారు. శనివారం మున్సిపాలిటీలో ఒకటవ వార్డు తిమ్మాపురంలో యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరిగితే టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి నేరాలు అదుపు చేయవచ్చునని తెలిపారు. పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మాన్ టోల్ ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏటీఎం కార్డు వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పి రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, సీపీఎల్ సిబ్బంది చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను), రామారావు, డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న ఫౌండేషన్



**సంతబొమ్మాళి, ఆగస్టు 10 ప్రభాతవార్త :**

మహిళలు ఆర్థికాభివృద్ధికి బౌద్‌మార్గ్ లైవ్ లి హుడ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీనివాసరావు అన్నారు. ఈమేరకు తన ఫౌండేషన్ చేపట్టే కార్యక్రమాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెనాయుడుకు శనివారం వివరించారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటిన్‌కు సంస్థ తరపున 50 వేల చెక్‌ను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థజిల్లా మేనేజర్ జి.శ్రీనివాసరావు, టెక్కలి డివిఎం తేజేశ్వరరావు, శ్రీకాకుళం డివిఎం కృష్ణ, టెక్కలి మండల కోఆర్డినేటర్ చిన్నారెడ్డి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బి.సి.సెల్ అధికార ప్రతినిధి దుపన రమణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప సుగ్గు నాగిరెడ్డి, పాల కామరాజు, పిన్నింటి రమేష్, అనపాన నాగేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దాడులు హేయమైన చర్య : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**హిరమండలం, ఆగస్టు 10 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో కూటమి నేతల అరాచకాలు రోజురోజుకీ మితిమీరి పోతున్నాయని, అందుకు విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంలో రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై గురువారం రాత్రి టిడిపి నేతలు చేసిన దాడి ఉదా హరణగా కనబడుతోందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈమేరకు ఆమె శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. దాడులు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# క్వార్టర్ ఫైనల్లో రెజ్లర్ రితిక ఓటమి





## 76 కేజీల కాంస్య రేసులో ఇంకా ఆశలు

## మరోవైపు ముగిసిన భారత్ అథ్లెట్ల పోరాటం

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ రెజ్లర్ రితికా హుడాకు చేదు అనుభవం ఎదురైంది. అద్భుత ప్రదర్శనతో ప్రిక్వార్టర్స్‌లో విజయం సాధించినా క్వార్టర్ ఫైనల్స్‌లో మాత్రం ఓటమిని మూటగట్టుకుంది. అయితే కాంస్య పతక రేసులో ఆశలు మాత్రం ఇంకా సజీవంగానే ఉన్నాయి. శనివారం సాయంత్రం జరిగిన క్వార్టర్ ఫైనల్లో కిర్గిస్తాన్‌కు చెందిన టాప్ సీడ్ ఐపిరి మెడిట్ కీజీతో రితిక తలపడింది. తన శక్తినంతటినీ ధారపోసి కీజీని నిలువరించేందుకు రితిక ప్రయత్నించింది. చివరి వరకూ పట్టుదలగా పోరాడి 1-1తో స్కోరు సమం చేసింది. అయితే కౌంట్ బ్యాక్ రూల్ ప్రకారం కీజీ చివరి పాయింట్ గెలిచింది. దీంతో ఐపిరి మెడిట్ కీజీని రిఫరీ విజేతగా ప్రకటించాడు. అయితే కీజీ గనుక ఫైనల్ చేరితే రితికాకు రెపిచెజ్‌లో పోటీపడే అవకాశం ఉంటుంది. ఇందులో గెలిచినట్లయితే రితికాకు కాంస్యమైనా ఖాయమవుతుంది. కాగా హంగేరీకి చెందిన బెర్నాడెట్ న్యాగీతో శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ బౌట్‌లో తలపడి 12-2తో రితికా పైచేయి సాధించింది. ఈ క్రమంలో టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో రితికాను విజేతగా ప్రకటించారు. మహిళల 76 కేజీల విభాగంలో రౌండ్ ఆఫ్ 16 (ప్రిక్వార్టర్స్)కు రితికా చేరింది. ఫలితంగా ఆమె క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. కాగా బౌట్ జరుగుతున్నప్పుడు ఇద్దరు రెజ్లర్ల మధ్య 10 పాయింట్ల తేడా వచ్చిన వెంటనే రిఫరే బౌట్‌ను నిలిపి వేస్తాడు. తదుపరి 10 పాయింట్లు ఆధిక్యంలో ఉన్న రెజ్లర్‌ను టెక్నికల్ సుపీరియార్టీ పద్ధతిన విజేతగా తేలుస్తారు. దీంతో క్వార్టర్ ఫైనల్లో రితిక కిర్గిస్థాన్‌కు చెందిన ఐపెరి మెడిట్ కేజీతో తలపడినా ఓటమి తప్ప లేదు.

పురుషుల, మహిళల రిలే ఫైనల్స్‌లో అథ్లెట్ల విఫలం

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ అథ్లెట్ల పోరాటం ముగిసింది. ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో భారత్ తరపున 29 మంది బరిలోకి దిగగా నీరజ్ చోప్రా ఒక్కడే పతకం సాధించాడు. మిగిలిన వారందరూ వైఫల్యం చెందారు. చివరకు పురుషుల, మహిళల రిలై ఫైనల్స్‌కు అర్హత సాధించడంలో సైతం విఫమయ్యారు. చివరిగా పురుషుల, మహిళల 4+400 మీటర్ల రిలే ఫైనల్స్‌కు అర్హత సాధించలేక భారత్ అథ్లెట్లు వెనుదిరిగారు. స్టేట్ డి ఫ్రాన్స్ వేదికగా జరిగిన రిలేలో మహ్మద్ అనాస్, మహ్మద్ అజ్మల్, అమోజ్ జాకబ్, రాజేశ్ రమేష్‌తో కూడిన పురుషుల బృందం రౌండ్ 1 రెండో హీట్‌ను 3:00.08 నిముషాల్లో పూర్తి చేసి నాలుగో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో ఉన్న ఇటలీ 3:00.26 నిముషాలతో ఫైనల్స్‌కు దూసుకెళ్లడం గమనార్హం. ?ఇక మహిళల విభాగానికి వస్తే తెలుగమ్మాయి జ్యోతిక శ్రీదండి, విద్యా రామ్‌రాజ్, పూవమ్మ, సభా వెంకటేషన్ బృందం 3:33.99 నిముషాల్లో పరుగును ముగించి అందరి కంటే ఆఖరి స్థానంలో నిలిచింది.




# హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రాపై వేటు

## డైరెక్టర్ విక్రమ్ సోలంకికి గండం.. గుజరాత్ టైటాన్స్ కీలక నిర్ణయం

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు ముందు అన్ని ఫ్రాంచైజీలు భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ సైతం తమ జట్టులో కీలక మార్పులు చేయనుంది. తమ జట్టు హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా, క్రికెట్ డైరక్టర్ విక్రమ్ సోలంకిని తప్పించాలని గుజరాత్ టైటాన్స్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. మూడు సంవత్సరాల ఆశిష్ నెహ్రా కాంట్రాక్స్ గడువు ముగిసినప్పటికీ దాన్ని రెన్యువల్ చేయకపోవడం ఇందుకు ఆస్కారం ఇస్తోంది. ఈ ఏడాది చివరలో జరగనున్న ఐపీఎల్ మెగా వేలానికి ముందుకు గుజరాత్ ఫ్రాంచైజీ నుంది ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. కాగా గుజరాత్ హెడ్ కోచ్‌గా నెహ్రా వియవంతమయ్యాడనే చెప్పవచ్చు. కమ అరంగేట్ర సీజన్‌లో గుజరాత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన నెహ్రా తర్వాతి సీజన్‌లో జీటీ రన్నరప్ నిలిచింది. అయితే ఐపీఎల్ 2024లో మాత్రం గుజరాత్ దారుణ ప్రదర్శన కనపరచింది. తొలిసారి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడంలో గుజరాత్ విఫలమైంది. అందుకు కెప్టెన్సీ మార్పు కూడా ఒక కారణ:గా భావిస్తోంది. ఈ ఏడాది సీజన్‌కు ముందు హార్దిక్ పాండ్యాను ముంబాయి ఇండియన్స్ ట్రేడ్ చేసుకోవడంతో గుజరాత్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. ఇక గత మూడు సీజన్లలో మెంటార్‌గా వ్యవహరించిన గ్యారీ కిరెస్టన్ ఇప్పటికీ తన పదవి నుండి తప్పుకున్నాడు. పాకిస్థాన్ పరిమిత ఓవర్ల హెడ్ కోచ్‌గా గ్యారీ బాధ్యతలు చేపట్టాడు. మరోవైపు ఇదే సమయంలో గుజరాత్ యాజమాన్యంలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. గుజరాత్ యాజమాన్యం సివీసి క్యాపిటల్స్ పార్టనర్స్ నుండి కొంత వాటాను ఆదాని గ్రూప్ కొనుగోలు చేయనున్నట్లు సమాచారం.

# ఒక్క వన్డే కూడా గెలవని టీమిండియా

## నాలుగు క్యాలెండర్ ఇయర్లలోనూ ఇదే పరిస్థితి

## వివిధ దేశాల జట్ల చేతిలో తప్పని ఓటమి




**ఢిల్లీ:** ప్రంచంలోని బలమైన క్రికెట్ జట్లలో భారత్ జట్టు ఒకటిగా పేరుగాంచింది. ప్రత్యర్థి జట్లను గందరగోళంలోకి తీసుకెళ్లి ప్లేయర్లను అయోమయానికి గురి చేసి ఏం జరుగుతుందో తేరుకునే లోపుగానే వారిని ఓడించడంలో నిష్టాతులైన మెరికల్లాంటి దిగ్గజాలు టీమిండియాలో ఉన్నారు. అయితే ప్రతీసారీ ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం చెలాయించడంలో టీమిండియా విజయం సాధించాల్సిన అవసరం లేదు. మెన్ ఇన్ బ్లూ కూడా చాలా కష్టమైన సమయాన్ని ఎదుర్కొన్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఇటీవల శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 2-0 తేడాతో ఓడిపోయింది. ఈ విధ:గా 2004లో ఏ వన్డే మ్యాచ్‌లోనూ భారత్ క్రికెట్ జట్టు విజయం సాధించలేకపోయింది. ఇలా ఒక క్యాలెండర్ ఇయర్‌లో టీమిండియా ఏ వన్డే మ్యాచ్‌ను గెలవలేకపోయిన 4 సందర్భాలు ఉన్నాయి. ఇలా 1974లో భారత్ క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌తో తొలి వన్డే సిరీస్‌ఆడింది. ఈ రెండు వన్డేల సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందగా, రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్‌జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆక్యాలెండర్ ఇయర్‌లో భారత్‌ఇతర వన్డే సిరీస్‌లు ఆడలేదు. అలాగే 1976లో భారత్ టీం న్యూజిలాండ్‌తో తన ఏకైకా వన్డేసిరీస్‌ఆడింది. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో కివీస్ జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అదే సమయంలో రెండో మ్యాచ్‌లో80 పరుగుల తేడాతోనూ గెలు పొందింది. ఇక ప్రపంచకప్ రెండవ ఎడిషన్ 1979లో జరిగింది. ఇందులో వెస్టిండీస్ జట్టు విజేతగా నిలిచింది. ఈ క్యాలెండర్ ఇయర్‌లో టీమిండియా కేవలం 3 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. అలాగే ఈ మెగా ఈవెంట్‌లో వెస్టిం డీస్, శ్రీలంక, న్యూజిలాండ్‌ల చేతిలో భారత్ ఓటమి పాలయింది. ఇప్పుడు 2024లో టీమిండియా కేవలం 3 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. మూడు మ్యాచ్‌లూ శ్రీలంకతో వన్డే సిరీస్కుఉ సంబంధించినవే. సిరీస్‌లో తొలి మ్యాచ్ టై అయింది. దీని తర్వాత రెండో వన్డేల్లో శ్రీలంక 32 పరుగుల తేడాతో గెలుపొందగా, చివరి 3వ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 110 పరుగుల తేడాతో విజయం సాధించింది.

# మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు

## లంక క్రికెటర్‌పై ఐసిసి నిషేధం



**ఢిల్లీ:** శ్రీలంకలో టిమిండియా పర్యటన ముగిసింది. ఈ పర్యటనలో ఇరు జట్ల మధ్య 3 టీ20లు, 3 వన్డేల సిరీస్ జరిగింది. టీ 20 సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకోగా, వన్డే సిరీస్‌లో 27 ఏళ్ల తర్వాత భారత్‌ను ఓడించి శ్రీలంక చారిత్రాత్మక ఫీట్ సాధించింది. అయితే ఇటువంటి తరుణంలో శ్రీలంక జట్టుకు షాక్ ఇస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. శ్రీలంక స్పిన్నర్ ప్రవీణ్ జయవిక్రమ అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించాడని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అతనిపై చర్యలు తీసుకుంది. అంతర్జాతీయ క్రికెట్ 2021 శ్రీలంక ప్రీమియర్ లీగ్‌తో సహా మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించినట్లు 25 ఏళ్ల జయవిక్రమపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్స్ అభియోగాలు మోపింది. ఆర్టికల్ 2, 4, 4, ఆర్టికల్ 2, 4, 7 ప్రకారం ప్రవీణ్ జయవిక్రమపై ఐసీసీ అభియోగాలు నమోదు చేసింది. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు జయవిక్రమకు రెండు వారాల గడువు ఇచ్చారు. దీనికి ఈ నెల 6 నుండి 20వ తేదీలోగా జయవిక్రమ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. వాస్తవానికి 2021 లంక ప్రీమియర్ లీగ్ సమయంలో ఫిక్సింగ్ కోసం మరొక ఆటగాడిని సంప్రదించమని జయవిక్రమ కోరినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే దీనిపై జయవిక్రమ అవినీతి నిరోధక శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వ లేదు. అంతే కాకుండా అవినీతి నిరోధక శాఖ విచారణను కూడా అడ్డుకోవడంతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈ చర్య తీసుకుంది. ఇక జయవిక్రమ శ్రీలంక తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడు. ఇప్పటి వరకూ 5 టెస్టులు, 5 వన్డేలు, 5 టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. టెస్టుల్లో 25, వన్డేల్లో 5, టీ 20ల్లో 2 వికెట్లు తీశాడు. జయవిక్రమ భారత్‌తో 4 మ్యాచ్‌లు ఆడి 10 వికెట్లు పడగొట్టాడు.

# హిండెన్‌బర్గ్ మరో సంచలన పోస్ట్

**వాషింగ్టన్, ఆగస్టు 10:** అదానీ గ్రూప్ కంపెనీలపై గతేడాది అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక దేశ వ్యాపార రంగాన్ని కుదిపేసిన విషయం విదితమే. దానిపై ఇప్పటికీ వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ పరిణామాల వేళ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజాగా మరో పోస్ట్ చేసింది. శనివారం ఉదయం తన 'ఎక్స్' ఖాతాలో 'సమ్‌థింగ్ బిగ్ సూన్ ఇండియా' అని రాసుకొచ్చింది. దీంతో భారత మార్కెట్లలో మరో బాంబు పేల్చనుందా? అని నెట్టింట్లో ఆందోళన మొదలైంది. ఈ సారి ఏ కంపెనీపై నివేదిక విడుదల చేయనుందో అనే చర్చ జరుగు తోంది. గత కొన్ని రోజులుగా భారత స్టాక్ మార్కెట్లు కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇలాంటి సమయంలో హిండెన్‌బర్గ్ ఇచ్చే నివేదిక ట్రేడింగ్‌పై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మనఆర్థికవ్యవస్థను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే హిండెన్‌బర్గ్ ఇలా కుట్రపూరిత ఆరోపణలు చేస్తోందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. అదానీ గ్రూప్ తమ నమోదిత కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో హిండెన్ బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. అలా విలువ పెరిగిన షేర్లను తనఖాపెట్టి రుణాలు పొందిందని ఆరోపించింది. అకౌంటింగ్ మోసాలకు సైతం పాల్పడినట్లు పేర్కొంది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరేబియన్, మారిషస్‌ల నుంచి యుఎఇ దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తోందని తెలిపింది. వీటి ద్వారానే అవినీతి, అక్రమ నగదు బదలాయింపులకు పాల్పడుతోందని ఆరోపించింది. దీంతో అప్పట్లో ఈ గ్రూప్ షేర్లు దారుణంగా పతనమయ్యాయి. ఈ ఆరోపణల్ని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. ఇన్వెస్టర్లు, రుణదాతల్లో విశ్వాసం నింపడంకోసం పలు చర్యలు చేపట్టింది. దీంతో భారీగా కుంగిన షేర్లు తిరిగి గాడినపడ్డాయి. ఈ నివేదికపై ఆ మధ్య సెబి దర్యాప్తు చేపట్టి కీలక విషయాలు వెల్లడించింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ రూపొందించిన నివేదికను అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ ముందే తమ క్లయింట్లతో పంచుకుందని సెబి ఆరోపించింది.

# బ్యాంకుల్లో మూలుగుతున్న రూ.78 వేల కోట్లు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** చాలా కాలం గా దేశంలోని బ్యాంకుల వద్ద ఎవరూ ఏ క్లెయిమ్ చేయని డబ్బు డిపాజిట్ల రూపంలో మూలుగుతోంది. అయితే ఈ డబ్బుకు యజమానులు ఎవరనే విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులకు ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా అనేక చర్యలు చేపడుతోంది. వాస్తవానికి భారతీయ బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు నిరంతరం పెరుగుతూనే ఉండడంపై కేంద్ర ప్రభుత్వం తన దృష్టిని సారించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా డేటా ప్రకారం మార్చి 31, 2024 చివరి నాటికి వార్షిక ప్రాతిపదికన ఎవరూ క్లెయిమ్ చేయని సొమ్ము 26 శాతం పెరిగింది. దీంతో మొత్తం ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు రూ.78,213 కోట్లకు చేరుకున్నట్లు తాజా గణాంకాలు వెల్లడించాయి. అంటే ఈ మొత్తాన్ని క్లెయిమ్ చేయడానికి ఎవరూ లేరు. ఈ సమస్య రానున్న కాలంలో పెరగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఆలోచనతో వచ్చింది. ఇందులో భాగంగా బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, 2024లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ కారణంగానే బ్యాంకింగ్ నిబంధనలను మార్చారు. భవిష్యత్తులో బ్యాంకుల్లో ఇలా ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు పెరగకుండా చూసేందుకు ఇకపై బ్యాంకు ఖాతాదారులు తమ అకౌంట్లకు ప్రస్తుతం ఉన్న ఒక నామినీకి బదులుగా నలుగురు నామినీలను పొందుపరిచేందుకు అవకాశం కల్పించాలని బ్యాంకింగ్ చట్టాల్లో మార్పును ప్రతిపాదించింది. అలాగే బ్యాంక్ పాలనను మెరుగుపరచడానికి, పెట్టుబడిదారుల రక్షణను పెంచడానికి బ్యాంకింగ్ నియంత్రణచట్టం, బ్యాంకింగ్ కంపెనీల చట్టం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టంలోని కొన్ని సవరణలను ప్రతిపాదించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సవరణల గురించి లోక్‌సభలో చెప్పారు.



# యూట్యూబ్ మాజీ సిఇఒ మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** ప్రముఖ విడియో స్ట్రీమింగ్ యూట్యూబ్‌ను అగ్రగామిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన మాజీ సిఇఒ సుసాన్ వొజ్కికి కేన్సర్‌తో పోరాడుతూ మరణించారు. ఈ విషయాన్ని గూగుల్ సిఇఒ సుందర్‌పిచాయ్ శనివారం తెలిపారు. 1998లో గూగుల్‌లో చేరిన ఆమె 2014 నుంచి 2023వరకు యూట్యూబ్ సిఇఒగా పని చేశారు. రెండేళ్లుగా ఊపిరితిత్తుల కేన్సర్‌తో పోరాడుతున్న ఆమె, ఆరోగ్య పరిస్థితి మంచి క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు. ఆమె హయాంలోనే యూట్యూబ్ ప్రీమియం, యూట్యూబ్ టివి, యూట్యూబ్ షార్ట్స్ వంటి వాటిని తీసుకొచ్చారు. ఆమె నాయకత్వంలో యూట్యూబ్ ఆదాయం గణనీయంగా పెరిగింది. సరికొత్త నిర్ణయాలతో ఇంటర్నెట్ యుగంలో విడియో స్ట్రీమింగ్ అంటే యూట్యూబ్ గుర్తుకు వచ్చేలా చేశారు. యూట్యూబ్ వీక్షకుల సంఖ్య 2.5బిలియన్ల నెలవారీ వినియోగదారులకు విస్తరించింది. 2006లో గూగుల్ యూట్యూబ్‌ని 1.65 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడంలో ఆమె కీలకపాత్ర పోషించింది. సుసాన్ వొజ్కికి మరణంపై గూగుల్, ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ఎక్స్'లో ఆమెకు నివాళులర్పించారు. రెండేళ్ల పాటు కేన్సర్‌తో జీవించిన నా ప్రియమైన స్నేహితురాలు మృతిచెందడం బాధాకరం. గూగుల్ చరిత్రలో ఆమెది కీలక పాత్ర. ఆమె లేని ప్రపంచాన్ని ఊహించుకోవడం కష్టం అని పిచాయ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సుసాన్ వొజ్కికి 1998లో తన గ్యారేజీని గూగుల్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీబ్రిన్‌లకు అద్దెకు ఇచ్చింది. 1999లో గూగుల్‌లో 16వ ఉద్యోగిగా చేరి, మొదటి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేశారు. ఆమె గూగుల్‌లో ఎడ్‌వర్డ్స్, ఎడ్‌సెన్స్, డబుల్‌క్లిక్, గూగుల్ అనాలటిక్స్‌తో సహా కీలక ప్రకటనలు, విశ్లేషణల ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించింది. గూగుల్ ఇమేజెస్, గూగుల్ బుక్స్ వంటి ఉత్పత్తుల సృష్టికి ఆమె నాయకత్వం వహించారు. యూట్యూబ్‌ని 1.65 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడంలోనూ ఆమె హస్తం ఉంది. 2014లో వొజ్కికి యూట్యూబ్ సిఇఒగా నియమితులై దానిని అభివృద్ధి చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు.



# ఇకపై యుపిఐ పేమెంట్స్ మరింత సురక్షితం..

**ముంబై, ఆగస్టు 10:** యుపిఐ పేమెంట్స్ ఎంతలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టీ కొట్టు మొదలు, పెద్ద పెద్ద దుకాణాల వరకు యుపిఐ పేమెంట్స్‌ను స్వీకరిస్తున్నారు. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలా క్షణాల్లో ఇట్టే పేమెంట్స్ చేసే అవకాశం యుపిఐ పేమెంట్స్‌తో లభించింది. అయితే యుపిఐ పేమెంట్స్ విధానాన్ని కొందరు దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు, డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌కు సురక్షితంగా మార్చేందుకు పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఎప్పటికప్పుడు భద్రత చర్యలను చేపడుతూ వస్తోంది. ఇప్పటికే పలు సెక్యూరిటీ ఫీచర్లను జోడించిన ఎన్‌పిసిఐ తాజాగా మరోకొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం యుపిఐ పేమెంట్స్ చేయడానికి నాలుగు డిజిట్ల పిన్‌ను ఎంటర్ చేస్తే సరిపోతుంది. అయితే ఇకపై పేమెంట్ కన్ఫామ్ చేసే కంటే ముందు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నారు. సాధారణంగా ప్రతీ ఒక్క ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటుందని తెలిసిందే. అలాగే కొన్ని ఫోన్‌లలో ఫేస్ బయోమెట్రిక్ కూడా ఉంటుంది. ఈ ఫీచర్లను పేమెంట్స్ యాప్స్ కోసం ఉపయోగించుకోవాలని ఎన్‌పిసిఐ భావిస్తోంది. ప్రస్తుతం యుపిఐ యాప్స్‌ను ఓపెన్ చేసే సమయంలో బయోమెట్రిక్ స్కాన్ చేసి లాగిన్ అవుతున్న విషయం విదితమే. అయితే ఇకపై పేమెంట్ చేసే ముందు కూడా స్కాన్ చేసే విధానాన్ని అమలు చేయనున్నారని తెలిసిందే. ఇందుకోసం యుపిఐ సేవలను అందిస్తున్న గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటిఎం సహా ఇతర యాప్‌లతో చర్చలు జరుపుతోంది. అయితే పిన్, బయోమెట్రిక్‌ను ఆయా కంపెనీలు ఆప్షనల్‌గా ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




# వాణిజ్యం

# జిఎస్‌టి ఎగవేతపై బజాజ్ ఫైనాన్స్‌కు నోటీసు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) ద్వారా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి షోకాజ్ నోటీసు జారీ అయింది. నివేదిక ప్రకారం 341 కోట్ల రూపాయల పన్ను ఎగవేత ఆరోపణలపై డిజిజిఐ కంపెనీకి ఈ నోటీసు పంపింది. నివేదిక ప్రకారం కంపెనీ రూ.850 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధికారిక ప్రకటక విడుదల చేయలేదు. ఆ నోటీసులో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ సర్వీస్ ఛార్జిని వడ్డీ ఛార్జిగా తప్పుగా వివరించింది. 341కోట్ల పన్ను ఎగవేత ఆరోపణలపై కంపెనీపై 100శాతం పెనాల్టీపడింది. అదే సమయంలో జూన్ 2022 నుంచి మార్చి 2024 వరకు రోజుకు రూ.16 లక్షల జరిమానావిధించింది. మొత్తంగారూ.850 కోట్లు. నివేదిక ప్రకారం కంపెనీకి మొత్తం 160 పేజీల నోటీసు పంపింది. పంపిన నోటీసులో సెంట్రల్ టాక్స్ నిబంధనల ప్రకారం మినహాయింపు పొందడానికి బజాజ్ ఫైనాన్స్ సర్వీస్ ఛార్జిని వడ్డీ ఛార్జిగా చూపింది. ప్రాసెసింగ్ లేదా సర్వీస్ ఛార్జీలపై పన్ను విధించబడుతుందని డిజిజిఐ తెలిపింది. అయితే వడ్డీఛార్జీలపై ఎలాంటి పన్ను ఉండదు. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ దేశంలోనే అతిపెద్ద కన్స్యూమర్ ఫైనాన్స్ ఎన్‌బిఎఫ్‌సి. కంపెనీ ఆస్తుల విలువ రూ.3.54లక్షల కోట్లు. ఆగస్టు 2022లో కేరళలోని కోజికోడ్‌లోని కంపెనీ రిటైల్ అవుట్‌లెట్‌లో జరిపిన విచారణ తర్వాత ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. కంపెనీకి ఇచ్చిన నోటీసులో బజాజ్ ఫైనాన్స్ 65 కార్యాలయాల ద్వారా కస్టమర్లకు రుణాలు అందించింది.




# సిస్కోలో భారీగా ఉద్యోగుల తొలగింపులు!

**ముంబై, ఆగస్టు 10:** టెక్ కంపెనీల్లో లేఆఫ్‌ల పర్వం ఇంకా కొనసాగుతోంది. మొన్నటివరకు మాంద్యం భయాలతో పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన సంస్థలు ఇప్పుడు ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకొనే క్రమంలో లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. ఇటీవల ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించగా, తాజాగా ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ సిస్కో కూడా అదే బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రెండో రౌండ్ తొలగింపులను చేపట్టనుందని తెలిసింది. తగ్గిన డిమాండ్, సరఫరాల్లో అంతరాయం వల్ల కంపెనీ తన ప్రధాన వ్యాపారంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. మరోవైపు సైబర్‌సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలవైపు దృష్టి సారించే పనిలో సిస్కో పడింది. 2025 నాటికి ఏఐ ఉత్పత్తుల ఆర్డర్‌లో బిలియన్‌కు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా ఉద్యోగులను తగ్గించుకొనేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటికే ఈ యేడాది ఫిబ్రవరిలో 4వేల మందికి లేఆఫ్‌లు ప్రకటించిన సంస్థ తాజాగా అదేసంఖ్యలో ఉద్యోగులను ఇంటికి పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కంపెనీ నాలుగో త్రైమాసిక ఫలితాలతో పాటు ఉద్యోగుల తొలగింపు ప్రకటన అధికారికంగా వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.